21 . 11. 2025

VELTHURU TELUGU DAILY

# వెలుతురు

శుక్రవారం | రంగారెడ్డి , నల్లగొండ

సంపుటి :07 సంచిక : 172 , పేజీలు : 12 వెల:రూ.5/-

SRI SHANTHI PUBLICATIONS PUBLISHED FROM TELANGANA | ANDHRA PRADESH

తెలుగు దిన పత్రిక

www.velthuru.com

velthuru Newspaper



### కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషీ ని మర్యాదపూర్వకంగా కలసిన ఎమ్మెల్యే పాయల్ శంకర్

*ఆదిలాబాద్ జిల్లా సోయా రైతులు ఎదుర్కొంటున్న తీవ్ర సమస్యను కేంద్ర మంత్రి కి వివరించిన ఎమ్మెల్యే పాయల్ శంకర్*

హైదరాబాద్ వెలుతురు నవంబర్ 20: తెలంగాణ శాసనసభ సభ్యులు, ఆదిలాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే పాయల్ శంకర్ గురువారం రోజున హైదరాబాద్ లో కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం

# సోకాల్డ్ కమ్యూనిస్టులు, అర్బన్ నక్సల్స్ లారా....
# మోదీ చేసిన అభివృద్ధి మీకు కన్పించడం లేదా?

- కాంగ్రెస్ ఏం చేసిందని ఆ ప్రభుత్వంలో భాగస్వాములయ్యారు?
- 6 గ్యారంటీలు నెరవేర్చిందా? మేనిఫెస్టో హామీలను అమలు చేసిందా?
- నైతికత ఉంటే ఆ పదవులకు రాజీనామా చేసి మాట్లాడండి
- భారత్ ను ప్రపంచంలోనే నెంబర్ వన్ చేయడమే మా లక్ష్యం
- ఆర్థిక ప్రగతిలో భారత్ ను 4వ స్థానానికి చేర్చాం
- మరి మీరు సాధించిందేమిటి?
- అభివృద్ధి గురించి మాట్లాడుతుంటే.... మతతత్వం అని ముద్ర వేస్తారా?
- రాజ్యాంగానికి వ్యతిరేకంగా తుపాకులు పట్టించి వారు చావులకు కారకులవుతారా?
- మీ మాయమాటలు నమ్మి అమాయకులు అడవుల్లో తిరుగుతూ చస్తున్నారు
- మోదీ అభివృద్ధిని చూసి నక్సలైట్లు లొంగిపోతున్నా....మీలో మార్పు కన్పించదా?
- కేటీఆర్ ప్రాసిక్యూషన్ కు గవర్నర్ ఆమోదాన్ని స్వాగతిస్తున్నా
- రాష్ట్రంలో ఆర్కే (రేవంత్ రెడ్డి, కేటీఆర్) పాలన కొనసాగుతోంది
- కేంద్ర మంత్రి బండి సంజయ్ హాట్ కామెంట్స్....



**మీరు ప్రభుత్వంలో భాగస్వాములపై ఏసీల్లో కూర్చుని అమాయకులను రెచ్చగొట్టి తుపాకులు పట్టిస్తారా?**

**బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటేనని ఎన్నికల ముందు దుష్ప్రచారం చేసిన రేవంత్ రెడ్డి ఏం సమాధానం చెబుతారు?**

**హైదరాబాద్ వెలుతురు నవంబర్ 20:** అర్బన్ నక్సల్స్, కమ్యూనిస్టు పార్టీలపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మరోసారి నిప్పులు చెరిగారు. కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం చేసిన అభివృద్ధి కన్పించని కబోధులని అభివర్ణించారు. అమాయకులను రెచ్చగొట్టి ఆయుధాలు చేతపట్టించి వారు చావులకు కారకులైన అర్బన్ నక్సల్స్ సాధించిందేమిటని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏం సాధించిందని ఆ పార్టీకి మద్దతిస్తూ రాష్ట్ర ప్రభుత్వంలో భాగస్వాములయ్యారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

వాళ్లకు ఏమాత్రం నైతికత ఉన్నా... ఆ పదవులకు రాజీనామా చేసి బయటకు వచ్చి వాస్తవాలు మాట్లాడాలని డిమాండ్ చేశారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఈరోజు బీజేపీ రాష్ట్ర నేతలు జి.మనోహర్ రెడ్డి, ఎస్.కుమార్, డాక్టర్ ప్రకాశ్ రెడ్డి, డాక్టర్ శిల్పారెడ్డి, తదితరులతో కలిసి కేంద్ర మంత్రి బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు. అందులోని ముఖ్యాంశాలు... నగరాల్లో, పట్టణాల్లో ఏసీ రూముల్లో ఉంటూ బూటకపు ఎన్ కౌంటర్ల గురించి మాట్లాడుతున్న సోకాల్డ్ కమ్యూనిస్టులు, అర్బన్ నక్సల్స్ ఎన్నడైనా లొంగిపోవాలని చెప్పారా? వాళ్లు



# దేశవ్యాప్తంగా సన్నబియ్యం పంపిణీ

- కేంద్రమంత్రికి సిఎం రేవంత్ సూచన
- పరిశీలిస్తామన్న మంత్రి ప్రహ్లాద్ జోషి

**హైదరాబాద్,నవంబర్20( వెలుతురు):** దేశంలో ఎక్కడాలేని విధంగా తెలంగాణలో రేషన్ షాపుల్లో వినియోగదారులకు సన్న బియ్యాన్ని సరఫరా చేస్తున్నామని కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరించారు. గురువారం ఉదయం హోటల్ తాజ్‌కృష్ణలో కేంద్రమంత్రితో ముఖ్యమంత్రి రేవంత్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో సన్న బియ్యం పంపిణీ


## తిరుమల చేరుకున్న రాష్ట్రపతి ముర్మ



**తిరుమల,నవంబర్ 20(వెలుతురు):** రెండ్రోజుల పర్యటన నిమిత్తం భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్మ తిరుమల చేరుకున్నారు. శ్రీపద్మావతి విశ్రాంతి గృహం వద్ద ఏపీ హోం మంత్రి వంగలపూడి అనిత, తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు, బోర్డు సభ్యులు పనబాక లక్ష్మి, జానకీదేవి, భానుప్రకాశ్‌రెడ్డి, తితిదే అదనపు ఈవో వెంకయ్య చౌదరి.. రాష్ట్రపతికి స్వాగతం పలికారు. శుక్రవారం ఉదయం తిరుమల శ్రీవారిని రాష్ట్రపతి దర్శించుకోనున్నారు. అంతకు ముందు రేణిగుంట విమానాశ్రయం నుంచి ద్రౌపది ముర్మ తిరుచానూరు వెళ్లి శ్రీపద్మావతి అమ్మవారిని దర్శించుకున్నారు.

## గవర్నర్లు, రాష్ట్రపతికి గడవు విధించలేం

- గవర్నర్లకు మూడు అంశాల్లోనే నిర్ణయం
- సుప్రీంకోర్టు ధర్మాసనం కీలక తీర్పు



**న్యూఢిల్లీ,నవంబర్20( వెలుతురు):** గవర్నర్,రాష్ట్రపతి అధికారాలపై భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు గురువారం కీలక తీర్పు వెలువరించింది. పెండింగ్ బిల్లుల ఆమోదానికి సంబంధించిన అంశంలో రాష్ట్రపతి, గవర్నర్లకు గడువును విధించటం తగదని స్పష్టం చేసింది. కారణం చెప్పకుండా గవర్నర్‌లు బిల్లులను వెనక్కి పంపలేరని తెలిపింది. బిల్లును

## నూతన ఆవిష్కరణలతో రైతాంగానికి మహర్దశ

- ఎర్త్ సమ్మిట్ స్టార్టప్స్ కు బాటలు వేయాలి
- రైతాంగానికి చేయూతగా నిలిచిన నాబార్డ్ కు ధన్యవాదాలు
- ఎర్త్ సమ్మిట్ హైదరాబాద్ ఎడిషన్ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి తుమ్మల





**హైదరాబాద్ వెలుతురు నవంబర్ 20:** గ్రామీణ భారతావణి అభివృద్ధికి సంస్కరణలు నూతన ఆవిష్కరణలతో బాటలు వేయొచ్చని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు.గురువారం నాడు హైదరాబాద్ హైటెక్స్ లో నాబార్డ్ మరియు ఇంటర్నెట్ అండ్ మొబైల్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో రెండు రోజుల ఎర్త్ సమ్మిట్ సదస్సులో పాల్గొన్న మంత్రి తుమ్మల మాట్లాడుతూ రైతాంగానికి చేయూతగా నిలిచిన నాబార్డ్ కు రాష్ట్ర ప్రభుత్వం తరపున ధన్యవాదాలు,గ్రామీణ భారత దేశంలో రైతాంగానికి వెన్నుదన్నుగా ఉన్న నాబార్డ్ సేవలు అభినందనీయమన్నారు. వ్యవసాయ రంగంలో స్టార్టప్స్ కు సమ్మిట్ బాటలు వేయాలనీ సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో స్టార్టప్స్ ను ప్రోత్సహిస్తున్నామనీ ఎఫ్.పీ.ఓ లు స్టార్టప్స్ ఏర్పాటు చేస్తున్నాయన్నారు. మారిన వాతావరణ మార్పులకు తగ్గట్టుగా ఆవిష్కరణలు జరగాలి, అందుకోసం మార్కెటింగ్ కో ఆపరేటివ్ తో

## నేడు హైదరాబాద్‌కు రాష్ట్రపతి రాక

- రేపు తిరిగి పుట్టపర్తికి ముర్ము ప్రయాణం



**హైదరాబాద్,నవంబర్ 20( వెలుతురు):** తిరుమల పర్యటన ముగించుకుని రాష్ట్రపతి ద్రౌపది ముర్మ శుక్రవారం మధ్యాహ్నం 1.10 గంటలకు ప్రత్యేక విమానంలో బేగంపేట ఎయిర్‌పోర్ట్‌కు చేరుకుంటారు. అక్కడి నుంచి నేరుగా ఆమె రాజ్



# బీహార్ సిఎంగా నితీశ్ ప్రమాణం







- 27మంది మంత్రులు కూడా ప్రమాణం
- ప్రమాణం చేయించిన గవర్నర్
- హాజరైన మోడీ, అమిత్ షా, చంద్రబాబు

**పాట్నా,నవంబర్ 20( వెలుతురు):** బిహార్ సీఎంగా జేడీయూ అధినేత నితీశ్ కుమార్ గురువారం ప్రమాణస్వీకారం చేశారు. సిఎంగా ఆయన ప్రమాణస్వీకారం చేయడం ఇది పదోసారి. పట్నాలోని గాంధీ మైదానంలో నితీశ్‌తో పాటు 27 మంది మంత్రులు ప్రమాణస్వీకారం చేయగా.. సామ్రాట్ చౌదరీ, విజయ్ కుమార్ సిన్హాలకు డిప్యూటీ సీఎం పదవులు దక్కాయి. గవర్నర్ అరీఫ్ మహ్మద్ ఖాన్ సిఎం, మంత్రులతో ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ, అమిత్ షా, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు తదితరులు హాజరయ్యారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి అదరగొట్టింది. మొత్తం 243 అసెంబ్లీ సీట్లకు

## ఫిరాయింపు ఎమ్మెల్యేపై విచారణ

**పోచారం, అరికెపూడిలతో ముగింపు**

**దానం, కడియంలకు మరోమారు నోటీసులు**



**హైదరాబాద్,నవంబర్ 20( వెలుతురు):** సుప్రీం మరో నాలుగు వారాల గడువు ఇవ్వడంతో పార్టీ ఫిరాయింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న 10 మంది ఎమ్మెల్యేలకు తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ నోటీసులు జారీ చేశారు. గురువారం పోచారం శ్రీనివాసరెడ్డి, అరికెపూడి గాంధీలను విచారించారు. పదిమందిలో ఇద్దరు ఎమ్మెల్యేలు మాత్రం ఇప్పటి వరకు అఫిడవిట్‌లు దాఖలు చేయని



## సిగాచి మృతుల కుటుంబాలకు ధోకా

- వారికి ఇస్తాన్న కోటి పరిహారం ఏమైంది,
- డెత్ సర్టిఫికెట్లు కూడా ఇవ్వకుండా కాలయాపన
- తక్షణం ఆదుకోవాలంటూ సిఎంకు హరీష్ రావు లేఖ

**హైదరాబాద్,నవంబర్ 20( వెలుతురు):** సిగాచి బాధితులకు ఇస్తామన్న కోటి పరిహారం హామీ ఏమైందని ప్రశ్నిస్తూ సీఎం రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి హరీశ్‌రావు బహిరంగ లేఖ రాశారు. నాలుగు నెలలు గడిచినా సిగాచి బాధితులకు పరిహారం అందకపోవడంతో.. ప్రభుత్వ నిర్లక్ష్యంపై హరీశ్ రావు ధ్వజమెత్తారు. ఇచ్చింది 26 లక్షలే.. ప్రభుత్వం బాకీ పడింది 74 లక్షలు.. ఇది ముఖ్యమంత్రి

## సిబిఐ కోర్టుకు హాజరైన జగన్

- వ్యక్తిగత హాజరు తో పూర్తయిన లాంఛనం,
- జగన్ రాకతో అభిమానుల హల్‌చల్

**హైదరాబాద్,నవంబర్ 20( వెలుతురు):** అక్రమాస్తుల కేసులో వైకాపా అధ్యక్షుడు, మాజీ సీఎం జగన్ సీబీఐ ప్రత్యేక కోర్టుకు హాజరయ్యారు. న్యాయమూర్తి ఎదుట విచారణకు వచ్చారు. విజయవాడ నుంచి బేగంపేట ఎయిర్‌పోర్టుకు వచ్చి అక్కడి నుంచి నాంపల్లిలోని కోర్టుకు ఆయన చేరుకున్నారు. విచారణ అనంతరం జగన్ అక్కడి నుంచి లోటస్‌పాండ్‌కు వెళ్లిపోయారు. మరోవైపు వైకాపా నేత పేర్ని నాని, మరో ముగ్గురు నేతలను కోర్టు లోపలికి పోలీసులు అనుమతించలేదు. దీంతో వారు గేట్ వద్దే నిలుచున్నారు. ఈ కేసులో 2013 సెప్టెంబర్ నుంచి జగన్ బెయిల్‌పై ఉన్నారు. ఇప్పుడు కూడా



## దేశవ్యాప్తంగా సన్నబియ్యం పంపిణీ

విషయాన్ని కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ప్రజలు తినే బియ్యాన్ని సరఫరా చేస్తేనే సంక్షేమ పథకం ఉద్దేశం నెరవేరుతుందని ముఖ్యమంత్రి అన్నారు. తెలంగాణలాగే కేంద్రం కూడా దేశవ్యాప్తంగా సన్న బియ్యం పంపిణీ అంశాన్ని పరిశీలించాలని కేంద్రమంత్రి కోరారు. అవసరమైతే అధ్యయనం చేసి తగు నిర్ణయం తీసుకోవాలని వినతి చేశారు. దీనిపై కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించారు. పూర్తిస్థాయి అధ్యయనం తర్వాత పరిశీలించి దేశవ్యాప్తంగా సన్న బియ్యం పంపిణిపై నిర్ణయం తీసుకుంటామని కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషి వెల్లడించారు. ఈ సమావేశంలో రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఫిరాయింపు ఎమ్మెల్యేపై విచారణ

పరిస్థితి. ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరి.. స్పీకర్ నోటీసులకు స్పందించని విషయం తెలిసిందే. దీంతో వారిరువురికి స్పీకర్ మరోసారి నోటీసులు జారీ చేశారు. అనర్హత పిటిషన్లపై అఫిడవిట్ దాఖలు చేయాలని అసెంబ్లీ స్పీకర్ స్పష్టం చేశారు. ఇక.. పార్టీ ఫిరాయింపుల ఆరోపణలు ఎదుర్కుంటున్న ఎమ్మెల్యేల విచారణ గురువారంతో ముగిసింది. కేసు విచారణ ఆలస్యంపై సుప్రీం సీరియస్ అవడంతో పాటు నాలుగు వారాలు గడువు ఇచ్చిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో విచారణలో వేగం పెంచాలని అసెంబ్లీ స్పీకర్ నిర్ణయించారు. ఇందులో భాగంగా రెండో విడత విచారణలో భాగంగా నలుగురు ఎమ్మెల్యేలను విచారణకు పిలిచారు. ఉదయం ఎమ్మెల్యేల విచారణ మొదలైంది. పోచారం శ్రీనివాస్ రెడ్డి వర్సెస్ జగదీశ్ రెడ్డి కేసును స్పీకర్ విచారించారు. ఇరు వర్గాల వాదనలను స్పీకర్ విన్నారు. అలాగే మధ్యాహ్నం అరికెపూడి గాంధీ వర్సెస్ ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ కేసు విచారించారు. వీరి విచారణతో మొత్తం ఎనిమిది మంది ఎమ్మెల్యేల విచారణ పూర్తి అవుతుంది. మరోవైపు ఎమ్మెల్యే దానం నాగేందర్ ఢిల్లీ వెళ్లారు. ఏఐసీసీ పెద్దలను కలవనున్నారు. ఫిరాయింపు ఎమ్మెల్యేల విచారణ ముగియనున్నప్పటికీ ఇప్పటి వరకు దానం అఫిడవిట్లు దాఖలు చేయలేదు. విచారణకు హాజరైతే వేటు పడుతుందని దానం భావిస్తున్నట్లు తెలుస్తోంది. వేటు పడితే ఆరు సంవత్సరాల పాటు పోటీ చేయడానికి నో ఛాన్స్. ఈ క్రమంలో రాజీనామా చేసేందుకు దానం మొగ్గు చూపుతున్నట్లు సమాచారం. రాజీనామా చేస్తే తన పరిస్థితి ఏంటని పార్టీ పెద్దలతో దానం సంప్రదింపులు జరుపనున్నట్లు తెలుస్తోంది.

## సిబిఐ కోర్టుకు హాజరైన జగన్

వ్యక్తిగత హాజరు నుంచి తనకు మినహాయింపు ఇవ్వాలని ఆయన కోరగా సీబీఐ తీవ్రంగా వ్యతిరేకించింది. ఆరేళ్లుగా జగన్ కోర్టుకు ప్రత్యక్షంగా హాజరవడం లేదని, ఈ కేసుల్లో డిశ్చార్జి పిటిషన్లపై రోజువారీ విచారణ జరుగుతున్నందున ప్రత్యక్షంగా హాజరవ్వాలని సీబీఐ తెలిపింది. దీంతో ఈ నెల 21లోగా వ్యక్తిగతంగా హాజరవ్వాలని కోర్టు ఆదేశించింది. ఈ నేపథ్యంలో ఒకరోజు ముందే ఆయన కోర్టుకు హాజరయ్యారు. అక్రమాస్తుల కేసులో వైకాపా అధ్యక్షుడు జగన్ సీబీఐ కోర్టుకు హాజరుకానున్న నేపథ్యంలో బేగంపేట ఎయిర్‌పోర్ట్ వద్ద వైకాపా కార్యకర్తలు హల్‌చల్ చేశారు. కొందరు రప్పా రప్పా అంటూ నినాదాలు చేశారు. ఎయిర్ పోర్టు లోపలికి చొచ్చుకెళ్లే ప్రయత్నం చేయగా పోలీసులు అడ్డుకున్నారు. దీంతో వారితో వాగ్వాదానికి దిగారు. మరోవైపు సీబీఐ కోర్టు వద్ద పెద్ద ఎత్తున పోలీసులు మోహరించారు.

## నూతన ఆవిష్కరణలతో రైతాంగానికి మహర్దశ

పాటు అన్ని వ్యవస్థలు సమన్వయంతో పనిచేయాలన్నారు. వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులకు బాటలు వేస్తున్న తెలంగాణ ప్రభుత్వానికి నూతన ఆవిష్కరణలు దోహదం చేస్తాయన్నారు మంత్రి తుమ్మల. ....గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి నూతన ఆవిష్కరణలు పాలనా సంస్కరణలతోనే సాధ్యమని, భారత రైతాంగానికి మరియు నిరుద్యోగ యువతకు మేలు జరిగేలా నాబార్డ్ చేపట్టిన ఎర్త్ సమ్మిట్ కు ప్రభుత్వ పక్షాన ధన్యవాదాలు తెలిపారు మంత్రి తుమ్మల. ఈ కార్యక్రమంలో నాబార్డ్ చైర్మన్ షాజీ కేవీ డిప్యూటీ ఎం డీ గోవర్ధన్ సింగ్ రావత్ మరియు డి. ఎం డీ డాక్టర్ అజయ్ కుమార్ సూద్ పాల్గొన్నారు.

## నేడు హైదరాబాద్‌కు రాష్ట్రపతి రాక

భవన్‌కు వెళ్తారు. మధ్యాహ్నం భోజనం చేసి.. రాజ్ భవన్‌లో విశ్రాంతి తీసుకుంటారు. ఆ తర్వాత 3:50 గంటలకు బొల్లారంలోని రాష్ట్రపతి నిలయానికి ఆమె చేరుకుంటారు. సాయంత్రం 4.00 గంటలకు రాష్ట్రపతి నిలయం వేదికగా నిర్వహించే భారతీయ కళా మహోత్సవాన్ని రాష్ట్రపతి ముర్ము ప్రారంభిస్తారు. తిరిగి సాయంత్రం 6:15 గంటలకు ఆమె తిరిగి రాజ్ భవన్‌కు చేరుకుంటారు. రాత్రి తెలంగాణ రాజ్‌భవన్‌లో రాష్ట్రపతి ముర్ము బస చేయనున్నారు. 22వ తేదీ అంటే..శనివారం ఉదయం 9:30 గంటలకు బేగంపేట ఎయిర్ పోర్ట్ నుంచి ప్రత్యేక విమానంలో ఆంధ్రప్రదేశ్ శ్రీసత్యసాయి జిల్లాలోని పుట్టపర్తికి బయలుదేరి వెళ్తారు. శ్రీ సత్యసాయి బాబా శత జయంత్యోత్సవాల్లో రాష్ట్రపతి ముర్ము పాల్గొనున్నారు. రాష్ట్రపతి పర్యటన నేపథ్యంలో హైదరాబాద్‌లో పోలీసులు ట్రాఫిక్ ఆంక్షలు విధించారు.

## బీహార్ సిఎంగా నితీశ్ ప్రమాణం

నితీశ్ కుమార్ నేతృత్వంలో ఎన్డీయే ఏకంగా 202 సీట్లు దక్కించుకుంది. బీజేపీ 101 సీట్లలో పోటీ చేసి 89 చోట్ల గెలుపొందింది. 101 సీట్లలోనే పోటీ చేసిన జేడీయూ 85 చోట్ల విజయం సాధించింది. తాజాగా ప్రమాణస్వీకారం చేసిన 27 మంత్రుల్లో.. 14 మంది బీజేపీ నుంచి కాగా, 9 మంది జేడేయూకు చెందిన నేతలు. బిహార్‌లో సీఎం నితీశ్ కుమార్ దాదాపు 19 ఏళ్లు పదవిలో ఉన్నారు. 2000 సంవత్సరంలో ఏడు రోజులు మాత్రమే సీఎంగా పని చేశారు. ఇప్పుడు ఎన్డీయే కూటమి మళ్లీ ఆయనకే పగ్గాలు అప్పగించడంతో పదోసారి సీఎంగా ప్రమాణం చేశారు. పదోసారి బిహార్ సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన నితీశ్ కుమార్‌కు ప్రధాని నరేంద్ర మోదీ శుభాకాంక్షలు తెలిపారు. 'సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన నితీశ్ కుమార్‌కు నా హృదయపూర్వక శుభాకాంక్షలు. నితీశ్ రాజకీయంలో ఎంతో అనుభవం ఉన్న నాయకుడు. రాష్ట్రంలో మంచి పాలన అందించిన వ్యక్తి అనే అద్భుతమైన రికార్డు ఆయనకు ఉందని ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టారు.

## సిగాచి మృతుల కుటుంబాలకు ధోకా

మాట తప్పడం కాదా? అని హరీశ్ రావు నిలదీశారు. కార్మికులకు రావాల్సిన పీఎఫ్, ఈఎస్ఐ, ఇన్సూరెన్స్ డబ్బులను కూడా ప్రభుత్వం ఇప్పించే నష్టపరిహారంలో చూపించడం ప్రభుత్వ దిగజారుడుతనానికి నిదర్శనం. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గారు నిస్సిగ్గుగా బాధితులకు రూ. 40 నుండి 50 లక్షలు అందించాం అని ప్రకటించడం అత్యంత శోచనీయం అన్నారు.. చికిత్స ఖర్చులను పరిహారంలో కోత విధించడం అమానవీయం. ఆచూకీ దొరకని 8 మందికి డెత్ సర్టిఫికెట్లు ఇవ్వకపోవడం దుర్మార్గం. సిగాచి యాజమాన్యానికి అధికారులు ఏజెంట్లుగా మారారు. బాధితులను చీదరించుకోవడం దారుణం అని హరీశ్‌రావు పేర్కొన్నారు.కేంద్రం ప్రకటించిన రూ. 2 లక్షలు ఇప్పించే సోయి రాష్ట్ర ప్రభుత్వానికి లేదా? హైకోర్టు మొట్టికాయలు వేసినా యాజమాన్యాన్ని ఎందుకు అరెస్టు చేయడం లేదు? తక్షణమే కోటి పరిహారం చెల్లించాలి.. లేదంటే బీఆర్ఎస్ పక్షాన ఉద్యమిస్తాం అని హరీశ్ రావు హెచ్చరించారు. పరిహారం కోసం బాధితుల చెప్పులు అరిగేలా తిరుగుతున్నా.. పాలకుల మనసు కరగడం లేదు. సిట్ వేయరు.. అరెస్టులు చేయరు.. నిస్సిగ్గుగా సిగాచి యాజమాన్యాన్ని కాపాడుతున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే అని హరీశ్‌రావు మండిపడ్డారు. ప్రభుత్వ నిర్లక్ష్యంతో కార్మికుల కుటుంబాలు రోడ్డున పడ్డాయి. వారికి న్యాయం చేయాలని కోరారు. సంగారెడ్డి జిల్లా పాశమైలారం పారిశ్రామిక వాడలోని 'సిగాచి' పరిశ్రమలో ఘోర ప్రమాదం జరిగి, నాలుగు నెలలు గడిచింది. 54 మంది కార్మికులను పొట్టనపెట్టుకున్న నాటి దుర్ఘటన ఇంకా కళ్లముందే కదలాడుతున్నది. ఇంటి పెద్దను కోల్పోయిన కుటుంబ సభ్యులు నడి రోడ్డున పడి కన్నీరు మున్నీరవుతున్నాయి. సిగాచి ప్రమాద బాధిత కుటుంబాలను ఆదుకోవడంలో మీరు, మీ ప్రభుత్వం దారుణంగా విఫలమైందన్నారు. ప్రమాదం జరిగిన జూన్ 30న మీరు స్వయంగా వచ్చి, మృతుల కుటుంబాలకు రూ. కోటి చొప్పున పరిహారం అందిస్తామని ఘనంగా ప్రకటించారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందిస్తామని మీడియా సాక్షిగా హామీ ఇచ్చారు. కానీ నిజానికి ఏం జరిగింది? పరిహారాన్ని పరిహాసంగా మార్చారు. నాలుగు నెలలు గడిచినా పరిహారం అందని ద్రాక్షగానే మిగిలిపోయింది. డెత్ సర్టిఫికెట్ లేక ఆ కుటుంబాలకు బీమా డబ్బులు రాక, పరిహారం అందక నరకం అనుభవిస్తున్నారు. నిబంధనల పేరు చెప్పి, ఆచూకి దొరకని వారిని మృతులుగా పరిగణించడానికి 7 ఏళ్లు వేచి చూడమనడం మానవత్వం అనిపించుకుంటుందా? అన్నారు. మరోవైపు కేంద్ర ప్రభుత్వం తరఫున ప్రకటించిన రూ. 2 లక్షల ఎక్స్‌గ్రేషియా కూడా ఇప్పటికీ బాధితులకు అందలేదు. కేంద్రంతో మాట్లాడి ఆ డబ్బులు ఇప్పించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానికి లేదా అని ప్రశ్నించారు.

# సోకాల్డ్ కమ్యూనిస్టులు, అర్బన్ నక్సల్స్ లారా.... మోదీ చేసిన అభివృద్ధి మీకు కన్పించడం లేదా?

చనిపోయాక మాత్రం బూటకపు ఎన్ కౌంటర్లని మాట్లాడుతూ పాటలు పాడి శవాలకు నివాళి అర్పించడం తప్ప వాళ్లు చేసిందేమిటి?. ఒకవైపు రాజ్యాంగాన్ని కాపాడాలని వాళ్లే ఆందోళనలు చేస్తారు. ఇంకోవైపు అదే రాజ్యాంగానికి వ్యతిరేకంగా తుపాకీ పట్టి నక్సలిజంలో చేరాలని అమాయకులను రెచ్చగొడతారు? ఇదేం ద్వంద్వ నీతి. అసలు వాళ్లకు స్పష్టత, లక్ష్యం ఉందా?
బీజేపీకి ఒక లక్ష్యం ఉంది. బ్యాలెట్ ను నమ్ముకుని బీజేపీ వరుసగా కేంద్రంలో అధికారంలోకి వచ్చింది. దాదాపు 20 రాష్ట్రాల్లో అధికారంలో కొనసాగుతోంది. కోట్లాది మందికి అభివృద్ధి, సంక్షేమ ఫలాలను అందిస్తున్నం. 25 కోట్ల మందిని పేదరికం నుండి బయటకు తీసుకొచ్చినం. కోట్లాది మందికి ఉచితంగా రేషన్ సహా సంక్షేమ పథకాల లబ్ది చేకూరుస్తున్నం. ఆర్థిక ప్రగతిలో భారత్ ను 4వ స్థానానికి తీసుకొచ్చి అమెరికా, రష్యా, చైనా, జపాన్ సరసన చేర్చినం. మా లక్ష్యం 2047 నాటికి వరల్డ్ నెంబర్ వన్ దేశంగా భారత్ ను మార్చేందుకు వికసిత్ భారత్ దిశగా ముందుకు సాగుతున్నాం... మరి మీ లక్ష్యం ఏమిటి?.
మోదీ సంక్షేమ పథకాలు మీకు కన్పించడం లేదు? మేం చేసిన అభివృద్ధి కన్పించడం లేదు? ఉచిత రేషన్ బియ్యం కన్పించదు. 10 లక్షల మందికి రోజ్ గార్ మేళా పేరుతో ఉద్యోగాలిచ్చినం. గాంధీ ఆశయాలకు అనుగుణంగా గ్రామాలను అభివృద్ధి చేస్తున్నాం. చిట్ట చివరి వ్యక్తికి అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందించాలని దీన్ దయాళ్ సిద్ధాంతాన్న అమలు చేస్తున్నాం... మేం ఇన్ని చేసినా మీకు కన్పించదు. మేం చేసిన అభివృద్ధి కన్పించదు.
మతతత్వవాదులని ముద్ర వేస్తారు. ఇదేం పద్ధతి?
కాంగ్రెస్ పార్టీ వంద రోజుల్లో 6 గ్యారంటీలను అమలు చేస్తామని ఎగ్గొట్టారు? భూమలిచ్చారా? ఉద్యోగాలిచ్చారా? నిరుద్యోగ భృతి ఇచ్చారా? మహిళలకు నెలనెలా రూ.2500 లు ఇచ్చారా? వృద్ధులకు రూ.4 వేల పెన్షన్ ఇచ్చారా? మరి కాంగ్రెస్ ప్రభుత్వంలో మీకు నచ్చింది ఏమిటి? ఎందుకు కాంగ్రెస్ ప్రభుత్వంలో పదవులు తీసుకుని భాగస్వాములు అవుతున్నారు.?
ఆయుధం పట్టిన వాళ్లకు ఆనందం ఉండదు. జీవితాంతం టెన్షనే. తిండి తిప్పలు లేక కుటుంబ సభ్యులకు దూరమై అల్లాడుతుంటే అర్బన్ నక్సలైట్లు మాత్రం ఏసీ గదుల్లో ఎంజాయ్ చేస్తూ మావోయిజం వర్ధిల్లాలి...తాడిత పీడిత వర్గాలు ఏకం కావాలంటూ మాయ మాటలు చెబుతూ పబ్బం గడుపు కుంటున్నారు. చిన్నపిల్లలకు తుపాకులిచ్చి కాల్చమని చెప్పడం ఏం సిద్ధాంతం?
"ఏసీల్లో ఉండి కబుర్లు చెప్పడం సరికాదు... సుందరయ్య విజాన కేంద్రంలో మీటింగ్ లు పెట్టడం కాదు. ఇందిరా పార్క్ దగ్గర ధర్నాలు చేస్తూ పాటలు పాడటంకాదు. మీకు నైతికత, చిత్తశుద్ధి ఉంటే ప్రభుత్వంలో ఉంటూ పదవులు పొందిన వాళ్లు, కమిషన్ లో, కమిటీల్లో ఉన్న వారు తక్షణమే ఆ పదవులకు రాజీనామా చేయాలి.
మోదీ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని అడవిలో ఉన్న నక్సలైట్లు గుర్తించి లొంగిపోతున్నారు. మీకు మాత్రం అభివృద్ధి కన్పించదా?. అర్బన్ నక్సల్స్ మాటలు వింటుంటే... సీనియర్ కమ్యూనిస్టు నాయకుడొకరు అన్న మాటలు గుర్తుకొస్తున్నాయి. 60 ఏళ్ల తరువాత కమ్యూనిజం గురించి మాట్లాడితే వాళ్లకు మానసిక రోగం ఉన్నట్లే.
మాజీమంత్రి కేటీఆర్ ప్రాసిక్యూషన్ కు గవర్నర్ అనుమతివ్వడాన్ని మేం స్వాగతిస్తున్నాం.... ఇన్నాళ్లు బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటే అని ఎన్నికలకు ముందు ఆరోపించిన సీఎం ఇప్పుడేమంటారు?. రాష్ట్రంలో ఆర్కే (రేవంత్ రెడ్డి, కేటీఆర్) పాలన కొనసాతోంది. అవినీతికి పాల్పడే వాళ్లను ఎట్టి పరిస్థితుల్లోనూ మోదీ ప్రభుత్వం సహించదు. కచ్చితంగా చర్యలుంటాయి. నేను అభివృద్ధిపై మాట్లాడితే మీడియా ఇవ్వడం లేదు... హిందుత్వంపైనే ఫోకస్ చేస్తున్నారు. భవిష్యత్తులో రాజమౌళి దేవుడిని నమ్మేలా చూడాలని, ఆయన బాగుండాలని కోరుకుంటున్నా.

# గవర్నర్లు, రాష్ట్రపతికి గడువు విధించలేం

నిరవధికంగా నిలిపివేసే అధికారం గవర్నర్‌కు లేదని కూడా తేల్చి చెప్పింది. గవర్నర్ బిల్లును రాష్ట్రపతికి పంపితేనే రాష్ట్రపతి చర్యలు తీసుకోగలరని చెప్పింది. ఆర్టికల్ 200 ప్రకారం గవర్నర్‌కు విచక్షణాధికారం ఉందని వెల్లడించింది. తన ముందుకు వచ్చిన బిల్లులను గవర్నర్ రాష్ట్రపతికి పంపడం, అభిప్రాయాలతో తిరిగి పంపడం, బిల్లును పరిశీలించి సూచనలు ఇవ్వడం వంటివి మాత్రమే చేస్తారని తెలిపింది. రాష్ట్ర పరిపాలనలో తుది అధికారం ఎన్నుకోబడిన మంత్రివర్గానిదేనని స్పష్టం చేసింది. ఒక రాష్ట్రంలో రెండు ఎగ్జిక్యూటివ్ పవర్స్ ఉండవని, ప్రభుత్వం ఒక్కటే ప్రధాన నిర్ణయాధికారి అని తేల్చి చెప్పింది. రాష్ట్రాల శాసనసభలు ఆమోదించి పంపిన బిల్లులకు ఆమోదం తెలిపే విషయంలో న్యాయస్థానం రాష్ట్రపతి, గవర్నర్లకు గడువు విధించటంపై ఆర్టికల్ 143 కింద రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము పంపిన ప్రెసిడెన్షియల్ రిఫరెన్స్‌పై స్పందిస్తూ సుప్రీంకోర్టు ఈ తీర్పును వెలువరించింది. రాష్టర శాసనసభలు ఆమోదించి పంపించిన బిల్లులకు సమ్మతి తెలిపే అంశంలో సుప్రీంకోర్టు గురువారం కీలక తీర్పు వెలువరించింది. ఈ విషయంలో రాష్ట్రపతి, గవర్నర్లకు న్యాయస్థానం గడువు విధించడంపై దేశ ప్రథమ పౌరురాలు ద్రౌపదీ ముర్ము సంధించిన ప్రశ్నలపై అత్యున్నత న్యాయస్థానం సమాధానమిచ్చింది. పెండింగ్ బిల్లుల ఆమోదం కోసం రాష్ట్రపతి, గవర్నర్లకు గడువును విధించడం తగదని సీజేఐ జస్టిస్ బి.ఆర్.గవాయ్ నేతృత్వంలోని రాజ్యాంగ ధర్మాసనం స్పష్టంచేసింది. అయితే, కారణం చెప్పకుండా గవర్నర్లు బిల్లులను వెనక్కి పంపలేరని వెల్లడించింది. ఈ మేరకు దీనిపై గతంలో ద్విసభ్య ధర్మాసనం ఇచ్చిన తీర్పును సీజేఐ ధర్మాసనం పక్కనబెట్టింది. గవర్నర్‌కు రాజ్యాంగపరంగా మూడు ఆప్షన్లు ఉంటాయి. బిల్లులకు సమ్మతి తెలియజేయడం, కారణం చెప్పి బిల్లును రిజర్వ్‌లో పెట్టడం లేదా రాష్ట్రపతికి పంపడం, బిల్లును తిరస్కరించి అసెంబ్లీకి పంపడం. ఈ మూడు ఆప్షన్లు ఎంచుకోవడంలో గవర్నర్ విచక్షణాధికారాన్ని ఉపయోగిస్తారు. ఇందుకు న్యాయస్థానాలు గడువు విధించడం సబబు కాదని అభిప్రాయపడ్డారు. గవర్నర్ల విధుల నిర్వహణ వ్యవహారాల్లో కోర్టులు జోక్యం చేసుకోవు. కానీ, కారణం లేకుండా దీర్ఘకాలంగా బిల్లులను పెండింగ్‌లో ఉంచిన సందర్భాల్లో కోర్టులు పరిమిత విచక్షణతో వ్యవహరించొచ్చు. రాష్ట్రపతి విషయంలోనూ ఇదే వర్తిస్తుంది. నిరవధిక ఆలస్యం కొనసాగుతున్న సందర్భాల్లో అది న్యాయసమీక్ష పరిధిలోకి వస్తుందని తెలిపారు. గవర్నర్ బిల్లును రాష్ట్రపతికి రిజర్వ్ చేసిన ప్రతిసారీ ఆర్టికల్ 143 కింద రాష్ట్రపతి సుప్రీంను సంప్రదించాల్సిన అవసరం లేదు. ఆర్టికల్ 200 కింద గవర్నర్లకు విచక్షణాధికారం ఉంటుంది. అయితే, దాన్ని అపరిమితంగా వినియోగించలేరు.శాసనసభలు ఒకటికి రెండుసార్లు ఆమోదించిన బిల్లులను గవర్నర్లు ఆమోదం తెలపకుండా కాలయాపన చేయడం, రాష్ట్రపతి పరిశీలనలో ఉన్నవీ తీవ్ర జాప్యానికి గురికావడంపై ఈ ఏడాది ఏప్రిల్‌లో సుప్రీంకోర్టు సంచలన నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈ అంశంలో గవర్నర్‌తో పాటు రాష్ట్రపతికీ గడువు విధించింది. గరిష్ఠంగా మూడు నెలల్లోగా ఆ బిల్లులను ఆమోదించడమో, తిప్పి పంపించడమో చేయాలని జస్టిస్ జె.బి.పార్దీవాలా, జస్టిస్ ఆర్.మహాదేవన్ ధర్మాసనం నిర్దేశిరచింది. దీంతో రాజ్యాంగ అధికరణం 143(1) ప్రకారం తనకున్న అధికారాన్ని వినియోగిస్తూ రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము మే నెలలో పలు ప్రశ్నలతో సీజేఐకి లేఖ రాశారు. రాష్ట్రపతి విచక్షణ అధికారాల పరిధిలోకి వచ్చే రాష్ట్రాల బిల్లులకు ఆమోదం తెలిపే అంశంలో న్యాయస్థానం గడువు విధించడం ఎంతవరకు న్యాయ సమ్మతమో తెలపాలంటూ సుప్రీంకోర్టు అభిప్రాయాన్ని కోరారు. దీనిపై సీజేఐ నేతృత్వంలోని రాజ్యాంగ ధర్మాసనం ఏర్పాటైంది. పది రోజుల పాటు అన్ని పక్షాల వాదనలను ఆలకించిన ధర్మాసనం సెప్టెంబరు 11న తీర్పు రిజర్వు చేసింది. ఈ విషయంలో రాష్ట్రపతి, గవర్నర్లకు గడువు విధించలేమంటూ తాజాగా తీర్పు వెలువరించింది.

# కెటిఆర్‌పై రాజకీయ కక్షసాధింపు

- స్థానిక ఎన్నికల ముందు ప్రభుత్వం కుట్ర,
- మండిపడ్డ బిఆర్ఎస్ నేతలు వేముల, వినోద్

**హైదరాబాద్, నవంబర్20 ( వెలుతురు):**
బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై కక్ష సాధింపు చర్యలను మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. బీఆర్ఎస్ పార్టీని కట్టడి చేయడానికి బీజేపీ, కాంగ్రెస్ కలిసి కేటీఆర్‌పై కుట్రలు చేస్తున్నాయని ఆయన మండిపడ్డారు. ఎలాంటి అవినీతి జరగని ఫార్ములా ఈ కార్ రేస్‌లో విచారణకు ఏసీబీ అనుమతి ఇస్తూ గవర్నర్ అనుమతి తెలపడంతో కాంగ్రెస్, బీజేపీలు కలిసి కేటీఆర్‌పై కుట్రలు చేస్తున్నాయనేది తేటతెల్లామైంది. ఇచ్చిన హామీలు అమలు చేయలేక ప్రజల్లో ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత వచ్చినపుడు, ఎన్నికలు వచ్చినపుడు ఇలాంటి కేసుల అంశాన్ని తెరపైకి తెచ్చి రేవంత్ రెడ్డి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నాడు అని ప్రశాంత్ రెడ్డి ధ్వజమెత్తారు. రెండేండ్లుగా ఫార్ములా ఈ రేస్‌పై విచారణ పేరుతొ కొండను తవ్వి ఎలుకను పట్టలేకపోయారు. ఇప్పుడు మళ్ళీ స్థానిక సంస్థల ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ వైఫల్యాల నుండి ప్రజల దృష్టిని మరల్చేందుకు కక్షపూరిత రాజకీయాలకు కాంగ్రెస్ తెరలేపింది. అందులో భాగంగానే విచారణ పేరిట కేటీఆర్‌ను ఇబ్బంది పెట్టాలని రేవంత్ రెడ్డి



చూస్తున్నాడు. ఫార్ములా ఈ కార్ రేస్‌తో హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ని పెంచి తెలంగాణ రాష్ట్రాన్ని ప్రపంచ వ్యాప్తం చేసిండు కేటీఆర్. అక్రమ కేసులతో కేటీఆర్, బిఆర్ఎస్ నాయకులను కట్టడి చేయగలం అనుకోవడం పొరపాటే. మీరెన్ని అక్రమ కేసులు పెట్టిన ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు అయ్యేవరకు, కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను ప్రజల్లో ఎండగడుతూనే ఉంటాం. కేటీఆర్‌కు బీఆర్ఎస్ పార్టీ పూర్తి అండగా ఉంటుందని ప్రశాంత్ రెడ్డి పేర్కొన్నారు. న్యాయస్థానాలపై మాకు పూర్తి నమ్మకం ఉంది.. మీరు చేసే కుట్రలను న్యాయస్థానాల్లో ఎదుర్కొంటాం అని ఆయన పేర్కొన్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై రాజకీయ కక్ష సాధింపు చర్యలు సరికాదు అని మాజీ ఎంపీ వినోద్ కుమార్ అన్నారు. సమాజంలో ప్రజల అంశాలపై ప్రశ్నించే గొంతులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నొక్కే ప్రయత్నం చేయడం రాజ్యాంగ విరుద్ధం అని మండిపడ్డారు. పూర్తి పారదర్శకతతో నిర్వహించిన ఫార్ములా ఈ రేస్‌లో రెండేళ్లుగా కోడిగుడ్డుపై ఈకలు పీకుతున్నది కాంగ్రెస్ సర్కార్ అని విమర్శించారు. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజీని పెంచిన కేటీఆర్‌పై అక్రమ కేసులు బనాయించి ఇబ్బంది పెట్టడమే లక్ష్యంగా పెట్టుకున్నడు రేవంత్ రెడ్డి అని వినోద్ కుమార్ ధ్వజమెత్తారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికప్పుడు ఎండగడుతున్న కేటీఆర్‌పై అక్రమ కేసులు బనాయించి రాక్షసానందం పొందటం అప్రజాస్వామికం. అక్రమ కేసులతో కేటీఆర్, బిఆర్ఎస్ నాయకుల మనోస్థైర్యాన్ని దెబ్బతీయలేరు. సీఎం రేవంత్ రెడ్డి కుట్రలను న్యాయపరంగా ఎదుర్కొంటాం అని వినోద్ కుమార్ పేర్కొన్నారు.

## తుపాను హెచ్చరికల నేపథ్యం

- దాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి
- తాడేపల్లి మండలంలో ధాన్యం సేకరణపై ఆరా
- క్షేత్రస్థాయిలో పర్యటించిన రైతులతో చర్చించిన నాదెండ్ల



**గుంటూరు,నవంబర్ 20( వెలుతురు):**
తుపాను హెచ్చరికల నేపథ్యంలో ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని పౌర సరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అధికారులను ఆదేశించారు. కొనుగోళ్లలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. రాష్ట్రంలో 3వేల ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని, 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేస్తామని వివరించారు. ధాన్యం అమ్మిన కేవలం 4 గంటల్లోనే రైతుల ఖాతాల్లో నగదు జమ చేస్తున్నట్లు మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. గుంటూరు జిల్లా తాడేపల్లి మండలం చిర్రావూరు, పాతూరులో ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంత్రి పరిశీలించారు. 17శాతం లోపే తేమ ఉండాలనేది కేంద్రం పెట్టిన నిబంధన అని... దాన్ని మాత్రమే అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు. మిల్లర్లు అక్రమాలకు పాల్పడితే అనుమతులు రద్దు చేస్తామని హెచ్చరించారు. రైతుల వద్ద నుండి ప్రతి ధాన్యం బస్తా కొనుగోలు చేస్తామని, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు.రైతులను వివరాల అడిగి తెలుసుకున్నారు. ముందుగా ప్రాతూరు గ్రామంలోని వంగవీటి మోహనరంగా విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం చిర్రావూరు గ్రామంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో రైతుల పడ్డ ఇబ్బందులను తెలుసుకొని, రాష్ట్రవ్యాప్తంగా నాలుగువేల రైతు సహాయ కేంద్రాలు ను కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా ధాన్యం కొనుగోలు చేయడమే కాక, రైతుల ఖాతాల్లో మూడు గంటల్లోనే నగదు జమ చేస్తున్నామన్నారు. 4 వేల కోట్లు దాన్యం కొనుగోలుకు సిద్ధంగా ఉందన్నారు. 17 శాతం నుండి 24 శాతం వరకు రైతుల వద్ద కొనుగోలు చేసిన ధాన్యాన్ని తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వానికి వినతి చేస్తామన్నారు. రైతుకు మద్దతు ధర ఇచ్చేందుకు ప్రభుత్వ సూచనల మేరకు ముందుకు వెళ్తామని, కూటమి ప్రభుత్వం రైతుల పక్షం ఉంటుందని ఆయన తెలిపారు. 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి, బస్తా 1792 రూపాయలకు కొనుగోలు చేయనున్నామన్నారు. 20369, 20389 రకం దాన్యం రైతుల నుండి కొనుగోలు చేసేందుకు సిద్ధంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తెనాలి సబ్ కలెక్టర్ సంజనా సిన్హా, సివిల్ సప్లై ఎండి తులసి, తాడేపల్లి తహసిల్దార్ డి సీతారామయ్య, జనసేన రాష్ట్ర నాయకులు చిల్లపల్లి శ్రీనివాసరావు, జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషీ ని మర్యాదపూర్వకంగా కలసిన ఎమ్మెల్యే పాయల్ శంకర్

మరియు ప్రజా పంపిణీ శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషీ ని మర్యాదపూర్వకంగా కలసి, ఆదిలాబాద్ జిల్లా సోయా రైతులు ఎదుర్కొంటున్న తీవ్ర సమస్యను వివరించారు. అతి వర్షాలు, అనియత వాతావరణం కారణంగా ఆదిలాబాద్ జిల్లాలో సోయా గింజలు పూర్తిగా రంగు మారి, కేంద్ర నిల్వ సంస్థలు (%జఔజ%) ఈ పంటను కొనుగోలు చేయడానికి నిరాకరిస్తున్న విషయాన్ని ఎమ్మెల్యే మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. ఈ సహజ విపత్తు రైతుల నియంత్రణలో లేని విషయం కాగా, చిన్న మరియు సన్నకారు రైతులు భారీ ఆర్థిక నష్టాన్ని ఎదుర్కొంటున్నారని, ఆదిలాబాద్ జిల్లా వ్యవసాయాధారిత ప్రాంతం కావడంతో రైతులకు ఇతర జీవనోపాధి మార్గాలు లేని పరిస్థితిని వివరించారు. ఈ సీజన్‌కు మాత్రమే %ఖీూూ (ఖీుఱతీ ౣజవతీుస్త్రవ ౣబుశ్రీఛఎ%) నిబంధనల్లో ప్రత్యేక సడలింపు ఇచ్చి, రంగు మారిన సోయాను వెంటనే కొనుగోలు చేసేలా అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని ఏమ్మెల్యే మంత్రి ని కోరారు. కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషీ ఈ అంశాన్ని అవగాహన చేసుకుని, రైతుల బాధను దృష్టిలో ఉంచుకుని సానుకూలంగా స్పందించారు. త్వరలోనే సంబంధిత అధికారులతో చర్చించి, అవసరమైన సడలింపు ఇవ్వడానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. "రైతు బాధలు తీర్చడమే మా ప్రభుత్వ ధ్యేయం. ఆదిలాబాద్ రైతుల సమస్యను తక్షణమే పరిష్కరించే దిశగా అడుగులు వేస్తాం" అని మంత్రి ఈ సందర్భంగా తెలిపారు.

https://epaper.velthuru.com

జనరల్ వార్తలు

వెలుతురు

## మంత్రి వాకిటి శ్రీహరి ని మర్యాదపూర్వకంగా



## కలిసిన చిన్న శ్రీశైలం యాదవ్

**హైదరాబాద్ వెలుతురు నవంబర్ 20:**
మినిస్టర్ క్వార్టర్స్ లో మంత్రి వాకిటి శ్రీహరి ని మర్యాదపూర్వకంగా కలిసిన చిన్న శ్రీశైలం యాదవ్ ఇటీవల జరిగిన జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో తన కుమారుడు నవీన్ యాదవ్ గెలుపుకు కృషి చేసినందుకు ధన్యవాదములు తెలిపిన చిన్న శ్రీశైలం యాదవ్ ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరి ని శాలువాతో సత్కరించిన చిన్న శ్రీశైలం యాదవ్



## మక్తల్ ప్రజలు ఎక్కడున్నా వారికి అండగా ఉంటా

**- మంత్రి వాకిటి శ్రీహరి**

**మక్తల్ వెలుతురు నవంబర్ 20:**
మక్తల్ ప్రజలు ఎక్కడున్నా వారికి అండగా ఉంటానని మరోసారి మంత్రి వాకిటి శ్రీహరి నిరూపించారు.మక్తల్ నుండి హైదరాబాద్కి వచ్చి టూ వీలర్ పై పండ్లు అమ్ముకుంటూ దాదాపుగా 300 కుటుంబాలు జీవనోపాధి కొనసాగిస్తున్నారు.వారు స్థానికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మంత్రి వాకిటి శ్రీహరి దృష్టికి రావడం జరిగింది.తక్షణమే స్పందించిన మంత్రి స్వయంగా వారి దగ్గరికి వెళ్ళి సమస్యల వారిని గురించి అడిగి తెలుసుకున్నారు.వెంటనే సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడుతూ వీరు మా ప్రాంత ప్రజలు స్థానికంగా ఉన్న ఇబ్బందుల వల్ల వారి రోజువారి జీవనోపాధి దెబ్బతింటుందని త్వరితగిన వారి సమస్యలకు పరిష్కారం చూపించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగింది.మక్తల్ ప్రాంత ప్రజలను ఉద్దేశిస్తూ మంత్రి మాట్లాడుతూ మీరంతా నా కుటుంబ సభ్యులు మీకోసం నేను ఏం చేయడానికి అయినా నేను సిద్ధంగా ఉన్నాను అంటూ భరోసానివ్వడం జరిగింది.మంత్రి భరోసా హర్షం వ్యక్తం మక్తల్ వాసులు హర్షం వ్యక్తం చేయడం జరిగింది



## తెలంగాణ నూతనంగా ఏఐసీసి సెక్రటరీ గా నియమితులైన సచిన్ సావంత్ ని కలిసి శుభాకాంక్షలు తెలిపిన డా. రేఖ బోయలపల్లి

**హైదరాబాద్ వెలుతురు నవంబర్ 20:**
గురువారం రోజున హైదరాబాద్ గాంధీ భవన్‌లో ఏఐసీసీ కొత్త సెక్రటరీ సచిన్ సావంత్ ని తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు డా. రేఖ బోయలపల్లి మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. ఏఐసీసీ సెక్రటరీగా పదవీ బాధ్యతలు స్వీకరించిన తరువాత మొదటిసారి హైదరాబాద్‌కు వచ్చిన

# దేవుడి భూముల రక్షణకు ప్రత్యేక టాస్కోర్స్!

**- దేవుడి భూముల పరిరక్షణపై ప్రభుత్వం ఫోకస్**

**- లీగల్ ఫైట్‌కు సమాయత్తం!**

**- నిపుణుల కమిటీ ఏర్పాటు దిశగా అడుగులు**



**హైదరాబాద్ వెలుతురు నవంబర్ 20:**
రాష్ట్ర వ్యాప్తంగా దేవుడి భూముల రక్షణపై ప్రభుత్వం దృష్టి సారించింది. ప్రత్యేక టాస్కోర్స్ ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. అదే విధంగా నిపుణుల కమిటీ ఏర్పాటు దిశగా అడుగులు వేస్తోంది. దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఈ అంశంపై ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్ కమిషనర్లు క్రిష్ణప్రసాద్, క్రిష్ణవేణిలతోపాటు ప్రభుత్వ ప్లీడర్ (జీపీ) బీఎం నాయక్, ఏజీపీ శైలజ, విక్రమ్ తదితరులతో ఇటీవల పలు సమావేశాలు నిర్వహించారు. న్యాయపరమైన పోరాటాన్ని మరింత గట్టిగా చేపట్టాలని నిర్ణయించారు. 2002 నుంచి 2025 వరకు 1500 కేసులు పెండింగులో ఉండగా వాటిలో కొన్నింటిని పరిష్కరించారు. ఈ కాలవ్యవధిలో 543 కోర్టు కేసులు మాత్రమే డిస్పోజ్ చేసినట్టు దేవా దాయశాఖకు నివేదిక అందింది. దాంతో ఆలయ భూములు కాపాడేందుకు ఎండోమెంట్ ట్రిబ్యూనల్ ను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని ఆ శాఖ గుర్తించింది. దీంతో ట్రస్టీలకు సంబందించిన కేసుల్లో గట్టిగా వాదించాలని నిర్ణయించింది. అవసరమైతే పురావస్తు పరిశోధనశాఖ దగ్గర వివరాలు సేకరించి, ఆ సమాచారాన్ని సాక్ష్యంగా తీసుకొని ముందుకు వెళ్లేందుకు సిద్ధం అవుతోంది. దీని కోసం నిపుణుల కమిటీని నియమించాలన్న అభిప్రాయం వ్యక్తమైంది.

### న్యాయబృందమే కీలకం

'రిట్ పిటిషన్' పడ్డప్పటి నుంచి కేసు ముగిసేంతవరకు కేసుల్ని ఎదుర్కో వడానికి, వెనువెంటనే స్పందించడానికి ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేయాలని దేవాదాయశాఖ భావిస్తోంది. మధ్యంతర ఆదేశాల విషయంలో ఆలస్యం జరగ కుండా చూడాలని నిర్ణయించింది. కోర్టు ధిక్కార అంశాలతో తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయన్న విషయంపై చర్చించింది. ఇలాంటి సమస్యలు పెరగకుండా అధికారుల్ని అప్రమత్తం చేయాలని న్యాయబృందానికి సూచించింది. మొత్తంగా లీగల్ టీం పాత్ర కీలకమని దేవాదాయశాఖ భావిస్తోంది. ప్రత్యేక టాస్కోర్సు పౌరసరఫరాల శాఖ మాదిరిగా ఏర్పాటు చేయాలని యోచిస్తోంది. దేవుడి భూములపై లీగల్ ఫైట్ చేసేందుకు సర్కారు సమాయత్తం అయింది. ఈ విషయమై రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పలుమార్లు రివ్యూ నిర్వహించారు. దీంతోపాటు కేసుల విషక్షంలో కీలకంగా వ్యవహరిస్తున్న గవర్నమెంట్ ప్లీడర్లతో కూడా మంత్రి సమావేశం ఏర్పాటు చేశారు. దేవుడి భూములను ఆక్రమించినవారికి అసలు ఏ విధమైన శిక్షలు విధించాలి? ఏ సెక్షన్ల కింద కేసులు నమోదు చేయాలనే దానిపై దేవాదాయ శాఖ తీవ్రంగా మేధోమథనం చేస్తుంది. ఎండోమెంటు భూముల అన్యాక్రాంతానికి సంబంధించి కేసుల పురోగతిని శాఖ అధికారులు మంత్రికి వివరించారు. దేవుడి భూములు కాపాడటంలో లీగల్ టీం పాత్ర చాలా కీలకమైందని దేవాదాయ శాఖ భావిస్తుంది.

### 23 ఏండ్లుగా 1500 కేసులు

దేవాదాయ శాఖలో భూములకు సంబంధించి 2002 నుంచి 2025 వరకు 1,500 కేసులు పెండింగులో ఉన్నాయి. దీంతోపాటు ఈ కాల వ్యవధిలో 543 కోర్టు కేసులను డిస్పోజ్ చేసినట్టు దేవాదాయ శాఖకు నివేదిక అందింది. ఎండోమెంటు డిపార్టుమెంట్ కు సంబంధించిన కేసుల్లో రిట్ పిటిషన్ పడిన దగ్గరి నుంచి కేసు పూర్తయ్యేవరకు ఎలా ముందుకెళ్లాల్సి ఉంటుందనే ప్రక్రియపై ఎండోమెంటు శాఖ ఫోకస్ చేసింది. ఎండోమెంటు భూములు కాపాడటంలో ప్లీడర్లదే కీలక పాత్ర ఉంటుందని శాఖ భావిస్తోంది.

### ప్రత్యేక ట్రిబ్యునల్..

దేవుడి భూముల పరిరక్షణకు ఎండోమెంట్ ట్రిబ్యునల్ అపాయింట్ చేయాల్సిన అవసరం ఉందని ప్రభుత్వం గుర్తించింది. ట్రస్టీలకు సంబంధించిన కేసుల్లో గట్టిగా వాదించాలని ఎండోమెంటు శాఖ భావిస్తున్నది. అవసరమైతే, ఆర్కియాలజీ డిపార్టుమెంట్ దగ్గర వివరాలు సేకరించాలని, ఆ సమాచారాన్ని సాక్ష్యంగా తీసుకుని వెళ్ళాలని ప్రభుత్వం భావిస్తున్నది. అందుకోసం ఒక ఎక్స్‌పర్ట్ కమిటీ నియమించాలని ఎండోమెంటు శాఖ నిర్ణయించింది. దైవ చింతన కల్గిన వ్యక్తులు ఈ పనిలో నిమగ్నమైతే మంచిదని భావిస్తోంది. ఇంట్రిమ్ ఆర్డర్స్ పురోగతి విషయంలోనూ వివరాలు ఎప్పటికప్పుడు చూస్తున్నారు. ఇంట్రిమ్ ఆర్డర్స్ విషయంలో తమ డిపార్టుమెంట్ ను అలర్ట్ చేయకపోతే ఇబ్బందులు తలెత్తుతున్నాయని ఉన్నతాధికారులు గుర్తించారు. వాటిని ఎప్పటికప్పుడు ఎదుర్కొవడానికి ఒక యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని దేవాదాయ శాఖ భావిస్తోంది. ఎండోమెంటు కేసుల్లోని కంటెప్ట్ ఆఫ్ కోర్టు అంశాలు తీవ్రంగా ఇబ్బందులు ఏర్పడుతున్నాయని గుర్తించారు. వీటి విషయంలో హైకోర్టులకు పిలిచేదాకా పరిస్థితి వస్తున్నదని, ఇటువంటి పరిణామాలు జరగకుండా చూడాలని దేవాదాయ శాఖ నిర్ణయించింది. ఈ విషయంలో లీగల్ టీం, టీం పరిధిలోని వ్యవస్థ సరైన టైంలో ఎండోమెంటు ఉన్నతాధికారులను అలర్ట్ చేస్తే ఎటువంటి ఇబ్బందులు ఉండవని, అందుకు చర్యలు తీసుకోవాలని దేవాదాయ శాఖ నిర్ణయించింది. దేవాదాయ శాఖ భూములు కాపాడేందుకు ప్రభుత్వ అనుమతితో ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయాలని యోచిస్తున్నది. అయితే, అందుకు కావాల్సిన ఏర్పాట్లపై ఎండోమెంటు శాఖ చర్యలు చేపడుతున్నది. సివిల్ సప్లయ్ డిపార్టమెంటులో ఉన్న మాదిరిగా ఉండాలన్నారు. ఇక కౌంటర్లు వేయడంలో కూడా ఏమాత్రం నిర్లక్ష్యం లేకుండా చేయాలని ఎండోమెంటు శాఖ ప్రయత్నిస్తున్నదని అధికారులు చెబుతున్నారు.

## నల్లగొండ లో కొత్త ఎఫ్‌సీఐ డివిజనల్ కార్యాలయాన్ని ప్రారంభించిన కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి

**- తెలంగాణకు కేంద్రం అందిస్తున్న నిరంతర మద్దతుకు ఇది నిదర్శనం**

**- తెలంగాణ మౌలిక సదుపాయాలు, కనెక్టివిటీ, సంక్షేమ వ్యవస్థల బలోపేతానికి కట్టుబడి ఉన్న భారత ప్రభుత్వం**

**- ప్రతి సంవత్సరం కనీస మద్దతు ధర చెల్లించి ధాన్యం సేకరిస్తూ 1.27 కోట్ల మంది రైతులకు సహాయం చేస్తున్నాం, రూ. 2.25 లక్షల కోట్లు నేరుగా రైతుల బ్యాంకు ఖాతాలకు బదిలీ చేస్తున్నాం**




**నల్లగొండ వెలుతురు నవంబర్ 20:**
కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం, ప్రజా పంపిణీ శాఖల మంత్రి ప్రహ్లాద్ జోషి ఈ రోజు నల్గొండలో భారత ఆహార సంస్థ నూతన డివిజనల్ కార్యాలయాన్ని ప్రారంభించారు. తెలంగాణతో పాటు దక్షిణ ప్రాంతంలో ఎఫ్‌సీఐ కార్యాచరణ సామర్థ్యం, సేవల పంపిణీని ఇది మరింత బలోపేతం చేస్తుందన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో ఎఫ్‌సీఐ ఆధునికీకరణ... సమర్థమైన, పారదర్శకమైన, ప్రజా-కేంద్రితమైన ఆహార భద్రతా కార్యకలాపాలను నిర్ధరించడం పట్ల భారత ప్రభుత్వ నిబద్ధతను ఈ కొత్త కార్యాలయం ప్రతిబింబిస్తుందని కేంద్ర మంత్రి వ్యాఖ్యానించారు.దతెలంగాణ అభివృద్ధి కోసం కేంద్రం అందిస్తున్న గణనీయ మద్దతును శ్రీ జోషి ప్రధానంగా ప్రస్తావించారు. రైల్వే రంగ అభివృద్ధి కార్యక్రమాల కింద 2024 - 25 కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణ రూ. 5,336 కోట్లు అందుకుందన్నారు. అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద రూ. 1,830.4 కోట్ల వ్యయంతో రాష్ట్రంలోని 38%-%40 రైల్వే స్టేషన్లను అధునాతన హంగులతో అభివృద్ధి చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో 100 శాతం రైల్వే విద్యుదీకరణ పూర్తయినట్లు కేంద్ర మంత్రి తెలిపారు. 'పీఎమ్ సూర్య ఘర్-ముఫ్త్ బిజిలీ యోజన' కింద కేంద్రం 40.5 మెగావాట్ల పరిశుద్ధ ఇంధన సామర్థ్యాన్ని జోడిస్తూ... 20,175 ఎస్సీ, ఎస్టీ, బీపీఎల్ గృహాల వారికి మొదటి విడతగా 2 కిలోవాట్ల రూఫ్‌టాప్ సోలార్ వ్యవస్థలను అందించేందుకు సూత్రప్రాయంగా ప్రభుత్వం ఆమోదం తెలిపిందని ఆయన వివరించారు. రైతులకు ఎఫ్‌సీఐ అందిస్తున్న బలమైన మద్దతునూ కేంద్ర మంత్రి ప్రధానంగా ప్రస్తావించారు. ఈ సంస్థ ప్రతి సంవత్సరం కనీస మద్దతు ధర చెల్లిస్తూ ధాన్యం సేకరించడం ద్వారా ఏటా 1.27 కోట్ల మంది రైతులకు సహాయాన్ని అందిస్తుందనీ, 2023 - 24లోనే రూ. 2.25 లక్షల కోట్లు రైతుల బ్యాంకు ఖాతాల్లోకి నేరుగా బదిలీ చేశామని ఆయన పేర్కొన్నారు. పంపిణీ విషయంలో ఎఫ్‌సీఐ "శక్తిమంతమైన నెట్‌వర్క్ ప్రతి నెలా 80 కోట్లకు పైగా లబ్ధిదారులకు ఆహారం అందిస్తోందని - ఈ సంఖ్య యునైటెడ్ స్టేట్స్, యూరోపియన్ యూనియన్ జనాభా కంటే ఎక్కువ" అని ఆయన స్పష్టం చేశారు. ప్రపంచంలోనే అతిపెద్ద ఆహార భద్రతా కార్యక్రమం కింద ఏటా 550 లక్షల మెట్రిక్ టన్నులకు పైగా ఆహార ధాన్యాలు పంపిణీ చేస్తున్నట్లు శ్రీ జోషి తెలిపారు. జాతీయ ఆహార భద్రతా చట్టం కింద తెలంగాణ పూర్తి కవరేజీని సాధించిందనీ, 1.97 కోట్ల మంది లబ్ధిదారులు ఎటువంటి లోటు లేకుండా తమ సరుకులను పొందుతున్నారని శ్రీ జోషి పేర్కొన్నారు. దీనికి కేంద్ర ప్రభుత్వం నెలవారీగా 1,07,000 మెట్రిక్ టన్నుల బియ్యం, 3,770 మెట్రిక్ టన్నుల గోధుమలు సహా 1,11,000 మెట్రిక్ టన్నుల ఆహార ధాన్యాలను కేటాయించడం ద్వారా మద్దతునిస్తోందని కేంద్ర మంత్రి వివరించారు. రైతులకు మద్దతునివ్వడం, ఆహార భద్రతా వ్యవస్థలను బలోపేతం చేయడం, తెలంగాణలో సమగ్ర అభివృద్ధిని ముందుకు నడిపించడం పట్ల కేంద్ర ప్రభుత్వ నిబద్ధతను జోషి పునరుద్ఘాటించారు.

# నేత కార్మికుల రుణమాఫీ కోసం 33 కోట్లు విడుదల చేసిన ప్రభుత్వం

**- కొండ లక్ష్మణ బాపూజీ జయంతి సందర్భంగా నేత కార్మికులకు రుణమాఫీ చేస్తానని హామి ఇచ్చిన ముఖ్యమంత్రి**

**- ఇచ్చిన మాట ప్రకారం నిధులు విడుదల చేసిన ముఖ్యమంత్రి కి మంత్రి తుమ్మల ధన్యవాదాలు**

**- ఇందిరా మహిళా శక్తి చీరల ఉత్పత్తితో నేతన్నలకు ఏడాది పొడువున ఉపాధి కల్పిస్తున్న ప్రభుత్వం**

**- నేత కార్మికుల సంక్షేమం కోసం తెలంగాణ చేనేత అభయహస్తం పథకం అమలు చేస్తున్న ప్రభుత్వం**

**- మంత్రి తుమ్మల**

**హైదరాబాద్ వెలుతురు నవంబర్ 20:**
కొండా లక్ష్మణ బాపూజీ జయంతి సందర్భంగా నేతన్న రుణమాఫీ ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్ అందుకోసం ఈ రోజు 33 కోట్లు విడుదల చేయడం జరిగిందని జౌళిశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. నేతన్న సంక్షేమం కోసం ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఈ సందర్భంగా నేత కార్మికుల తరపున మంత్రి తుమ్మల ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రిగారు మాట్లాడుతూ.. ప్రజా ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి నేత కార్మికుల సంక్షేమం కోసం అనేక పథకాలు తీసుకురావడంతో పాటు , పునరుద్ధరిండం జరిగిందని తెలిపారు. ప్రజా ప్రభుత్వ నిర్ణయాల వలన నేత కార్మికులకు నిరంతర ఉపాధి లభిస్తోందని, అందులో భాగంగా టెస్కోకు రూ.588 కోట్ల విలువైన ఆర్డర్లు రావడం జరిగిందని అన్నారు. నేత కార్మికులకు 365 రోజులు ఉపాధి కల్పించడమే తమ ప్రధాన ధ్యేయమని అన్నారు. సిరిసిల్ల, కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, మంచిర్యాల, హన్మకొండ జిల్లాల్లోని 130 %హీూజూ, 56 ూూ×% యూనిట్ల ద్వారా ఇందిరా మహిళా శక్తి పథకం కింద సహాయక సంఘాల మహిళా సభ్యులకు అందించే చీరల ఉత్పత్తి జరిగిందని, తద్వారా మహిళలకు నాణ్యమైన చీరలు అందిస్తున్నామని వివరించారు. ప్రభుత్వం జారీ చేసిన జి.ఓ. నెం. 1 ప్రకారం అన్ని శాఖలు అవసరమైన వస్త్రాలను టెస్కో ద్వారా కొనుగోలు చేయాలని చెప్పామని, ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులందరికి యూనిఫాం వస్త్రాలు, రెసిడెన్షియల్ విద్యార్థులందరికి యూనిఫాం వస్త్రాలతో పాటు, తువాళ్లు, శెద్దర్లు, బ్లాంకెట్లు, కార్పెట్లు అందించడం జరుగుతున్నదని, అదేవిధంగా శిశు సంక్షేమ శాఖలోని అంగన్వాడీ ఉపాధ్యాయులకు, హెల్పర్లకు మరియు ఆశా వర్కర్లకు నాణ్యమైన చీరలు అందించడం ద్వారా నేత కార్మికులకు మరియు అనుబంధ కార్మికులకు నిరంతర ఉపాధి లభిస్తోందని అన్నారు. నేత కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం రూ.168 కోట్లతో తెలంగాణ చేనేత అభయహస్తం పథకంలో భాగంగా మూడు ముఖ్యమైన పథకాలను అమలు చేస్తోందని మంత్రి వివరించారు. నేతన్న పొదుపు పథకంలో నేత కార్మికులు నెలసరి వేతనంలో 8% పొదుపు చేస్తే ప్రభుత్వం 16% వాటాను జమ చేస్తుంది. 2024-25లో రూ.290.09 కోట్లు నిధులు 36,133 మంది ఖాతాల్లో జమ చేయబడ్డాయి. 2025-26లో 33,913 మంది ఈ పథకంలో నమోదు చేసుకోగా, వారి ఖాతాల్లో జమ చేయడానికి రూ.13.56 కోట్లు ప్రభుత్వం విడుదల చేసింది. మరమగ్గాల రంగంలో కార్మికులు 8% జమ చేస్తే ప్రభుత్వం 8% వాటా రూ.34.07 కోట్లు 11,698 మంది ఖాతాల్లో జమ చేయబడి, మూడు సంవత్సరాల కాలపరిమితి పూర్తికావడంతో పొదుపు మరియు ప్రభుత్వ



వాటా కలిపి రూ.68.14 కోట్లను ఆగస్టులో విడుదల చేయడం జరిగింది. నేత కార్మికుల కోసం ఈ పథకం కాలపరిమితిని 36 నెలల నుండి 24 నెలలకు తగ్గించడ జరిగిందని అన్నారు. నేతన్న భరోసా పథకంలో భాగంగా కనీసం 50% ఉత్పత్తి చేసిన నేత కార్మికులకు సంవత్సరానికి రూ.18,000 మరియు అనుబంధ కార్మికులకు రూ.6,000 ప్రోత్సాహం అందించబడుతుంది. ఈ పథకానికి రూ.12 కోట్లు కేటాయించడం జరిగింది. నేతన్న భద్రత పథకంలో నేత కార్మికులు మరణించినప్పుడు వారి కుటుంబాలకు రూ.5 లక్షలు బీమా కింద ఇవ్వడం జరుతుందని, ఇప్పటివరకు 541 కుటుంబాలకు రూ.27.05 కోట్లు చెల్లించడం జరిగిందన్నారు. ఈ పథకం కింద వయస్సుతో సంబంధం లేకుండా ప్రతి నేత కార్మికుడిని బీమా పరిధిలోకి తీసుకురావడం జరిగింది. ఇప్పటి వరకు 48,670 మంది నేత కార్మికులు నమోదు చేసుకున్నారన్నారు. రాష్ట్రంలోని నేత కార్మికుల పిల్లలకు ఆధునిక సాంకేతిక విద్యను అందించేందుకు కొండా లక్ష్మణ్ బాపూజీ ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్ లూమ్ టెక్నాలజీ ఏర్పాటు చేసి మూడు సంవత్సరాల డిప్లొమా కోర్సులు అందించడం జరుగుతుంది. వేములవాడలో రూ.50 కోట్లతో యార్న్ డిపో ఏర్పాటు చేయబడింది. ఈ యార్న్ డిపో ద్వారా ఇప్పటివరకు 2,368 మెట్రిక్ టన్నుల నూలు 99 మరమగ్గాల మ్యాక్స్ సంఘాలకు సరఫరా చేయడం జరిగింది. ఇది పవర్ లూమ్ ఆసాముల దీర్ఘకాలిక డిమాండ్, ఇది చిన్న యూనిట్ హోల్డర్లు / ఆసామీలు స్వతంత్రంగా టెస్కో నుండి ఆర్డర్లు తీసుకొని ఉత్పత్తి చేయడానికి సహాయపడుతుందని మంత్రి తెలిపారు. టెస్కోకు బకాయిలుగా ఉన్న రూ.630 కోట్లు ప్రభుత్వం విడుదల చేసి సహకార సంఘాలు, %ూూ×, హీూజూ% లకు చెల్లింపులు చేశామని తెలిపారు. పవర్ లూమ్ యూనిట్లకు 25 %ూ% వరకు 50% విద్యుత్ సబ్సిడీ అందిస్తున్నామని , మరమగ్గాల కార్మికులకు 10% యార్న్ సబ్సిడీ పథకం కింద 2018 నుండి 2022 వరకు ఉన్న రూ.39.72 కోట్ల బకాయిలను ప్రభుత్వం విడుదల చేసిందని, అలాగే సిరిసిల్ల అప్పారెల్ పార్క్ లో టెక్స్ పోర్ట్ ఇండస్ట్రీస్ ప్రారంభించడం ద్వారా 800 మంది మహిళలకు ఉపాధి కల్పించడం జరిగిందన్నారు. నేత కార్మికులు ఆర్థికంగా బలపడేలా, కుటుంబాలు సుస్థిరంగా నిలిచేలా చేనేత రంగానికి అన్ని విధాల తోడ్పాటు అందించడం మా ప్రజా ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని, ఈ లక్ష్యం సాధనలో మరిన్ని చర్యలు చేపడతామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు.

# సంపాదకీయం.. రాజకీయమంటే హంగామా చేయడమా !

రాజకీయాలు పూర్తిగా కలుషితమయ్యాయి. నేరచరిత్ర ఉన్నవారు కూడా హంగామా చేస్తున్నారు. కోర్టులో కేసుకు హాజరు కావడం కోసం హంగామా చేయడం దారుణం కాక మరోటి కాదు. దానికోసం పోలీసులు హైరానా పడడం, భారీగా బందోబస్తు ఏర్పాటు చేయడం పరిపాటిగా మారింది. వీరికోసం ప్రజలకు రక్షణగా ఉండాల్సిన పోలీస్ సిబ్బంది సమయాన్ని, శక్తిని వృధా చేస్తున్నారు. తాజాగా హైదరాబాద్‌లో సిబిఐ కోర్టుకు హాజరయ్యేందుకు వచ్చిన జగన్ యధావిధిగా తన మార్క్ హంగామాతో వచ్చారు. పదినిముషాల పాటు కోర్టులో హాజరు కావడానికి మందీబార్బలంతో రావడం, ఇతరులకు అసౌకర్యం కలిగించడం, ఆయన గారి కోసం పోలీసులు నానా హడావిడి చేయడం, రక్షణ కోసం అంటూ జనాన్ని రోడ్డుమీది నుంచి తరిమెయ్యడం లాంటివి చూశాం. గరువారం హైదరాబాద్‌లో జగన్ చేసిన హంగామా చూశాక ఇలాంటి నేతలను ఎన్నకుందుకు ప్రజలు సిగ్గుపడాలి. మన ఓట్లతో వీరు ఊరేగడమేంటని ఆలోచన చేయాలి. జగన్ ఎన్నికయ్యాక ఇప్పటి వరకు అసెంబ్లీకి రావడం లేదు. అలాగే ప్రతిపక్షనేత హోదా ఇస్తేనే వస్తానని మొండి కేశారు. ఇక విశాఖ వచ్చినా, గుంటూరుకు వెళ్లినా ఇదే రకంగా హంగామా చేశారు. ఆయన ర్యాలీగా వచ్చే తోవలో ప్రాణాలు పోగ్గొట్టుకుంటే మాకేంది అన్న రీతిలో జగన్ అహంకారంగా సాగుతున్నారు. ఇకపోతే గతంలో కెటిఆర్ కూడా ఒకటి రెండు సందర్భాల్లో ఇలాగే చేశారు. ఇ- కార్ రేసులో విచారణకు వచ్చిన పుడు, మరో సందర్భంలో ఇలా చేశారు. భారీ కాన్వాయ్‌లతో రావడం, హంగామా చేయడం అవసరమా అన్నది ఆలోచన చేయాలి. కోర్టులు ఆంక్షలు విధిస్తే తప్ప వీరు ర్యాలీలు ఆపేలా లేరు.




కనీసం కోర్టుకు విచారణకోసం వచ్చే సందర్భంలో అయినా కోర్టులే ఆంక్షలు విధిస్తే మంచిందని ప్రజలు కోరుకుంటున్నారు. అధికారంలో ఉండగా అడ్డదిడ్డంగా సంపాదించడం, ప్రజలను పురుగుల్లా చూడడం, ఓట్ల కోసం దండాలు పెట్టడం, పీఠమెక్కగానే హంగామాలు చేయడం భారత రాజకీయాల్లో పరిపాటిగా మారింది. ప్రజలే దీనిగురించి ఆలోచించాలి. ఇలాంటి వారిని రాజకీయాలకు దూరం పెట్టాలి. అధికారంలో ఉంటే తమంత గొప్పవారు లేరని భావించడం,అధికారం పోయాక, అధికారంలో ఉన్నవారిని విమర్శించడం ఇప్పుడు కొత్త తరం రాజకీయాలు చూస్తున్నాం. ప్రత్యర్థులను వేధించడమే అధికారం పరమావధి అన్నట్టుగా తెలుగునాట రాజకీయాలను మార్చిన ఘనత కేసీఆర్, జగన్‌రెడ్డిలకు దక్కింది. ఓటుకునోటు కేసులో పట్టుకుని జైలులో వేసిన రేవంత్‌రెడ్డి తెలంగాణ ముఖ్యమంత్రి కావడాన్ని కేసీఆర్, కేటీఆర్,హరీష్ రావులు జీర్ణించుకోలేక పోతున్నారు. ఈ కారణంగానే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై కేటీఆర్,హరీష్ రావులు ఒంటికాలి మీద లేస్తున్నారు. అసభ్యంగా వాడు, వీడు అని సంబోధిస్తున్నారు. జగన్ కూడా అప్పుడే ఎపిలో అంతా అయిపోయిందన్న భావనలో మాట్లాడుతున్నారు. కూటమి ప్రభుత్వం దారుణంగా ఉందని రంకెలు వేస్తున్నారు. ఇలాంటి జగన్,కేసీఆర్‌లనే ప్రజలు మట్టికరిపించారని మరచి మాట్లాడుతున్నారు. ఇకపోతే ఏం జరుగుతుందో తెలుసుకోకుండా అటు జగన్, ఇటు కెటిఆర్ అర్జంటుగా గద్దెమీద ఊర్చోవాలన్న తొందరలో ఏదిపడితే అది మాట్లాడేస్తున్నారు. సోషల్ మీడియాలో ఎవరు పడితే వాళ్లు, ఏదిపడితే అది వాగుతున్నారు. తమచేతిలో సోషల్ మీడియా ఉందన్న గర్వంతో ఇష్టానుసారం పోస్టులు పెడుతున్నారు. ఎన్నికల్లో ఓటమి తర్వాత వీరిద్దరూ సోషల్ మీడియాపై ఎక్కువగా ఆధారపడుతున్నారు. బలమైన సోషల్ మీడియా సైన్యాన్ని ఏర్పాటు చేసుకుంటే ఎన్నికల్లో గెలిచిపోవచ్చునని, అలా లేనందునే గత ఎన్నికల్లో ఓడిపోయా మని కేటీఆర్ గతంలో ఓ సందర్భంలో అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో జగన్‌కు బలమైన సోషల్ మీడియా సైన్యం ఉండి కూడా గత ఎన్నికల్లో ఓటమిని తప్పించుకోలేదు. తాను చేసిందంతా ప్రజల మంచికోసమే అన్న భ్రమలో బటన్ నొక్కుతూ పోయారు. ఇప్పుడేమో ర్యాలీలు, హంగామాలతో మళ్లీ తన ప్రతాపం చాటుతున్నారు. ప్రజల్ని తక్కువ అంచనా వేయడం వల్లే తాము ఓడిపోయామని ఈ రెండు పార్టీల వాళ్లు ఇంకా గుర్తిచడం లేదు. తాము అధికారంలో ఉంటే అంతా సవ్యంగా ఉందని, ఇతరులు అధికారంలో ఉంటే సర్వనాశనం అయిపోతోందని ఎపిలో జగన్, తెలంగాణలో కెటిఆర్ భావిస్తున్నారు. కెసిఆర్ ఉన్నప్పుడే తెలంగాణ బాగుండేదని, ఇప్పుడు ప్రమాదంలో పడిందని కెటిఆర్ నిరంతరంగా ప్రచారం చేయించు కుంటున్నారు. జగన్ అనుయాయులు కూడా ఇదే తరహాలో మీడియా సమావేశాలు పెట్టివాపోతున్నారు. మధ్యలో తెలంగాణ సెంటిమెంట్‌తో బిఆర్ఎస్ నేతలు మళ్లీ తమ రాజకీయ పాచికలు వేస్తున్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో, ఆ తర్వాత కూడా కొంత కాలంపాటు ఇదే సెంటిమెంట్‌ను రగిలించి బీఆర్ఎస్ రాజకీయంగా లాభపడింది. అధికారం పోవడంతో ఈ ఇద్దరు నేతలు సొంత మీడియాలో అసత్య కథనాలు, అబద్దాలను ప్రచారం చేసుకుంటున్నారు. అయితే క్షేత్రస్థాయిలో ప్రజలకు ఎవరేమిటో తెలుసు. అందుకే జూబ్లీహిల్స్‌లో బిఆర్ఎస్ బోల్తాపడింది. బిజెపి కూడా అతిగా ఊహించుకుని బొక్కబోర్లా పడింది. ఇవన్నీ ఒక ఎత్తయితే హంగామా రాజకీయాలను రాజకీయ పార్టీల నేతలు మానుకోవాలి. ప్రజలను పరామర్శించ దానికి హంగామా అవసరం లేదు. కోర్టుకు హాజరయినప్పుడు కూడా మందీమార్బలంతో ర్యాలీలు అవసరం లేదు. ఈ విషయాలు అన్ని పార్టీలకు అవసరం. అధికారంలో ఉన్నా, లేకపోయిన పార్టీలు ఈ సూత్రాన్ని పాటించాలి. తమ బలప్రదర్శన కోసం ప్రజలను ఇబ్బందులకు గురిచేయవద్దు. తమను ఆదరించి అక్కున చేర్చుకున్న వాళ్లే ఎన్నికల్లో ఎందుకు తిరస్కరించారో ఓడిన ప్రతి నాయకుడు తెలుసుకోవాలి. గుణపాఠం నేర్చుకోవాలి. ఓడిపోతే ఎదుటి పార్టీ వారిపై నెపం నెట్టి తప్పించుకోవడం రాజకీయ లక్షణం కాదని గుర్తించాలి. తెలంగాణలో తమకు తిరుగులేదని భావించిన బీఆర్ఎస్‌కు ఈ దుస్థితి ఎందుకు ఏర్పడిందో, ఎపిలో బటన్లు నొక్కినా ఎందుకు ప్రజలు తిరస్కరించారో గుర్తించి దిద్దుబాటు చర్యలు తీసుకొంటేనే ఈ రెండు పార్టీలకు మనుగడ ఉంటుంది.అహంకారపూరిత పోకడలను సమాజం హర్షించదని ప్రతి రాజకీయ నేతా గుర్తించాలి.

## అంగారకుడి ఉపరితలంపై మిస్టీరియస్ శిల

**- అంతరిక్ష పరిశోధనా సంస్థ నాసా గుర్తింపు**

**- రోవర్ పంపిన చిత్రాలపై మరిన్ని పరిశోధనలు**



**న్యూయార్క్,నవంబర్20( వెలుతురు):**

అమెరికా అంతరిక్ష పరిశోధనా సంస్థ నాసా అంగారకుడి ఉపరితలంపై మిస్టీరియస్ రాయిని గుర్తించింది. ఈ రాయి మార్స్ సహజ, భౌగోళిక నిర్మాణంతో పూర్తిగా భిన్నంగా కనిపిస్తున్నది. శాస్త్రవేత్తలు 80 సెంటీమీటర్ల పొడవున్న ఈ రాయికి 'ఫిప్సాక్స్‌లా' అని నామకరణం చేశారు. ప్రస్తుతానికి ఈ రాయిని ఎలియన్ రాక్‌గా పేర్కొంటున్నారు. ఈ రాయిని సెప్టెంబర్ 19న గుర్తించారు. నాసా పెర్సెవరెన్స్ రోవర్ పంపిన ఈ రాయిని చూసి నాసా శాస్త్రవేత్తలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. రోవర్ జెజెరో క్రేటర్ సమీపంలోని వెర్నోడెన్ ప్రాంతంలోని రాళ్లపై అధ్యయనం జరుపుతున్నది. రోవర్ మాస్ట్‌క్యామ్-జెడ్ కెమెరా ఈ రాయిని గుర్తించి ఫొటో తీసింది. ఈ ఫొటోను నాసా బ్లాగ్ పోస్ట్‌లో షేర్ చేసింది. ఫిప్సాక్స్‌లా మరో సౌర వ్యవస్థకు చెందింది కావొచ్చునని తెలిపింది.ఈ రాయి చిన్న డెస్క్‌ను పోలి ఉంటుందని పరిశోధకులు పేర్కొంటున్నారు. మరో సిద్ధాంతం ఏంటంటో ఇది ఉల్కాపాతం ఫలితంగా కూడా వచ్చి ఉండవచ్చని పేర్కొంటున్నారు. క్యూరియాసిటీ రోవర్ 2014లో రెండు మీటర్ల వెడల్పు లెబనాన్ ఉల్కను, 2023లో కాకో ఉల్కను గుర్తించింది. ఆ తర్వాత శాస్త్రవేత్తలు జెజెరో క్రేటర్‌లో ఇలాంటి లోహాలను గుర్తించాలని ఆశించారు. ఈ రాక్‌ను నాసా పరిశోధకుల బృందం గతవారంలో నిశితంగా పరిశీలించింది. రాయి ఆకారం, పరిమాణం, చుట్టుపక్కల ప్రాంతాల్లోని రాళ్లతో పోలిస్తే భిన్నంగా ఉందని పేర్కొంది. పెర్సెవరెన్స్ రోవర్ సూపర్‌క్యామ్ లేజర్, స్పెక్ట్రోమీటర్లతో చేసిన విశ్లేషణలో ఈ రాయిలో ఐరన్, నికెల్ మూలకాలు ఎక్కువ సాంద్రతతో ఉన్నట్లుగా గుర్తించారు. అంగారకుడి ఉపరితలంపై ఇలాంటి మూలకాలు చాలా అరుదుగా కనిపిస్తాయి. గ్రహశకలాల కేంద్ర భాగాల్లో ఏర్పడే ఐరన్-నికెల్ ఉల్కలలో అధికంగా ఉంటాయి. ఈ క్రమంలో మరో సౌర వ్యవస్థ నుంచి మార్స్‌పైకి వచ్చి ఉండవచ్చని నాసా అంచనా వేస్తున్నది.

## దేవ్‌జీ, మల్లా రాజిరెడ్డిలు మావద్ద లేరు

**- హైకోర్టుకు తెలిపిన పోలీసులు**

**అమరావతి,నవంబర్20( వెలుతురు):**

మావోయిస్టు నాయకులు దేవజీ, మల్లా రాజిరెడ్డి కోర్టులో హాజరు పర్చాల్సిందిగా కోరుతూ దాఖలైన హెబియస్ కార్పస్ పిటిషన్‌పై ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో విచారణ జరిగింది. ఈ కేసులో పిటిషనర్లు చేసిన అభ్యర్థనపై కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ విచారణలో భాగంగా, దేవజీ, మల్లా రాజిరెడ్డి తమ అదుపులో లేరని పోలీసులు హైకోర్టుకు సమర్పించిన నివేదికలో పేర్కొన్నాయి. అలాగే, అరెస్ట్ చేసిన మావోయిస్టులను సంబంధిత మేజిస్ట్రేట్ ఎదుట నియమిత విధానంలోనే హాజరుపర్చినట్లు కూడా పోలీసులు వివరణ ఇచ్చారు. అయితే, మావోయిస్టు నేతలు తమ అదుపులో ఉన్నారని పోలీసులు ముందుగా ప్రెస్ స్టేట్మెంట్ రిలీజ్ చేశారని పిటిషనర్ వాదించారు. దీనిపై స్పందించిన పిటిషనర్ తరఫు న్యాయవాది, ఆ ప్రెస్ స్టేట్మెంట్‌ను కోర్టు ముందు సమర్పిస్తామని వెల్లడించారు. ఈ నేపథ్యంలో, మావోయిస్టులు పోలీసుల ఆధీనంలోనే ఉన్నారని నిరూపించే ఆధారాలను సమర్పించాలని పిటిషనర్లకు హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసుపై తదుపరి విచారణను శుక్రవారం నాటికి వాయిదా వేస్తున్నట్లు ప్రకటించింది.

## జెఫ్రీ ఎప్‌స్టీన్ సెక్స్ కుంభకోణంలో కీలక పరిణామాం

**- ఫైల్స్ విడుదల బిల్లుపై అధ్యక్షుడు ట్రంప్ సంతకం**

**వాషింగ్టన్,నవంబర్20( వెలుతురు):**

గతంలో అగ్రరాజ్యం అమెరికాను కుదిపేసిన జెఫ్రీ ఎప్‌స్టీన్ సెక్స్ కుంభకోణానికి సంబంధించిన కీలక ఫైల్స్ విడుదలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఎప్‌స్టీన్ ఫైల్స్‌ను విడుదల చేసే బిల్లుపై ట్రంప్ సంతకం చేశారు. ఈ విషయాన్ని తన సోషల్ మీడియా ఖాతా ట్రూత్ ద్వారా వెల్లడించిన ట్రంప్.. ఈ సందర్భంగా డెమొక్రాట్లపై పలు ఆరోపణలు చేశారు. 'లైంగిక నిందితుడు జెఫ్రీ ఎప్‌స్టీన్‌తో డెమొక్రాట్లకు ఉన్న అనుబంధాల గురించి త్వరలోనే బయటపడవచ్చు. ఎందుకంటే నేను ఆ కేసుకు సంబంధించిన బిల్లుపై సంతకం చేశానని ట్రంప్ పేర్కొన్నారు. పేద, మధ్య తరగతి బాలికలు, యువతలకు జెఫ్రీ ఎప్‌స్టీన్ డబ్బు ఆశ చూపించి ఇళ్లకు రప్పించి పలు అఘాయిత్యాలకు పాల్పడేవాడని అతడిపై ఆరోపణలు వచ్చాయి. ఆ ఆరోపణలు నిజమని తేలడంతో ఎప్‌స్టీన్‌ను అరెస్ట్ చేశారు. జైల్లో ఉన్న సమయంలోనే 2019లో అనుమానాస్పద స్థితిలో ఎప్‌స్టీన్ మరణించాడు. ఈ సెక్స్ కుంభకోణంలో ఎప్‌స్టీన్‌తో పాటు అమెరికాకు చెందిన పలువురు ప్రముఖులు కూడా ఉన్నట్టు వార్తలు వచ్చాయి.తన






పరపతి పెంచుకోవడం కోసం జెఫ్రీ ఏళ్ల తరబడి టీనేజ్ అమ్మాయిలను ఎరగా వేశాడు. 2002-2005 మధ్య కాలంలో మైనర్ బాలికలను, యువతులకు డబ్బు ఆశ చూపించి తన మాన్‌హట్టన్ భవనం, పామ్ బీచ్ ఎస్టేట్, ఫ్లోరిడా, న్యూయార్క్, వర్జిన్ ఐలాండ్స్, మెక్సికోల్లోని నివాసాలకు పిలిపించి అఘాయిత్యాలకు పాల్పడేవాడని ఆరోపణలు వచ్చిన విషయం తెలిసిందే. ఈ ఆరోపణలతో 2019 జులైలో ఎప్‌స్టీన్‌ను అరెస్ట్ చేశారు. ఇక అదే ఏడాది ఆగస్టు 10న మాన్‌హట్టన్ జైలు గదిలో అతడు ఆత్మహత్య చేసుకున్నాడు. ఆయన సన్నిహితుల జాబితాలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సహా, మాజీ అధ్యక్షులు, రాజకీయ, వ్యాపార వేత్తలు కూడా ఉన్నట్లు ఇటీవలే వార్తలు వచ్చాయి. దీంతో ఎప్‌స్టీన్‌కు సబంధించిన అన్ని అంశాలు బహిర్గతం చేయాలని ఇటీవల అమెరికా న్యాయశాఖ ఆదేశాలు ఇవ్వడంతో ఈ వివాదం తెరపైకి వచ్చింది. ఎప్‌స్టీన్ ఫైల్స్ విడుదల బిల్లును మంగళవారం ప్రతినిధుల సభ ముందుకు తీసుకురాగా.. 427-1 ఓట్లతో ఆమోదం లభించింది. తర్వాత సెనెట్‌లో దీనికి ఏకగ్రీవ ఆమోదం లభించడంతో.. తాజాగా ట్రంప్ దానిపై సంతకం చేశారు. ఇక ఈ జాబితాలో పలువురి రాజకీయ నేతలు, జర్నలిస్టులు, వ్యాపారవేత్తలు, బిజినెస్ అండ్ టెక్ టైకూన్స్, సినిమా వాళ్ల పేర్లు తెరపైకి వచ్చాయి.

## అమెరికాతో 93 మిలియన్ డాలర్ల ఆయుధ ఒప్పందం

**- అధునాతన జావెలిన్ క్షిపణి వ్యవస్థ సరఫరాకు అంగీకారం**

**వాషింగ్టన్,నవంబర్20( వెలుతురు):**

భారత్-అమెరికాల మధ్య కీలకమైన రక్షణ ఒప్పందం కుదిరింది. దీంతో అధునాతన జావెలిన్ క్షిపణి వ్యవస్థ మన దేశానికి అందనుంది. రష్యాతో పోరులో ఉక్రెయిన్‌కు వరంలా వచ్చిన ఈ ఆయుధానికి ప్రపంచవ్యాప్తంగా విపరీతమైన ఆదరణ ఉంది. భుజం మీద నుంచి గురిపెట్టి ప్రయోగించే ఈ మిసైల్.. కొన్ని వందల సంఖ్యలో రష్యన్ ట్యాంకులను పేల్చేసింది. ఈ క్రమంలో అమెరికాతో 93 మిలియన్ డాలర్ల విలువైన ఆయుధాలను భారత్‌కు విక్రయించేందుకు అగ్రరాజ్యం ఆమోదించింది. జావెలిన్ ట్యాంక్ విధ్వంసకర క్షిపణిని భుజంపై నుంచి శత్రు ట్యాంకుల పైకి గురిపెట్టి ప్రయోగించవచ్చు. దీనిలో 3.7 అడుగుల క్షిపణి, డిస్పోజబుల్ లాంఛ్ ట్యూబ్, కమాండ్ కంట్రోల్ యూనిట్ ఉంటాయి. వాస్తవానికి ట్యాంక్ విధ్వంసకర ఆయుధాన్ని ప్రయోగించిన ప్రదేశం నుంచి పొగ, వేడి వెలువడతాయి. ప్రత్యర్థులు హీట్ సెన్సర్లతో వాటిని గుర్తిస్తారు. కానీ, జావెలిన్‌లో తొలుత ట్యూబ్ నుంచి ఓ మోటర్ క్షిపణిని బయటకు కొంతదూరం విసురుతుంది. ఆ తర్వాత క్షిపణి



మోటార్ పనిచేయడం మొదలుపెట్టి లక్ష్యం వైపు దూసుకెళు తుంది. దీనిని కంప్యూటర్‌తో నియంత్రిస్తారు. దీంతో కచ్చితంగా జావెలిన్‌ను ఎక్కడినుంచి ప్రయోగించారో శత్రువుకు అర్థం కాదు. ఈ లోపు ప్రయోగించిన వారు సురక్షిత ప్రదేశంలో దాక్కోవచ్చు. రీయాక్టివ్ ఆర్మర్ రక్షణ కవచాలను ఛేదించి.. ట్యాంకును ధ్వంసం చేసేలా దీనిలో రెండు దశల్లో పేలుడు పదార్థాలను అమర్చారు. తొలిదశలో కవచాన్ని ఛేదించి.. ఆ తర్వాత దశలో వార్‌హెడ్ ట్యాంక్‌ను ధ్వంసం చేస్తుంది. వీటిని అమెరికాకు చెందిన రక్షణరంగ దిగ్గజాలు రేథియాన్, లాక్‌హీడ్ మార్టిన్ సంస్థలు అభివృద్ధి చేశాయి. వీటి ఉత్పత్తి చాలా క్లిష్టమైన, ఖరీదైన వ్యవహారం. వీటి ధర 2 లక్షల డాలర్ల వరకూ ఉంటుందని అంచనా.రష్యాతో పోరులో ఉక్రెయిన్ ఈ క్షిపణులను విపరీతంగా వినియోగించింది. మాస్కోకు చెందిన పలు యుద్ధ ట్యాంకులను పేల్చేసింది. వీటి నుంచి తప్పించుకోవడం కోసం రష్యా తమ ట్యాంకులపై లోహపు బోన్లను అమర్చిందంటే.. వీటి సామర్థ్యాన్ని అర్థం చేసుకోవచ్చు. మొత్తం 93 మిలియన్ డాలర్ల ఆయుధాలను విక్రయించేందుకు భారత్-అమెరికా మధ్య ఒప్పందం కుదిరింది. ఇందులో 45.7 మిలియన్ డాలర్ల విలువైన జావెలిన్ మిసైల్ వ్యవస్థలు, సంబంధిత హార్డ్‌వేర్‌ను అగ్రరాజ్యం అందించనుంది. దీంతోపాటు 47.1 మిలియన్ డాలర్ల విలువైన ఎక్స్‌కాలిబర్ ప్రొజె÷-టకైల్స్, ఇతర సైనిక పరికరాలను విక్రయించనుంది. తొలివిడతలో భాగంగా జావెలిన్ ఎఫ్‌జీఎం-148 మిసైల్స్, 25 జావెలిన్ లైట్‌వెయిట్ కమాండ్ లాంఛ్ యూనిట్స్ వంటి వాటిని భారత్‌కు అందించనుంది.

## కెటిఆర్‌పై అక్రమ కేసులు రేవంత్ లక్ష్యం


**- రాజకీయ కక్షసాధింపునకు పరాకాష్ట**

**- బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శ**

**హైదరాబాద్,నవంబర్20( వెలుతురు):**

హైదరాబాద్ బ్రాండ్ ఇమేజీని పెంచిన కేటీఆర్‌పై అక్రమ కేసులు బనాయించి ఇబ్బంది పెట్టడమే రేవంత్ రెడ్డి లక్ష్యంగా పెట్టుకున్నాడని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికప్పుడు ఎండగడుతున్న కేటీఆర్‌పై అక్రమ కేసులు బనాయించి రాక్షసానందం పొందటం అప్రజాస్వామికమన్నారు. కేటీఆర్‌పై రాజకీయ కక్ష సాధింపు చర్యలకు ఇది పరాకాష్ఠ అని ఆయన విమర్శించారు. ఈ ప్రభుత్వం ప్రశ్నించే వారి గొంతులు నొక్కే ప్రయత్నం చేస్తోందన్నారు. ప్రతిపక్ష నేతలను వేధించడమే సీఎం రేవంత్‌రెడ్డి పనిగా పెట్టుకున్నారు. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ పెంచిన కేటీఆర్‌పై అక్రమ కేసులు పెట్టారు. స్థానిక ఎన్నికల్లో రాజకీయ లబ్ది కోసం చిల్లర డ్రామాలు చేస్తున్నారు. కేటీఆర్‌కు అండగా ఉంటాం అని హరీశ్‌రావు అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల వేళ రాజకీయ లబ్ది పొందేందుకు చేస్తున్న చిల్లర డ్రామాలను ప్రజలు గమనిస్తున్నారని చెప్పారు. అక్రమ కేసులతో కేటీఆర్, బీఆర్ఎస్ నాయకుల మనోస్థైర్యాన్ని దెబ్బతీయలేరని ఎక్స్ వేదికగా వెల్లడించారు. 'మా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై రాజకీయకక్ష సాధింపు చర్యలకు పరాకాష్ట ఇది. రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉండి ప్రశ్నించే గొంతులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నొక్కే ప్రయత్నం చేస్తుండటం దుర్మార్గం. పూర్తి పారదర్శకతతో నిర్వహించిన ఫార్ములా ఈ-రేస్‌లో రెండేళ్లుగా కోడిగుడ్డుపై ఈకలు పీకుతున్నది కాంగ్రెస్ సర్కార్. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజీని పెంచిన కేటీఆర్‌పై అక్రమ కేసులు బనాయించి ఇబ్బంది పెట్టడమే లక్ష్యంగా పెట్టుకున్నడు రేవంత్ రెడ్డి. ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికప్పుడు ఎండగడుతున్న కేటీఆర్ పై అక్రమ కేసులు బనాయించి రాక్షసానందం పొందటం అప్రజాస్వామికం.స్థానిక సంస్థల ఎన్నికల వేళ రాజకీయ లబ్ది పొందేందుకు చేస్తున్న చిల్లర డ్రామాలను ప్రజలు గమనిస్తున్నారు. అక్రమ కేసులతో కేటీఆర్, బిఆర్ఎస్ నాయకుల మనోస్థైర్యాన్ని దెబ్బతీయలేరు. కేటీఆర్‌కు బీఆర్ఎస్ పార్టీ పూర్తి అండగా ఉంటుంది. రేవంత్ రెడ్డి దుర్మార్గ వైఖరిని న్యాయపరంగా ఎదుర్కొంటాం.' అని ట్వీట్ చేశారు.

## నిరుపేదల ఆరోగ్యానికి భరోసాగా



### సిఎం సహాయనిది అండగా నిలుస్తుందని

**హైదరాబాద్ వెలుతురు నవంబర్ 20:** ముఖ్యమంత్రి సహాయనిధి సీఎం రిలీఫ్ ఫండ్ అందజేత తిరుమలగిరి మండలం తాటిపాముల గ్రామానికి చెందిన ఎండి జుబేదా ( నవాబ్ )గారికి ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎం రిలీఫ్ ఫండ్) 60,000/- రూపాయల చెక్కుని గ్రామ కోలా రమేష్ గౌడ్ పయ్యాముల మధు అందజేసారు. సహకారం అందించిన సీఎం రేవంత్ రెడ్డి కి తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామ్యూల్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు

## గీతా జయంతి రోజున సంపూర్ణ భగవద్గీత పారాయణం కె.వి.రమణాచారి



**హైదరాబాద్ వెలుతురు నవంబర్ 20:**
గురువారం రోజున డాక్టర్ కె.వి రమణాచారి నివాసంలో గీతా జయంతి సందర్భంగా ఏర్పాటుచేసిన నక్క వెంకటమ్మ యాదవ్ నక్క యాదగిరి స్వామి యాదవ్ స్పోర్ట్స్ ఫౌండేషన్ మరియు గీతా ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేట్ పాఠశాల పిల్లలకు వేరువేరు బహుమతుల ప్రధానం ఉంటుంది కళాశాల విద్యార్థులకు మరియు పెద్దవారికి భగవద్గీత పటన పోటీల కరపత్ర ఆవిష్కరణ మహోత్సవం కె.వి రమణ చారి నక్క శ్రీనివాస్ యాదవ్ పీ బడే సాబ్ చేతులమీదుగా జరిగింది ఈ పోటీలు ఆన్లైన్లో నిర్వహించబడతాయి సంబంధించిన ఫోన్ నెంబర్ 9160607662 పేర్లు నమోదు చేసుకోగలరని బహుమతుల ప్రధానం గీతా జయంతి రోజు డిసెంబర్ 1న తెలంగాణ సారస్వత పరిషత్ లో పెరుగుతుంది అంతేకాకుండా గీతా జయంతి సందర్భంగా భగవద్గీత 18 అధ్యాయాలు సంపూర్ణ పారాయణం ఉంటుంది ఈ కార్యక్రమానికి భగవత్ భక్తులు గీతా అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని సభను విజయవంతం చేయగలరని మనవి.

## టీచర్ ట్రైనింగ్ స్కిల్ కోర్సులలో రాష్ట్రవ్యాప్తంగా ఆన్ లైన్ లో శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానం



**వెలుతురు, హైదరాబాద్ నవంబర్ 20 :** కేంద్ర ప్రభుత్వ సంస్థ ఆధ్వర్యంలో నేషనల్ స్కిల్ అకాడమీ ద్వారా మహిళలకు మాంటెస్సోరి, ప్రీ-ప్రైమరీ, నర్సరీ టీచర్, కంప్యూటర్ టీచర్ ట్రైనింగ్ స్కిల్ కోర్సులలో ఆన్లైన్ లో శిక్షణ ఇవ్వనుంది. ఈ మేరకు అకాడమీ డైరెక్టర్ వెంకటరెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కోర్సులకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నగరాలు, పట్టణాలు, జిల్లాలు, మండలాలు, గ్రామాల్లోని ఇంటర్ పాస్, డిగ్రీ, పీజీ విద్యార్థినిలు, మహిళలు ఎవ రైనా ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవచ్చు అని తెలిపారు. దరఖాస్తుదారులు ఉపాధి అవకాశాలు గల స్కిల్ డెవలప్మెంట్ ప్రీ-ప్రై మరీ టీచర్ ట్రైనింగ్ కోర్సు, మాంటెస్సో రి టీచర్ ట్రైనింగ్ కోర్సు, నర్సరీ టీచర్ ట్రై నింగ్, కంప్యూటర్ టీచర్ ట్రైనింగ్ కోర్సు లలో ఏదైనా కోర్సు ఎంపిక చేసుకో వచ్చు అని, ఈ కోర్సులు ఈ-లెర్నింగ్ ద్వారా ఆన్‌లైన్‌లో శిక్షణ, తర్వాత పరీక్షలను నిర్వహించి కేంద్ర ప్రభుత్వ సంస్థ ఆమో దించిన సంస్థచే సర్టిఫికేట్‌ను అందజేస్తా మని తెలిపారు. శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్తులకు వారికి ప్రైవేట్ స్కూల్స్ లలో టీచర్స్ గా, కంప్యూటర్ టీచర్లుగా ఉపాధి అవకాశాలు మెండుగా ఉంటా యన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు www.nationalskillacademy.inలో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకో వచ్చు. పూర్తి వివరాలకు ఫోన్ : 9505800050లో సంప్రదించవ చ్చు అని తెలిపారు.

## విద్యార్థి ఉద్యమకారులు లేకుంటే రాష్ట్రం లేదు పిడమర్తి రవి

- కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఇచ్చిన హామీ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం, ఉద్యమకారులకు ఇంటికో ఉద్యోగం ఇవ్వాలి
- పలు డిమాండ్లపై డిసెంబర్ 9న దీక్ష నిర్వహిస్తాం
- ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవ




**బషీర్ బాగ్ వెలుతురు 20 నవంబర్ :**
తెలంగాణ రాష్ట్ర సాధనలో కవులు కళాకారుల కంటే అతి పెద్ద పాత్ర పోషించింది విద్యార్థి ఉద్యమ నాయకులు అని విద్యార్థి జేఏసీ చైర్మన్,ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల సమావేశం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమం లో విద్యార్థి జేఏసీ చైర్మన్ పిడమర్తి రవి మాట్లాడుతూ తెలంగాణ సాధనలో కవులు కళాకారులు కంటే విద్యార్థి పాత్ర ఎక్కువగా ఉందని విద్యార్థులు లేకపోతే ఆనాడు తెలంగాణ రాష్ట్ర ఉద్యమం లేదని, ఇప్పుడు తెలంగాణ లేదు అని అన్నారు. ఎంతోమంది విద్యార్థి నాయకులు వీరోచిత పోరాటం ఫలితంగానే రాష్ట్రం సిద్ధించిందని, రాష్ట్రం ఆవిర్భవించిన తర్వాత తెలంగాణ ఉద్యమకారులకు ప్రభుత్వాలు సముచిత స్థానం కల్పించలేదని అన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం, ఉద్యమకారులకు ఇంటికో ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. విద్యార్థి ఉద్యమ నాయకుల పైన ఉన్న అన్ని పోలీస్ కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ..డిసెంబర్ 9న దీక్ష నిర్వహిస్తున్నట్లు రవి తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు యాకూబ్ రెడ్డి, దామోదర్, ఫరూక్, జేకె, శ్రీనివాస్ రెడ్డి, ఓయూ నాయకులు. రహీం, హనుమంతరావు అస్మక శంకర్ సాంబశివ గౌడ్, రమణ, స్టాలిన్, ఉపేందర్, గుంటి ప్రభాకర్, బొర్రెల్లి సురేష్ గణేష్ ముదిరాజ్, అంజి తదితరులు పాల్గొన్నారు.

# పాలసీదారు జన్మదినోత్సవం సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం గొప్ప విషయం

- కౌటికె విఠల్ పాలసీదారుల పట్ల చూపించే ప్రేమ ఆప్యాయత ఆదర్శ ప్రాయం
- భారతీయ జీవిత బీమా సంస్థ (LIC) చౌటుప్పల్ బ్రాంచ్ మేనేజర్ సత్యనా రాయణ
- పాలసీదారుల జన్మదినోత్సవాలను సేవా కార్యక్రమాల రూపంలో జరపడం నాకు ఆనందాన్ని ఇస్తుంది : కౌటికె విఠల్

**వెలుతురు, హైదరాబాద్ నవంబర్ 20 :**
ప్రఖ్యాత భారతీయ జీవిత బీమా (LIC) ఏజెంట్ కౌటికె విఠల్ తన పా లసీదారుల పట్ల గౌరవాన్ని చూపుతూ, వారి జన్మదినోత్సవాలను ప్ర త్యేకమైన సామాజిక కార్యక్రమాలతో జరిపే పద్ధతిని అలవాటు చేసుకోవటం గొప్ప విషయం అని భారతీయ జీవిత బీమా సంస్థ (LIC) చౌటుప్పల్ బ్రాంచ్ మేనేజర్ సత్యనారాయణ అన్నారు. అభినవదానక ర్ణుడు, సీల్వెల్ కార్పొరేష న్ అధినేత బండారు సుబ్బారావు జన్మదినోత్స వం సందర్భంగా ప్రఖ్యాత భారతీయ జీవిత బిమా సంస్థ (LIC) ఏ జెంట్ కౌటికె విఠల్ ప్రత్యేకంగా 600 మంది నిర్భాగ్యులకు అన్నదా న కార్యక్రమాన్ని నిర్వహిం చి, వారి దీవెనలను సుబ్బారావుకి అంకితం చేస్తూ జన్మదినాన్ని అర్థ వంతంగా జరుపుకున్నారు. ఈ సేవా కార్యక్ర మం చౌటుప్పల్ సమీపంలోని శ్రీ పుణ్యలింగే శ్వర స్వామి దేవాల యం పక్కన ఉన్న అమ్మానాన్న అనాధ ఆశ్రమంలో జరిగింది. ఈ





కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సత్యనారాయణ హాజరై రిబ్బన్ కటింగ్ చేసి అన్నదాన కార్య క్రమాని ప్రారంభించారు. అనంతరం సత్య నారాయణ మాట్లాడుతూ.. నా 40 ఏళ్ల సేవా చరిత్రలో పాలసీ దారుడి జన్మదినాన్ని ఇలాగే అనా థలకు అన్నదానంగా జరుపుకోవడం ఎక్కడా చూడలేదు అని, ఇది ఇన్సూరెన్స్ రంగంలోనే తొలి ఘట్టం" అని అభినందించారు. అలాగే, "విఠల్ వద్ద ఇన్సూరెన్స్ తీసుకున్న ప్రతి పాలసీదారుడు సం తోషంగా, ఆరోగ్యంగా 100 సంవ త్సరాలు జీవించాలి అనే తపన ఆయనలో ఉంది. ఇది నిజంగా ప్రశంసనీయం" అని తెలిపారు. కౌటికె విఠల్ సతీమణి కౌటికె కావ్య కూడా కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నారు. స్థానిక జీవిత బీమా ఏజెంట్లు, ముఖ్యంగా లియాఫీ అ ధ్యక్షులు సైదులు తన తోటి నాయ కులతో కలిసి హాజరై, ఆలిండియా నెంబర్ వన్ చీఫ్ లైఫ్ ఇన్సూరెన్స్ అడ్వైజర్ అయిన కౌటికె విఠల్ ని బొకేతో సత్కరించారు. పుణ్యలింగే శ్వర స్వామి దేవాలయం, అనాధాశ్ర మ చైర్మన్ గట్టు శంకర్ కార్యక్రమా నికి విచ్చేసి, దేవాలయం ఆశ్రమాన్ని దర్శింపజేసి, అన్నదాన కార్యక్రమం లో పాల్గొన్నారు. అనంతరం బండా రు సుబ్బారావుకి అందరూ కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలుపు తూ, ఆరోగ్యంతో 100 సంవత్స రాలు జీవించాలని ఆశీర్వదించారు. దాదాపు 600 మంది నిర్భాగ్యులు తృప్తిగా భోజనం చేసిన ఈ సేవా కార్యక్రమం ఎంతో ప్రశంసలు పొందింది. ఆశ్రమ సిబ్బంది చూపిన సేవా భావం, క్రమశిక్షణ ప్రత్యేకంగా నిలి చింది. వారికి నాయకత్వం వహి స్తున్న శ్రీ గట్టు శంకర్ గారి సేవా తత్పరత అందరూ మెచ్చుకు న్నా రు. ఈ సందర్భంగా విఠల్ గారు మాట్లాడుతూ..నా పాలసీదారులం దరూ యోగక్షేమాలతో, రోగరహి తంగా, ఆరోగ్యంగా అభివృద్ధి చెందాలని ప్రతిరోజూ భగవంతుణ్ణి ప్రార్థిస్తుంటా అని అన్నారు. అధిక ప్రీమియం కలిగిన పాలసీదారుల జన్మదినోత్సవాలను సేవా కార్యక్రమాల రూపంలో జరపడం నాకు ఆనందాన్ని ఇస్తుంది అన్నారు. భవి ష్యత్తులో కూడా వారు అభివృద్ధి చెందుతూ మరిన్ని పాలసీలు చేస్తూ మా సేవలకు తోడ్పడాలి" అని ఆశీర్వదిం చారు.

## ఓయూలో జరిగే పూలే వర్ధంతి పోస్టర్ ఆవిష్కరణ

**వెలుతురు, హైదరాబాద్ నవంబర్ 20 :**
ఈ నెల 28న బిసి విద్యార్థి జెఎసి ఆధ్వర్యంలో ఉస్మానియాలో జరుగే మహాత్మా జ్యోతిరావు పూలే 135 వ వర్ధంతి సభ పోస్టర్‌ను నిజాం కాలేజీలో ఆవిష్కరించడం జరిగిం ది. ఈ కార్యక్రమంలో జెఎసి అధ్య క్షుడు చెరాల వంశి, అధికార ప్రతిని ధి నూకల మధు యాదవ్ మాట్లా డుతూ దేశ సామాజిక రంగాల్లో సమూల మార్పులకు పునాదులు వేసిన మహనీయులు పూలే అన్నారు. విద్య,వివేకం,అధికారం లేకపోవడం వలనే శూద్రులు కొన్ని శతాబ్దాలుగా అణగారిన వర్గాలుగ ఉంటున్నారనే జ్ఞానాన్ని అందించిన వారు పూలే అన్నారు. అటువంటి మహనీయులను, వారి ఆశయాల ను స్మరించుకుంటూ...వారి దారిలో నడవడం ప్రస్తుత తరాల బాధ్యత అని,దీనిలో భాగంగా ఈ నెల 28న ఆర్ట్స్ కాలేజీలో



ఏర్పాటు చేసిన పూలే వర్ధంతి సభను విజయవం తం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నిజాం కాలేజ్ అసిస్టెంట్ ప్రో.వెంకటేశ్వర్లు, విద్యార్థి సంఘాల నాయకులు దార సతీష్, ప్రవిణ్ యాదవ్, రమావత్ చంటి, బట్ట నిఖిల్,స్వామి, శశాంక్, వరప్ర సాద్,గణేష్ గౌడ్,అఖిల్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## నాయి బ్రాహ్మణ కుల వృత్తులను కాపాడుదాం

**కుత్బుల్లాపూర్ వెలుతురు నవంబర్ 20:**
గురువారం జీడిమెట్ల డివిజన్ పరిధిలోని పైప్‌లైన్ రోడ్ వద్ద "చీప్ అండ్ బెస్ట్" పేరుతో కార్పొరేట్ హెయిర్ సెలున్ల స్థానిక నాయి బ్రాహ్మణుల సంప్రదాయ కులవృత్తిని తీవ్రంగా దెబ్బతీస్తున్న నేపథ్యంలో, వారి జీవనోపాధి రక్షణ కోసం నాయి బ్రాహ్మణ సంఘం నిర్వహించిన ధర్నాలో పాల్గొని సంఘీభావం వ్యక్తం చేస్తూ, స్థానిక వృత్తిదారుల హక్కులను కాపాడేందుకు తెలంగాణ ప్రభుత్వం వెంటనే ప్రత్యేక జి.ఓ జారీ చేయాలని మరియు కార్పొరేట్ చీప్ అండ్ బెస్ట్ సంస్థపై నిషేధం విధించాలని గట్టిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి. ఈ కార్యక్రమం లో సంఘం అధ్యక్షులు గడల వెంకటేశ్వర్లు, బీజేపీ 132 జీడిమెట్ల డివిజన్ అధ్యక్షులు జోగిని రాజు, సిద్దిరాములు,చీఫ్ సెక్రటరీ వి.ఎస్.ఆర్.వెంకట్, చైర్మన్ గడ్డం రవీందర్, హరికృష్ణ, ప్రసాద్, రవి, రేణ య్య,కే.పరమేష్, నదీమ్ రాయి, బండారి తిరుపతి దాసు, శ్రీనివాస్, బాచుపల్లి శ్రీనివాస్, బిక్షపతి,




నాగరాజు, సతీష్, కాశిరం, బాలు, ఉమాశంకర్, తులసిరం, నాగరాజు, రవి, సూర్య చంద్రరావు, కుమార్, బాలాజీ, ఎస్.ఆర్.వెంకటేష్, ఏ.సాయి కుమార్, పి.సాయి కుమార్, యాకోబ్, మహేష్, పి.సాయి,ద్వారక పరమేష్, సి.ఎచ్.నందు, అరవింద్, సతీష్, ఎశ్వంత్, పాపయ్య, శ్రవణ్ బోస్, శ్రీకాంత్, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

## డివిజన్ అభివృద్ధి పనుల కొరకు గ్రేటర్ హైదరాబాద్ జలమండలి మేనేజింగ్ డైరెక్టర్ అశోక్ రెడ్డి ని కలసిన కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్



**హైదరాబాద్ వెలుతురు నవంబర్ 20:**
గురువారం రోజున కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ హిమాయత్ నగర్ డివిజన్లోని జలమండలి కి సంబంధించిన అభివృద్ధి పనుల కొరకు గ్రేటర్ హైదరాబాద్ జలమండలి మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ అశోక్ రెడ్డి ని కలవడం జరిగింది, కలిసి ప్రతిపాదనల జాబితా ఇవ్వడం జరిగింది.

## డిసెంబర్1న సామూహిహిక వందేమాతరం గీతాలపన

**హైదరాబాద్,నవంబర్ 20( వెలుతురు):**
డిసెంబర్ 1వ తేదీన పటాన్ చెరు పట్టణంలో నిర్వహించ తలపెట్టిన వందేమాతరం 150 వసంతాల సామూహిక గీతాలాపన కార్యక్రమ ఏర్పాట్లను పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పరిశీలించారు. గురువారం సాయంత్రం వివిధ శాఖల అధికారులతో కలిసి పటాన్ చెరు పట్టణంలోని నొవపాన్ పరిశ్రమ సమీపంలో గల ఖాళీ స్థలంలో కార్యక్రమం నిర్వహించబోతున్నట్లు తెలిపారు. 30 వేల మంది విద్యార్థులు ఒకే సమయాన సామూహిక గీతాలాపన చేసేలా కార్యక్రమాన్ని తీర్చిదిద్దినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొనే ప్రతి ఒక్కరికి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా పూర్తిస్థాయి ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పటాన్ చెరు డీఎస్పీ ప్రభాకర్, సీఐ వినాయక్ రెడ్డి, జాతీయ రహదారుల సంస్థ డీఈ రామకృష్ణ, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, మండల విద్యా శాఖ అధికారి నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల కోసం పోరాడింది, పోరాడేది సిపిఐ పార్టీనే

- సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు పశ్య పద్మ.

**కుత్బుల్లాపూర్ వెలుతురు నవంబర్ 20:**
భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి బస్సు ప్రచార జాత నేడు వివిధ జిల్లాలను ముగించుకొని జగద్గిరిగుట్ట గిరి నగర్ షాపూర్ నగర్ కి రావడం జరిగింది. ఈ జాతకు భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యురాలు పశ్యపద్మ ఏవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వలివుల్ల ఖాద్రి ప్రజానాట్యమండలి రాష్ట్ర నాయకులు ఉప్పలయ్య రైతు సంఘం రాష్ట్ర కోశాధికారి డీజే నరేంద్ర ప్రసాద్ లు పాల్గొనగా సిపిఐ పార్టీ కుత్బుల్లాపూర్ మండల సమితి ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించి జగద్గిరిగుట్ట గిరి నగర్ షాపూర్ నగర్లలో సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పశ్య పద్మ మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించి వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్నటువంటి సందర్భంలో దేశవ్యాప్తంగా శుద్ధ జయంతి ఉత్సవాలను నిర్వహించుకుని ఖమ్మంలో లక్షలాదిమంది ప్రజలతో బహిరంగ సభ నిర్వహిస్తున్నామని ఆ బహిరంగ సభను జయప్రదం చేయడానికి కోసం రాష్ట్రవ్యాప్తంగా జాతాలను నిర్వహిస్తూ కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి పోరాటాలను ప్రజలకు తెలియజేస్తూ కమ్యూనిస్టు పార్టీ నిర్వహించినటువంటి సాయుధ పోరాటం దానివల్ల 3000 గ్రామాలను విముక్తి చేయడం 10 లక్షల ఎకరాలను పేద ప్రజలకు పంచిన చరిత్ర కేవలం కమ్యూనిస్టు పార్టీకి మాత్రమే ఉన్నదని అన్నారు. అదేవిధంగా మేడ్చల్ జిల్లాలో భూ పోరాటాలు నిర్వహించి వందలాది ఎకరాలను లక్షలాదిమంది ప్రజలకు 60 గజాల భూములను ఇచ్చి ఇండ్లు స్థలాలు లేని వారికి ఇండ్ల స్థలాలను ఇప్పించినటువంటి చరిత్ర కేవలం కమ్యూనిస్టు పార్టీకే దక్కిందని, అధికారంలో ఉన్నా లేకున్నా ప్రజల కోసం నిత్యం పోరాటం చేస్తూ ప్రజా సమస్యలను తీర్చడంలో పెద్దన్న పాత్ర వహించుతూ నేటికీ 100



సంవత్సరాలుగా ప్రజల గుండెల్లో జీవిస్తూ ప్రజల సమస్యలను తీర్చేది కేవలం కమ్యూనిస్టు పార్టీ మాత్రమేనని అందుకే ఈ దేశంలో కమ్యూనిజం ఏ ప్రత్యామ్నాయమని అన్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సిపిఐ జాతీయ సమితి సభ్యులు ఎండి యూసుఫ్ మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలో గుబురు గుట్ట గిరి నగర్ మగ్దమ్ నగర్ భగత్ సింగ్ మార్క్ రావి నారాయణరెడ్డి నగర్ లెనిన్ నగర్ శ్రీనివాస్ నగర్ లాంటి అనేక కాలనీలను ఏర్పాటు చేసిన ఘనత స్థానిక సిపిఐ నాయకత్వానికి ఉందని అదేవిధంగా దుండిగల్ మండలంలో 600 ఎకరాలను రైతులకు పంచి కుత్బుల్లాపూర్ లో పేద ప్రజల కోసం పోరాటం చేసినటువంటి అసెంబ్లీ సీసాలు అయినటువంటి పార్టీ సిపిఐ పార్టీ అని అదేవిధంగా నేడు ప్రజలు కావలసినటువంటి ప్రభుత్వం మెడికల్ కాలేజ్ హాస్పిటల్, జగద్గిరిగుట్టలో ఆర్టీసీ బస్ డిపో, బస్తి దావకాన, భవనిర్మాణ కార్మికులకు 250 గజాల స్థలం ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటున్నారని కావున ప్రజలు దీన్ని గుర్తించి రాబోవు రోజుల్లో సిపిఐ నీ ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమాలకు సిపిఐ మండల కార్యదర్శి అధ్యక్షత వహించగా జిల్లా కార్యదర్శి ఉమా మహేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు హరినాథ్ రావ్ ,శ్రీనివాస్, సీనియర్ నాయకులు యేసు రత్నం, వెంకటేష్, ప్రజానాట్యమండలి అధ్యక్షులు ప్రవీణ్, బాబు, మహిళా సమైక్య అధ్యక్షురాలు హైమావతి,సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు నరసింహారెడ్డి,సదానంద్, సహదేవ రెడ్డి,వెంకటేష్, దుర్గయ్య, సీనియర్ జర్నలిస్టు డప్పు రామస్వామి,నరసయ్య ,వీరస్వామి, సామెల్, కీర్తి ,శ్రీనివాస్ ,చారి ,వెంకటాచారి, బాలరాజు , ఇమామ్,జార్జ్, బక్కరి మల్లేష్ కే శ్రీనివాస్ మహేందర్ కనకయ్య చంద్రకాంత్ అల్లాతో పాటు వందలాదిమంది కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ జాతాకు సిపిఎం మండల కార్యదర్శి కే లక్ష్మణ్ నేతృత్వంలో సిపిఎం మరియు సిఐటి నాయకులు స్వాగతం పలికి శాలువలతో సత్కరించడం జరిగింది.

# చేనేత రుణమాఫీకి హర్షం

- సహకార సంఘాల రుణాలు కూడా మాఫీ చేయాలి
- నేతన్న భరోసా హామీని అమలు చేయాలి
- ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం
- తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాషికంటి లక్ష్మీనరసయ్య



నెల్లికంటే సత్యం ఎమ్మెల్సీ



పాసికంటి లక్ష్మీనరసయ్య

**మోత్కూరు వెలుతురు నవంబర్ 20:** చేనేత కార్మికులకు రూ.1 లక్ష లోపు వ్యక్తిగత రుణాల మాఫీకి రూ. 33 కోట్లు విడుదలకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినందుకు ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాసికంటి లక్ష్మీనరసయ్య లు గురువారం ఒక ప్రకటనలో హర్షం ప్రకటించారు. రైతుల మాదిరిగా నేతన్నలకు రుణమాఫీ చేస్తామని గత సంవత్సరం సెప్టెంబర్ లో ముఖ్యమంత్రి ప్రకటించారని, దాన్ని ఆలస్యంగా నైనా అమలు చేసినందున చేనేత కార్మికులకు రుణ విముక్తి కలుగుతుందని తెలిపారు. రుణమాఫీ, ఇతర చేనేత సమస్యలపై తాము చేనేత జౌళి శాఖ కమిషనర్ శైలజ రామయ్యర్ కు, చేనేత మంత్రికి, ప్రభుత్వానికి వినతి పత్రాలు ఇటీవల అందజేశామని, సమస్యలపై చర్చించామని వారు వివరించారు. రాష్ట్రంలో చేనేత కార్మికుల వ్యక్తిగత రుణాలు రూ. 48 కోట్లు ఉన్నాయని, ప్రస్తుతం రూ. 33 కోట్లు మాత్రమే విడుదలకు ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చినందున, మిగతా నిధులను సైతం ప్రభుత్వం విడుదల చేసి నూరు శాతం రుణమాఫీ పూర్తి చేయాలని కోరారు. రాష్ట్రంలో లక్ష కుటుంబాలు చేనేత వృత్తిపై ఆధారపడి ఉన్నందున, వారి ఉపాధి కోసం 527 చేనేత సహకార సంఘాల అప్పులను కూడా మాఫీ చేసి, బ్యాంకుల ద్వారా క్యాష్ క్రెడిట్ రుణ సహాయం అందించాలని, మూతబడిన సంఘాలన్నింటినీ తెరిపించాలని వారు కోరారు. సహకార చట్టం ప్రకారం చేనేత సహకార సంఘాలకు 2013లో ఎన్నికల నిర్వహించారని, 2018 తో వాటి కాలపరిమితి ముగిసినా ఇప్పటివరకు ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించడం లేదని తెలిపారు. చేనేత సహకార సంఘాల సమాఖ్య "టెస్కో" కు సైతం పాలకవర్గం లేనందున చేనేతల సంక్షేమం పట్టించుకునేవారు లేకుండా పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. చేనేత సహకార సంఘాలకు, టెస్కోకు ఎన్నికలు నిర్వహించి నూతన పాలకవర్గాలను ఎన్నిక చేసి ప్రభుత్వం చేనేత రంగాన్ని ప్రోత్సహించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం "నేతన్నకు భరోసా" పథకంలో జియో టాగ్ మగ్గం వేసే చేనేత కార్మికుడికి ఏడాదికి రూ. 18,000, ఒక అనుబంధ కార్మికుడికి రూ. 6000 చొప్పున మంజూరు చేస్తామని ప్రకటించిందని, ఆ పథకాన్ని వెంటనే అమలు చేయాలని కోరారు. చేనేత సంఘాలపై భారం వేయకుండా టెస్కో ఉద్యోగుల జీతభత్యాలను ప్రభుత్వమే చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. నేతన్నలకు ఏడాది పొడవునా చేతినిండా పని కల్పించాలని, డిజైన్లు, రంగుల అద్దకం పై శిక్షణ శిబిరాలు నిర్వహించాలని, చేనేత వస్త్రాలు కొనుగోలు చేసే వారికి 30% డిస్కౌంట్ ఇవ్వాలని, గుంత మగ్గం స్థానంలో ఫ్రేమ్ మగ్గాలు, ఆధునిక పరికరాలు ఉచితంగా పంపిణీ చేయాలని, ఇందిరమ్మ పథకంలో చేనేత కార్మికులకు వర్క్ షెడ్లు మంజూరు చేయాలని ప్రభుత్వానికి వారు విజ్ఞప్తి చేశారు.

## పుణ్యలింగేశ్వరా స్వామి దర్శనంతో నా జీవితం ధన్యమైంది

- సుప్రసిద్ధ సినీనటుడు రాజేంద్రప్రసాద్






**చౌటుప్పల్ వెలుతురు నవంబర్ 20:** జీవితంలో తాను ఎన్నో ఆలయాలు సందర్శించినప్పటికీ శ్రీ పుణ్యలింగేశ్వరా స్వామి ఆలయ దర్శనంతో తన జీవితం ధన్యం చేసుకున్నానని సుప్రసిద్ధ సినీనటులు, నట కిరీటి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ స్పష్టం చేసారు. గురువారం నాడు ఆయన యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ లో వెలిసిన శ్రీ పుణ్యలింగేశ్వరా స్వామి ఆలయాన్ని, అమ్మా నాన్న అనాథుల పుణ్యక్షేత్రాన్ని దర్శించుకున్నారు. కార్తీక మాసం చివరి రోజైన గురువారం నాడు పుణ్యలింగేశ్వర స్వామి క్షేత్రంలో పంచ మహా యాగాల పూర్ణాహుతిని సమర్పించారు. ఆలయ వ్యవస్థాపకులు శ్రీ శంకర గురూజీతో పాటు రాజేంద్ర ప్రసాద్ చేతుల మీదుగా యాగాలను ముగించారు. అనంతరం ఆయన మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ, ఇప్పటివరకు తాను ఎన్నో సినిమాల్లో నటించానని, అయితే "ఆ నలుగురు" చిత్రం మాత్రమే తనకు ఎంతో తృప్తి ఇచ్చిందని, అలాగే ఒకే చోటా అన్ని లింగాలు ఉన్న శ్రీ పుణ్య లింగేశ్వరా స్వామి ఆలయ దర్శనం చేసుకోవడం అంతే తృప్తి ఇచ్చిందన్నారు. ఒకే చోటా మానవ సేవా, మాధవ సేవా ఈ పుణ్యక్షేత్రంలో జరగడం గొప్ప విషయమంటూ పుణ్యక్షేత్ర వ్యవస్థాపకులు శ్రీ శంకర గురూజీని ఆయన అభినందించారు.

## సూర్యాపేట జిల్లాకు కమ్యూనిస్టు యోధుడు, పీడిత ప్రజల నాయకుడు ధర్మ భిక్షం పేరు పెట్టాలి

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి లేఖ ద్వారా విజ్ఞప్తి చేసిన బిసి జేపసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్



**హైదరాబాద్ వెలుతురు నవంబర్ 20:** స్వాతంత్ర్య సమరయోధునిగా, తెలంగాణ సాయుధ పోరాట యోధునిగా,పీడిత ప్రజల పక్షాన తన జీవిత చరమాంకం వరకు కృషి చేసిన గొప్ప వ్యక్తి బొమ్మగాని ధర్మ బిక్షం అని ఆయన పేరును సూర్యపేట జిల్లాకు పెట్టాలని కోరుతూ గురువారం రోజున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి లేక ద్వారా విజ్ఞప్తి చేసినట్లు బీసీ జేఏసీ కన్వీనర్ జాజుల లింగం గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా జాజుల మాట్లాడుతూ ఆయనకు సూర్యాపేట జిల్లా తోటి విడదీయరాని అనుబంధం ఉందని కమ్యూనిస్టు నాయకునిగా సబండ వర్గాలు పీడిత ప్రజల హక్కుల కోసం ఎన్నో త్యాగాలు చేశారని ఆయన గౌరవార్థం సూర్యాపేట జిల్లాకు పేరు పెట్టాలన్నారు చదువు యొక్క ప్రాముఖ్యతను గుర్తించి హాస్టల్ ఏర్పాటు కోసం ఉద్యమించారని మూడుసార్లు ఎమ్మెల్యేగా రెండుసార్లు ఎంపీగా ఆయన సమాజానికి సేవలను గుర్తించి జిల్లాకు ఆయన పేరు పెట్టాలని కోరారు

## న్యాల్కల్ మండలంలో భద్రతా చర్యలు బలోపేతం

- సీసీ కెమెరాల ఏర్పాటు తప్పనిసరి...
- హద్నూర్ ఎస్ఐ డి. సుజిత్ సూచనలు





**జహీరాబాద్ వెలుతురు నవంబర్ 20:** సంగారెడ్డి జిల్లా న్యాల్కల్ మండలం హద్నూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నేరాల నివారణ, ప్రజా భద్రతను మెరుగుపరచే దిశగా పోలీసు శాఖ తగిన చర్యలు కొనసాగిస్తోంది. ఈ నేపథ్యంలో ప్రగతిశీల భద్రతా చర్యలలో భాగంగా సీసీ కెమెరాల ఏర్పాటు అత్యంత అవసరమని హద్నూర్ సబ్ ఇన్‌స్పెక్టర్ డి. సుజిత్ ప్రజలకు సూచించారు. న్యాల్కల్ మండలంలోని చిన్న, పెద్ద వ్యాపార సంస్థలు, బ్యాంకులు, పెట్రోల్ బంకులు, కిరాణా, బంగారు దుకాణాలు, విద్యాసంస్థలు, స్వచ్ఛంద సంస్థలు మాత్రమే కాకుండా సాధారణ గృహాలు, కాలనీలు, వీధుల వద్ద కూడా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఇవి నేరాలను అరికట్టడంలో కీలక పాత్ర పోషిస్తాయని ఎస్ఐ సుజిత్ వివరించారు. ఈ సందర్భంగా సీసీ కెమెరాల ప్రయోజనాలను తెలియజేస్తూ దొంగతనాలు, చోరీలు, దాడులు వంటి నేరాలు తగ్గుతాయి. నేరస్థులను గుర్తించేందుకు స్పష్టమైన వీడియో ఆధారాలు అందుతాయి. రోడ్లు, మార్కెట్లు, పబ్లిక్ ప్రదేశాల్లో భద్రత పెరుగుతుంది. ట్రాఫిక్ ఉల్లంఘనలు, ప్రమాదాలను గుర్తించడానికి కెమెరాలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. ఇళ్లు, షాపులు, కార్యాలయాల్లో పర్యవేక్షణ మరింత సులభమవుతుంది. పిల్లలు, వృద్ధులు, మహిళలు భద్రతగా ఉంటారు. స్కూళ్లు, కాలేజీలలో విద్యార్థుల రక్షణకు ఇవి పెద్ద సహాయంగా నిలుస్తాయన్నారు. సీసీ కెమెరాలు సమాజంలో నేర రహిత వాతావరణం ఏర్పడేందుకు "నిశ్శబ్ద పోలీస్"లుగా పనిచేస్తాయని ఎస్ఐ అన్నారు. ప్రజల సహకారంతో గ్రామాలు, కాలనీలు మరింత భద్రతతో కూడిన ప్రదేశాలుగా మారుతాయని పేర్కొన్నారు. "ఊరంతా సీసీటీవీ %-% నేరరహిత ఊరు", "ప్రతి ఇంటికి కెమెరా %-% ప్రతి వీధికి భద్రతా కవచం" నినాదాలతో ప్రతి పౌరుడు ముందుకు రావాలని, భద్రతా వ్యవస్థను మరింత బలపడేలా చేయాలని ఎస్ఐ డి. సుజిత్ పిలుపునిచ్చారు. హద్నూర్ పోలీసులు ప్రజల సహకారంతో నేరాల నిర్మూలనలో ముందడుగు వేస్తామని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

## నిరుపేదల ఆరోగ్యానికి భరోసాగా సిఎం సహాయనిది అండగా నిలుస్తుందని



**తిరమలగిరి వెలుతురు నవంబర్ 20:** ముఖ్యమంత్రి సహాయనిధి సీఎం రిలీఫ్ ఫండ్ అందజేత. తిరుమలగిరి మండలం తాటిపాముల గ్రామానికి చెందిన శ్యామల రాధ కి ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎం రిలీఫ్ ఫండ్) 25,000/- రూపాయల చెక్కుని గ్రామ కోల రమేష్ గౌడ్ చేతుల మీదగా అందజేసారు. ఈ సందర్భంగా రమేష్ గౌడ్ మాట్లాడుతూ తాటిపాముల గ్రామంలో పార్టీలతో సంబంధం లేకుండా ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందేలా గ్రామ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తామన్నారు. తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ ఏ ఆపద ఉన్న పరిష్కరించడమే ధ్యేయంగా పనిచేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పయ్యాముల మధు పలువురు గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## ఉద్యమకారులకు గౌరవం, హక్కులు కల్పించాలి

- బషీర్బాగ్ సమావేశంలో డిమాండ్...





**జహీరాబాద్ వెలుతురు నవంబర్ 20:** ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన ఉద్యమకారులను ప్రభుత్వం చిన్నచూపు చూడకూడదని, వారికి మేనిఫెస్టోలో హామీ చేసిన 250 గజాల స్థలం, పెన్షన్, విద్య,ఉపాధి, రాజకీయ రంగాల్లో ప్రాధాన్యత వెంటనే అమలు చేయాలని ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల సమావేశం ప్రభుత్వాన్ని కోరింది. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుడు, జాగో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పి. రాములు నేత ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశానికి రాష్ట్ర తొలి ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ డా. పిలమర్తి రవి హాజరయ్యారు. సమావేశంలో పాల్గొన్న ఉద్యమకారులు మాట్లాడుతూ...రాష్ట్రాన్ని సాధించడానికి తమ ప్రాణాల మీదకు తెచ్చుకున్న ఉద్యమకారులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలు కేవలం కాగితంపై నిమిత్తమాత్రంగా మిగలకూడదని, అవి వెంటనే అమలు కావాలని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా పి. రాములు నేత మాట్లాడుతూ...ప్రత్యేక తెలంగాణ కోసం పోరాడిన ఉద్యమకారులు బిచ్చగాళ్లు కాదు ఈ రాష్ట్ర యజమానులు. 250 గజాల స్థలం కాదు, ఎక్కడ మిగులు భూమి ఉన్నా అక్కడి నుంచే పట్టణాల్లో ఐదు ఎకరాల భూమి, నివాస స్థలం, స్వాతంత్ర సమరయోధుల మాదిరిగానే ప్రత్యేక పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. అంతేకాక, తెలంగాణ రాష్ట్రం మూడు ఉద్యమాలను చూసిందని గుర్తుచేస్తూ, దేశ స్వాతంత్రం అనంతరం పార్లమెంటులో 80 శాతం మంది స్వాతంత్ర సమరయోధులే సభ్యులుగా ఉన్నట్లు చెప్పారు. కానీ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడానికి పోరాడిన ప్రత్యేక తెలంగాణ ఉద్యమకారులు ఈరోజు రాష్ట్ర రాజకీయాల్లో 10 శాతం కూడా ప్రాతినిధ్యం పొందకపోవడం బాధాకరమని ఆక్షేపించారు. ఉస్మానియా విద్యార్థులు అత్యంత కీలక పాత్ర పోషించి ఈ రాష్ట్రాన్ని సాధించడంలో అస్సాం ఘన పరిషత్ లాగా రాజకీయాల్లో ప్రభావం చూపాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రాణాలను, ధనాన్ని, సమయాన్ని అంకితం చేసిన ఉద్యమకారుల సంక్షేమం కోసం ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేయాలని తీర్మానించారు. సమావేశానికి తెలంగాణ రాష్ట్ర నలుమూలల నుంచి విద్యార్థి ఉద్యమ నాయకులు, ప్రత్యేక తెలంగాణ ఉద్యమకారులు భారీగా హాజరయ్యారు.

## రంజోల్ జీహెచ్ఎమ్ పాఠశాల హెడ్‌మాస్టర్ నానుసింగ్ రాథోర్‌ను ఘనంగా సన్మానించిన పాఠశాల సిబ్బంది



**జహీరాబాద్ రంజోల్, నవంబర్ 20:** రంజోల్‌లోని జీఎచ్ఎమ్ గవర్నమెంట్ హైస్కూల్‌లో అభివృద్ధి, ఆవిష్కరణ కార్యక్రమాలందులో ప్రత్యేక గుర్తింపు సాధించిన హెడ్‌మాస్టర్ నానుసింగ్ రాథోర్‌ను పాఠశాల సిబ్బంది ఘనంగా సన్మానించారు. పాఠశాల ప్రగతికి ఆయన చేపట్టిన ఆధునిక మార్పులు, విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించే కార్యక్రమాలు, పాఠశాల వాతావరణాన్ని శుభ్రంగా, ఆరోగ్యకరంగా మార్చే చర్యలు విశేషంగా నిలిచాయి. పాఠశాల మౌలిక వసతుల అభివృద్ధి, డిజిటల్ క్లాస్‌రూమ్‌ల ఏర్పాటు, చదువులో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక శ్రద్ధ, పాఠశాల నిర్వహణలో పారదర్శకత వంటి అంశాలను ముందుకు తీసుకువెళ్తూ రాథోర్ పాఠశాల ప్రతిష్ఠను పెంచారనే అభిప్రాయాన్ని ఉపాధ్యాయులు వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిబ్బంది మాట్లాడుతూ, హెడ్‌మాస్టర్ రాథోర్ నాయకత్వం వల్ల పాఠశాలలో శ్రద్ధ, క్రమశిక్షణ, ప్రమాణాలు మరింత మెరుగయ్యాయి. ఆయన ముందుండి చేపడుతున్న విద్యా, వికాస కార్యక్రమాలకు మేమంతా సంపూర్ణ సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. సంస్థ పట్ల నిబద్ధతతో, విద్యార్థుల భవిష్యత్తు దృష్టిలో పెట్టుకుని మరిన్ని కార్యక్రమాలను అమలు చేయడానికి సిబ్బంది పూర్తి మద్దతు అందిస్తామని పేర్కొన్నారు.

## ఘనంగా బిఆర్ఎస్వీ అధ్యక్షుడు పి. రాకేష్ పుట్టినరోజు వేడుకలు

### కార్యాలయంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే మాణిక్‌రావు...





**జహీరాబాద్ వెలుతురు, నవంబర్ 20:** బిఆర్ఎస్వీ జహీరాబాద్ నియోజకవర్గ అధ్యక్షుడు పి. రాకేష్ జన్మదిన సందర్భంగా గురువారం ఎమ్మెల్యే కొనింటి మాణిక్ రావు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాకేష్‌తో కలిసి కేక్ కట్ చేశారు. రాకేష్‌కు ఆయురారోగ్యాలు, విజయాలు కలగాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. కార్యక్రమంలో మాట్లాడిన ఎమ్మెల్యే మాణిక్‌రావు రాకేష్ పార్టీ కార్యకర్తల మధ్య ఐక్యత, శక్తి పెంచడంలో కీలకపాత్ర పోషిస్తున్నారని తెలిపారు. పార్టీ బలపర్చడానికి యువ నాయకుల కృషి అవసరమని, అందరి సహకారంతో నియోజకవర్గ అభివృద్ధిని వేగవంతం చేస్తామని అన్నారు. ఈ వేడుకలో ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు బండి మోహన్, మాజీ పట్టణ అధ్యక్షుడు యాకూబ్, మాజీ సర్పంచ్ ఫోరమ్ అధ్యక్షుడు రవికిరణ్, మాజీ సర్పంచ్ మహిపాల్, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షుడు శివప్ప, పార్టీ నాయకులు ముర్తుజా, మధు, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## గుబ్బడి సంఘమేశ్వర స్వామిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ చైర్మన్ వై. నరోత్తం



**జహీరాబాద్ వెలుతురు నవంబర్ 20:** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం ఝరాసంఘం మండలంలోని కుప్పానగర్ గ్రామంలో వెలసిన గుబ్బడి సంఘమేశ్వర స్వామివారిని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ వై. నరోత్తం గురువారం భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న నరోత్తం స్వామివారి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రాంత ప్రజల శాంతి, సౌభాగ్యం, అభివృద్ధి కోసం మొక్కులు చెల్లించారు. దర్శన సమయంలో ఆలయ అర్చకులు నరోత్తంకు ప్రసాదం అందించి వేదమంత్రాలతో ఆశీర్వచనాలు అందించారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ పండరీనాథ్, మాజీ సర్పంచ్ శంకర్, బండమీది రాములు, బండమీది శ్రీనివాస్, వై. తరుణ్, బసంత్ పాటిల్, మాణిక్ పాటిల్, చెంగల్, జైపాల్, యాదగిరి, శివకుమార్, సిద్దేశ్వర్ స్వామి, పవన్ రాథోడ్, మేఘనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్న వారిని ఆదుకునే నాయకులు, కుత్బుల్లాపూర్ ప్రదాతకులు ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అర్హులైన ప్రతి ఒక్కరూ సీఎం సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలి

**- బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు**





**కుత్బుల్లాపూర్ వెలుతురు నవంబర్ 20:**
ఈరోజు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని జిహెచ్ఎంసి డివిజన్లు, నిజాంపేట్ కార్పొరేషన్, కొంపల్లి – దుండిగల్ మున్సిపాలిటీలకు చెందిన సుమారు 35 మంది లబ్ధిదారులకు బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ గారి ప్రత్యేక చొరవతో మంజూరైన సుమారు 11.50 లక్షల రూపాయల విలువగల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఆయా డివిజనులకు చెందిన ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, అధ్యక్షులు, నాయకుల చేతుల మీదుగా చింతల్ లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఆపదలో ఉన్న వారిని ఆదుకుంటూ అందరి ఆశీస్సులు అందుకుంటున్న నేత బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ గారని అన్నారు. అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థిక ఇబ్బందులు పడుతున్న అర్హులైన ప్రతి ఒక్కరూ ముఖ్యమంత్రి సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కెఎం.గౌరీష్, జగన్, మంత్రి సత్యనారాయణ, నిజాంపేట్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, మాజీ కార్పొరేటర్లు బాలాజీ నాయక్, గాజుల సుజాత, ప్యాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు విజయ విజయ్ రాంరెడ్డి, రుద్ర అశోక్, పుప్పాల భాస్కర్, పోలే శ్రీకాంత్, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, నవాబ్ భాయ్, శశిధర్, గుబ్బాల లక్ష్మీనారాయణ, తారా సింగ్, మధుకర్ రెడ్డి, నాగరాజు, బండ మహేందర్, మెట్ల శ్రీను, బజార్ రెడ్డి, చందు సుంకరి, శివ నాయక్, విజయ్, లక్ష్మణ్, శ్రీనివాస్ రాజు, తిరుపతి యాదవ్, నరేష్, మల్లేష్, అప్పారెడ్డి, రాజేష్, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

## జై ముదిరాజ్ ముదిరాజుల ఐక్యత వర్ధిల్లాలి



**వెలుతురు నారాయణఖేడ్ నవంబర్ 20 :**
సంగారెడ్డి జిల్లా :– నారాయణఖేడ్ పట్టణంలో ముదిరాజ్ మహాసభ 11 వార్షికోత్సవలు ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం నవంబర్ 21 రోజున నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో ముదిరాజ్ జండా ఆవిష్కరణ కార్యక్రమం చేపట్టాలని ఈరోజు నారాయణఖేడ్ పట్టణంలోని దుర్గాభవాని మాత ఆలయం దగ్గర పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలోరాష్ట్ర ముదిరాజ్ మహాసభ ఉపాధ్యక్షులు పి నారాయణ ,అడ్వకేట్ డి నారాయణ సంగారెడ్డి జిల్లా నాయకులు , గుండు వెంకట రాములు అడ్వకేట్ , అల్కారి సత్యనారాయణ రాష్ట్ర ముదిరాజ్ నాయకులు, శ్రీశైలం ముదిరాజ్,నేతి రామచందర్ ముదిరాజ్, బుగడాల రవి ముదిరాజ్, పుటాల విట్టల్ ముదిరాజ్ కౌన్సిలర్, చామకూరి పాండు ముదిరాజ్,నర్సింలు ముదిరాజ్ సీసీ కెమెరా, బృందావన్ నరసింహులు ముదిరాజ్, సంతోష్ ముదిరాజ్, పుర్ర సాయిలు ముదిరాజ్, మైకోటి కేశయ్య ముదిరాజ్, పుండ్లీక్ ముదిరాజ్ మచ్చేందర్ ముదిరాజ్, బాలు ముదిరాజ్, అంబదాస్ ముదిరాజ్,అశోక్ ముదిరాజ్, కృష్ణ ముదిరాజ్, తదితరులు ముదిరాజ్ నాయకులు పాల్గొన్నారు.

## పోలీసుల నిర్లక్ష్యం కుల దురహంకారమే రాజశేఖర్ హత్యకు కారణం

**- డాక్టర్ డిగ్గే బాబు**
**- మృతుడి భార్యకు ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్**




**వెలుతురు నారాయణఖేడ్ నవంబర్ 20 :**
సంగారెడ్డి జిల్లా :– దళిత యువకుడు ఎర్ర రాజశేఖర్ హత్య కేసులో పోలీసుల నిర్లక్ష్యమే ప్రాణాంతకమైందని ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ స్టేట్ కోఆర్డినేటర్ డాక్టర్ డిగ్గే బాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ... కులోన్మాదంతో వ్యవహరించిన కొందరు వ్యక్తులు రాజశేఖర్‌ను అర్ధరాత్రి కిడ్నాప్ చేసి క్రూరంగా హత్య చేసి సజీవదహనం చేయడం అత్యంత అమానుషమని పేర్కొన్నారు. నెలరోజుల క్రితమే ఈ కేసు పోలీసుల దృష్టిలో ఉన్నప్పటికీ మోయినాబాద్, షాద్‌నగర్ పోలీసులు బాధిత కుటుంబాన్ని బెదిరించడం, యువతి – యువకుల పెళ్లికి నిరాకరించడం దారుణమని అన్నారు. యువతి తండ్రి వెంకటేష్ స్వయంగా మృతుడి ఇంటికి వెళ్లి రాజశేఖర్‌ను బయటకు తీసుకెళ్లిన వెంటనే భార్య పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ విచారణలో నిర్లక్ష్యం చేయడం వల్లనే ఈ దారుణం జరిగిందని ఆరోపించారు. తమ్ముడు ప్రేమ వ్యవహారంలో అన్నను పోలీసులు వేధించడం, మరోవైపు యువతి తండ్రి హత్యకు పాల్పడడం రాష్ట్రంలో పెరుగుతున్న కుల దురహంకారానికి నిదర్శనమని తెలిపారు. రాష్ట్రంలో ఇప్పటి వరకూ 142 కుల.

## ఏమ్మెల్యే పాయల్ శంకర్ చొరవ తో మారనున్న గిరిజన గ్రామాల రూపు రేఖలు



**ఆదిలాబాద్ వెలుతురు నవంబర్ 20:**
గిరిజన గ్రామాలలో నిరుపేద గిరిజన కుటుంబాల పండగలు , పెళ్ళిళ్ళ కోసం షెడ్ లు మరియు గిరిజన భవన్ ల నిర్మాణానికి 13-09-2025 నాడు ఎంఎల్ఏ ప్రతిపాదనలు గిరిజన శాఖ మంత్రి వర్యులు ఆడలూరి లక్ష్మణ్ కుమార్ కి పంపారు . మొత్తం నియోజక వర్గం లోని 7 మండలాలలో 102 షెడ్లు మరియు 4 గిరిజన భవనాల కొరకై రూ . 5. 99 కోట్లు ప్రతిపాదించగా ఆ మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసినది . దీనితో గిరిజనులకు ఎంతో మేలు జరగనున్నది..



## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించిన ఇందిరమ్మ కమిటీ సభ్యులు

**- ఇందిరమ్మ ఇండ్లు త్వరగా పూర్తి చేయాలి**
**- ఇందిరమ్మ కమిటీ సభ్యులు చెరుకు నరసింహగౌడ్ బుట్టి కృష్ణ ముదిరాజ్ కంబాలపల్లి బుగ్గ రాములు మార బౌరమ్మ లక్ష్మణ్**

**మంచాల వెలుతురు నవంబర్ 20:**
మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసిన లబ్ధిదారుల ఇండ్ల నిర్మాణాలను స్లాబ్ వరకు వేసిన ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన ఇందిరమ్మ కమిటీ సభ్యులు కంబాల పల్లి బుగ్గరాములు చెరుకు నరసింహగౌడ్ బుట్టి కృష్ణ ముదిరాజ్ మారబౌరమ్మ లక్ష్మణ్ ఈసందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఇప్పటివరకు స్లాబ్ వరకు పూర్తిచేసిన ఇందిరమ్మ ఇండ్ల బిల్లులు వారం రోజుల్లో లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాలో జమ అవుతాయి అని అన్నారు ఇప్పటి వరకు మొదలు పెట్టిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఇండ్లు త్వరగా నిర్మాణం పనులు పూర్తి చేయాలి అన్నారు ఇప్పటి వరకు నిర్మాణం ప్రారంభించని ఇందిరమ్మ ఇండ్లు వెంటనే నిర్మాణాలు ప్రారంభించాలి అని అన్నారు ఇప్పటివరకు



మంజూరైన ఇండ్లు పూర్తి అయితే మరి కొంత మందికి ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అవుతాయన్నారు ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు కాంగ్రెస్ పార్టీ ఆరుట్ల గ్రామశాఖ అధ్యక్షుడు రావుల భాష కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు ముచ్చర్ల వెంకటేష్ యాదవ్ ఇబ్రహీంపట్నం నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెదిరే సికిందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు గుడిమల్ల చంద్రయ్య ముదిరాజ్ అంతటి రాజుగౌడ్ మాధగోని జంగయ్యగౌడ్ మారగోని మాసయ్యగౌడ్ సుంకరి ప్రవీణ్ గౌడ్ మెగావత్ లక్ష్మణ్ నాయక్ బీరు మల్లేష్ మంకు ప్రవీణ్ ఆరుట్ల గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు దాసరమోని అశోక్ ముదిరాజ్ రావులనాగరాజు ఎండి అష్రఫ్ దాసరమోని రాజు ముదిరాజ్ గొరిగే కృష్ణ ప్రజాగలం దామెర భూపాల్ తదితరులు పాల్గొన్నారు


ఇదీ కదా అచ్చమైన, స్వచ్ఛమైన మానవత్వం ఉన్న (మగాడి) మనిషి లక్షణం అంటే...




## మహాత్మ నగర్ లోని శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయ ప్రతిష్ట మహోత్సవాలు నేటి నుంచి....



**కరీంనగర్ వెలుతురు నవంబర్ 20:**
కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మహాత్మానగర్ లో (ఎల్ ఎం డి) నూతనంగా నిర్మించిన శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయ ప్రతిష్ట మహోత్సవ వేడుకలు శుక్రవారం నుండి ప్రారంభమవుతాయని దేవాలయ కమిటీ నిర్వాహకులు ఓ ప్రకటనలో తెలియజేశారు. నవంబర్ 21, 22 23 వ తేదీ ల్లో దేవాలయ ప్రతిష్టా మహోత్సవ వేడుకలు , పూజ కార్యక్రమాలు జరుగుతాయని పేర్కొన్నారు. దేవాలయ స్థాపనలో భాగంగా శ్రీ శ్రీ హరి హర పుత్ర ధర్మ శాస్తా (అయ్యప్పస్వామి), గణపతి, సుబ్రహ్మణ్య, నాగేంద్ర, పార్వతీదేవి, నవగ్రహ దేవత విగ్రహాల ప్రతిష్ట లతోపాటు శిఖరధ్వజ , మహాకుంభాభిషేక మహోత్సవ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించడానికి తగిన ఏర్పాటు చేసినట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు. శ్రీ శ్రీ శ్రీ జగద్గురు శంకరాచార్య హంపి విరూపాక్ష విద్యారణ్య పీఠాధిపతులు శ్రీ శ్రీ విద్యారణ్య భారతి స్వామి కరకమలములతో యంత్ర ప్రతిష్ట, ప్రాణ ప్రతిష్ట, మహా కుంభాభిషేక కార్యక్రమాలు జరుగుతాయని వివరించారు. ప్రతిష్టాపన మహోత్సవ వేడుకలకు హాజరయ్యే సమస్త భక్తులు, అయ్యప్ప స్వాములకు ఏలాంటి అసౌకర్యం , ఇబ్బందులు తలెత్తకుండా అన్ని రకాల చర్యలు, జాగ్రత్తలు చేపట్టినట్లు దేవాలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు. ప్రతిరోజు అన్నప్రసాద వితరణ ఉంటుందని చెప్పారు.






హిందూ బంధువులు, అయ్యప్ప భక్తులు ప్రతి ఒక్కరూ ఇట్టి దేవాలయ ప్రతిష్టాపన మహోత్సవ వేడుకల్లో పాల్గొని , శ్రీఅయ్యప్ప స్వామి కృపకు పాత్రులు కాగలరని ఆలయ నిర్వాహకులు కోరారు.

## జిల్లాస్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శన 2025-26 జిల్లా స్థాయి ఇన్స్పైర్ అవార్డుల ప్రదర్శన 2024-25 కార్యక్రమంలో పాల్గొన్న ఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి

**సంగారెడ్డి జిల్లా వెలుతురు నవంబర్ 20:**
నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలోని ఇ తక్షిల పాఠశాలలో ఈరోజు నారాయణఖేడ్ నియోజకవర్గ చరిత్రలోనే ఎప్పుడూ నిర్వహించనీ జిల్లాస్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శన 2025-26 జిల్లా స్థాయి ఇన్స్పైర్ అవార్డుల ప్రదర్శన 2024-25 ఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి గారి ప్రత్యేక చొరవతో జిల్లా విద్యాధికారుల సాహకారంతో ఖేడ్ లో జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ గత 2 రోజులుగా నిర్వహించిగా ఈరోజుతో చివరి






రోజు కాగా ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన గౌరవ నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అంజి రెడ్డి గ్రాడ్యువేషన్ ఎమ్మెల్సీ అనంతరం ఎమ్మెల్యే విద్యార్థులు ఏర్పాటు చేసిన వైజ్ఞానిక ప్రదర్శనను వీక్షించి విద్యార్థులతో మాట్లాడుతూ వారు ప్రదర్శించిన వైజ్ఞానిక ప్రదర్శన గురించి విద్యార్థులతో మాట్లాడుతూ వటి యొక్క ఉపయోగాలను విద్యార్థులతో ఎమ్మెల్యే గారు అడిగి తెలుసుకున్నారు అలాగే సైన్స్ ఫెయిర్ లో మంచి ప్రదర్శనను కనబర్చిన విద్యార్థులను అభినందించి బహుమతులను ప్రదానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో వారితోపాటు ఖేడ్ నియోజకవర్గనికి సంబంధించిన ఎంఈఓ ఎంఈఓ లు మరియు ఉపాధ్యాలు, విద్యార్థులు,ముక్య నాయకులు తదితరులు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## ఏఐసీసీ కార్యదర్శి జెట్టి కుసుమ్ కుమార్ కు శుభాకాంక్షలు వెల్లువ...

**- మర్యాదపూర్వకంగా కలిసిన కూకట్ పల్లి కాంగ్రెస్ నేతలు...**

**కూకట్ పల్లి నవంబర్ 20 వెలుతురు:**
అఖిల భారత కాంగ్రెస్ కమిటీ (ఏఐసీసీ) కార్యదర్శిగా, ఒడిశా రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జిగా నియమితులైన సీనియర్ నాయకుడు జెట్టి కుసుమ్ కుమార్‌ను కూకట్ పల్లి నియోజకవర్గ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి, గొట్టిముక్కల జశ్వంత్ రావు (జీజేఆర్) ఆధ్వర్యంలో నియోజకవర్గ కాంగ్రెస్ ముఖ్య నాయకులు గురువారం వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి



ఘనంగా శాలువాతో సత్కరించి పుష్పగుచ్చాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ పటిష్టత కోసం నిరంతరం కృషి చేస్తున్న జెట్టి కుసుమ్ కుమార్‌కు జాతీయ స్థాయి బాధ్యతలు దక్కడం పట్ల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఒడిశా రాష్ట్ర ఇన్‌చార్జిగా ఆయన తన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి, పార్టీకి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సంజీవరావు, మాజీ ఉపాధ్యక్షురాలు రేష్మ, నాయకులు రాజేష్ గౌడ్, మాకదూమ్, రామారావు, జాన్, బాబురావు, శ్రీధర్ చారి, గిరి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## సదరన్ ట్రావెల్స్ 55 సంవత్సరాలు నిండిన సందర్భంగా ప్రయాణికులకు స్పెషల్ ఆఫర హంగామా

**బషీర్ బాగ్ వెలుతురు 20 నవంబర్ :**
ప్రముఖ టూరిజం సంస్థ సదరన్ ట్రావెల్స్ దేశీయ, అంతర్జాతీయంగా 2,500 కస్టమైజ్డ్ గ్రూప్ ప్యాకేజీలను ప్రారంభించింది. ఈ మేరకు సంస్థ లక్డికపూల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ప్యాకేజీల వివరాలను ఎండి కృష్ణ మోహన ఆలపాటి వెల్లడించారు. అంతర్జాతీయంగా యూరప్, జపాన్ చెర్రీ బ్లోసమ్, ఆఫ్రికా, స్కాండినేవియా, ఆస్ట్రేలియా, దుబాయ్, కెనడా, ఫార్ ఈస్ట్ ఆసియా టూర్‌లకు ప్రత్యేక ప్యాకేజీలు ఉన్నట్లు తెలిపారు. అలాగే దేశీయంగా రాజస్థాన్, కేరళ, అండమాన్, చార్ ధామ్, హిమాచల్ ప్రదేశ్, కాశ్మీర్, నార్త్ ఈస్ట్, తమిళనాడు, మేఘాలయ, గుజరాత్ వంటి పర్యాటక కేంద్రాలకు కొత్త ప్యాకేజీలను అందుబాటులోకి తెచ్చారు. గత సంవత్సరం నిర్వహించిన “మహా ధమాకా లక్కీ డ్రా 2024” ఫలితాలను త్వరలో ప్రత్యేక కార్యక్రమంలో ప్రకటించి, విజేతలకు బహుమతులు అందజేయనున్నట్టు తెలిపారు. అదేవిధంగా “మహా ధమాకా లక్కీ డ్రా 2025” నవంబర్ 21 నుంచి ప్రారంభం కానుందని చెప్పారు. ఈ డ్రాలో పాల్గొనేవారికి కొత్త కారుతో పాటు 25కిపైగా అద్భుతమైన




గిఫ్టులు గెలుచుకునే అవకాశం ఉందని ఆయన వివరించారు. ఆన్లైన్ లో టూర్స్ , ప్యాకేజి పేరిట మోసాలు జరుగుతున్నాయని , అలాంటి వాటి పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## బుగ్గ రామలింగేశ్వరస్వామి జాతర ఉత్సవాల్లో మల్ రెడ్డి రంగారెడ్డి మంత్రి కావాలని ప్రత్యేకపూజలు చేసిన ఇందిరమ్మ కమిటీ సభ్యులు

- ఆరుట్ల ఇందిరమ్మ కమిటీ సభ్యులను సన్మానించిన దేవాలయ ఈవో శ్రీనివాస్ కమిటీ సభ్యులు



**మంచాల వెలుతురు నవంబర్ 20:**
మంచాల మండలం ఆరుట్ల బుగ్గరామలింగేశ్వర స్వామి జాతర ఉత్సవాలు గురువారం రోజున చివరి రోజు సందర్భంగా ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి తెలంగాణ రాష్ట్రమంత్రి కావాలని బుగ్గ రామలింగేశ్వర స్వామికి స్వామికి ప్రత్యేక పూజలు చేసిన ఆరుట్ల ఇందిరమ్మ కమిటీ సభ్యులు చెరుకు నరసింహగౌడ్ కంబాలపల్లి బుగ్గరాములు బుట్టి కృష్ణ ముదిరాజ్ మార లక్ష్మణ్ కోరే బాబు అనంతరం ఇందిరమ్మ కమిటీ సభ్యులను బుగ్గ రామలింగేశ్వరస్వామి దేవాలయ ఈవో శ్రీనివాస్ కమిటీ సభ్యులతో కలిసి ఘనంగా సన్మానించి బుగ్గ రామలింగేశ్వర స్వామి లడ్డు ప్రసాదం అందజేశారు ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు ఆనంగ ళ్ళయాదయ్య వెదిరె రమణారెడ్డి దాసరమోని రమేష్ ముదిరాజ్ మానిపాటి వెంకటేష్ ఎన్నుదుల సురేష్ త దితరులు పాల్గొన్నారు

## టీసీఏ అధ్యక్షుడిగా ఎన్నికైన బి.బి. పాటిల్‌కు శుభాకాంక్షలు తెలిపిన రమేష్ రెడ్డి



**జహీరాబాద్ వెలుతురు నవంబర్ 20:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ – 2 బీజేపీ టౌన్ ప్రెసిడెంట్, యువ నాయకుడు మరియు రైతు రమేష్ రెడ్డి బసంతపూర్, గురువారం హైదరాబాద్‌లో మాజీ ఎంపీ బి.బి. పాటిల్ ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఇటీవల తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ (TCA) కొత్త అధ్యక్షుడిగా ఎన్నికైన బి.బి. పాటిల్ కి ఆయన హృదయపూర్వక అభినందనలు తెలిపారు. తెలంగాణ క్రికెట్ అభివృద్ధికి పాటిల్ నాయకత్వం మరింత దిశానిర్దేశకంగా మారుతుందని, రాష్ట్ర క్రికెటర్లకు కొత్త అవకాశాలు లభిస్తాయని రమేష్ రెడ్డి నమ్మకం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఇద్దరూ రాష్ట్రంలో క్రీడా వసతుల అభివృద్ధి, గ్రామీణ ప్రాంతాల్లో క్రికెట్ ప్రతిభను వెలికితీయడం, యువతకు క్రీడా రంగంలో కొత్త అవకాశాలు కల్పించడం వంటి పలు అంశాలపై సానుకూలంగా చర్చించారు.

## దేవుడిని అడ్డంగా పెట్టుకుని సినిమాలు

- కనీస సామాజిక బాధ్యత లేని రాజమౌళి
- వారణాసి టైటిల్ వ్యాఖ్యలపై మండిపడ్డ మాధవీలత

**హైదరాబాద్,నవంబర్ 20( వెలుతురు) :**



దర్శకుడు రాజమౌళి దేవుణ్ణి అడ్డంగా పెట్టుకొని డబ్బులు సంపాదిస్తున్నారని బీజేపీ నాయకురాలు మాధవి లత పేర్కొన్నారు. తాజాగా వారణాసి టైటిల్ రిలీజ్ సందర్భంగా రాజమౌళి చేసిన కామెంట్లపై మాట్లాడుతూ... నమ్మకాన్ని వ్యాపారంగా వాడుకుంటున్నారని మండిపడ్డారు. హిందువులు తేరగా దొరుకుతున్నారా? రాముడికి ఒకే పెళ్లాం ఉంది అంటున్న రాజమౌళికి ఎంతమంది పెళ్లాలు ఉన్నారని ప్రశ్నించారు. కర్మ ఫలితం అనుభవించాడు కాబట్టే ఆంజనేయుడు లేడని అన్నాడు.. సినిమా చూసే మా వాళ్లకు బుద్ధి ఉండాలని హిందువులను ఉద్దేశించి అన్నారు. వందల కోట్లు సంపాదించిన నీవు.. బాహుబలి సినిమాకి పనిచేసిన వారికి ఏమైనా ఇచ్చావా? అని నిలదీశారు. రాజమౌళి భక్తిని తీసుకురాలేదు? దాన్ని వాడుకుంటున్నారన్నారు. భక్తే లేదు అనే వాడి దగ్గరికి మనం వెళ్తామా? నీవు ఏమి దైవ సేవ చేశావ్.. అయిన దేవుడు అన్ని కోట్లు ఇచ్చాడు కదా..? అని నిలదీశారు. నీకు ఎందుకు అంతా బాధ.. మనమే మన హిందూ ధర్మాన్ని కించ పరుస్తున్నామన్నారు మాధవి లత.. 'మా కష్టం మీద విష బిందువు వేస్తున్నారు.. దయచేసి మీరు ఇలాంటి కామెంట్స్ చేయకు.. వ్యక్తి గతం అయితే ఇంట్లో మాట్లాడుకోవాలి.. ఆయన మాట్లాడింది వ్యక్తిగతం కాదు.. సినిమా వాళ్లు ఈ అంశంపై స్పందించక పోవడం వాళ్ల సొంతం.. అక్కినేని నాగేశ్వరరావు ఎప్పుడు దైవ దూషణ చేయలేదు.. మన మతం మీద మనమే సినిమాలు తీస్తూ దూసిస్తే ఎలా? సినిమా చూసే వాళ్లు కూడా భక్తి లేదని అనుకుంటే ఆయన వ్యాపారం తుస్సు మంటుంది.. ఆయనకు సామాజిక బాధ్యత లేదు.. టికెట్ కొనుక్కుని సినిమా చూసే వాళ్ళను అవమానించారు.. మనసు గాయ పరిచారు.. అందరూ నాస్తికులు అయితే నీ సినిమా చూసేది ఎవరు? నా దేవుళ్ళను ఒవైసీ బ్రదర్స్ అవమానించారని నేను రాజకీయాల్లోకి వచ్చాను.. నా దేవుళ్ళ పైకి ఎవరు వచ్చిన ఊరుకోను.. నాకు పదవి వచ్చిన రాకున్నా ఇలానే ఉంటా.. రాజమౌళి మాటల ప్రభావం పడుతుంది.. ఆంజనేయ స్వామిని అన్నావు కాబట్టే ఇప్పుడు నీకు చుట్టుకుంటుంది.. షూటింగ్ లలో దేవుణ్ణి ఇంకా ఏమన్నావో..? రాజమౌళి తో సమాధానం భగవంతుడు ఇప్పిస్తారు.. దేవుడు ఉన్నాడు అని ఆయనతోనే చెప్పిస్తారు.. బస్తీ మే సవాల్ చూడండి.. ఆయన మీద జాలి కూడా పోయింది.. రాముడి మీద అసహ్యంగా మాట్లాడారు.. ఆయనకు క్షమాపణకు కూడా అర్హత లేదు.. తగిన గుణపాఠం చెప్పాలి..' అని రాజమౌళిపై ఫైర్ అయ్యారు.

## కెటిఆర్, గోరటిలపై ఎన్నికల కేసు కొట్టివేత

**హైదరాబాద్,నవంబర్ 20( వెలుతురు):**
బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ , ఎమ్మెల్సీ గోరెటి వెంకన్నల కు తెలంగాణ హైకోర్టులో ఊరట దొరికింది. సైఫాబాద్ పోలీస్ స్టేషన్లో వారిద్దరిపై నమోదైన కేసును హైకోర్టు కొట్టివేసింది. ఎన్నికల కోడ్ ఉల్లంఘించారని నమోదైన కేసులో ఊరట లభించింది. 2023 ఎన్నికల సమయంలో తెలంగాణ సచివాలయం ఎదురుగా ఉన్న అమరవీరుల జ్యోతి వద్ద ఇంటర్వ్యూలు చేశారని కేటీఆర్, ఎమ్మెల్సీ గోరెటి వెంకన్నపై సైఫాబాద్ పోలీసులు కేసు నమోదు చేశారు. కోడ్ ఉల్లంఘిస్తూ అనుమతి లేకుండా డ్రోన్ ఎగురవేశారనీ పోలీసులు కేసు పెట్టారు. ఎన్నికల కోడ్ అమలులో ఉండగా.. ప్రభుత్వ పథకాలపై గోరెటి వెంకన్నను కేటీఆర్ ఇంటర్వ్యూ చేశారని విచారణ సందర్భంగా పోలీసుల తరఫు న్యాయవాది ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. బీఆర్ఎస్ పార్టీకి లబ్ది చేకూర్చే విధంగా ఆ ఇంటర్వ్యూ ఉందని తెలిపారు. అయితే, రాజకీయ లబ్ది కోసమే కేసు నమోదు చేశారని కేటీఆర్ తరఫు న్యాయవాది ధర్మాసనానికి తెలిపారు. ఇరువైపులా వాదనలు విన్న హైకోర్టు.. కేటీఆర్, గోరెటి వెంకన్నపై నమోదైన ఎఫ్ఐఆర్‌ను కొట్టివేస్తూ తీర్పునిచ్చింది.

# ఉద్యమాల గడ్డ - ధాన్యపు రాశులకు అడ్డా మా నల్లగొండ

- ఎక్కువ వరి ధాన్యం నల్లగొండలో పండుతుంది
- నల్లగొండ బత్తాయి ఎంతో ప్రసిద్ధి చెందింది
- మా రైతుల కోసం అత్యాధునిక ధాన్యం గోదాము, బత్తాయి కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటు చేయాలి
- కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషికి మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి విజ్ఞప్తి











**నల్లగొండ వెలుతురు నవంబర్ 20:**
రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి..కేంద్ర ఆహార,వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి,రాష్ట్ర సివిల్ సప్లై శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తో కలిసి ఎఫ్.సి.ఐ డివిజనల్ ఆఫీస్,బఫర్ స్టోరేజ్ కాంప్లెక్స్ ను నల్లగొండ లో గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి కేంద్ర మంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ.. జిల్లా రైతాంగం ఎదుర్కొంటున్న కీలక సమస్యల పరిష్కారం కోసం తక్షణమే చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని అభ్యర్థించారు. ఈ పర్యటన సందర్భంగా జిల్లాను “వ్యవసాయ ఉత్పత్తుల కేంద్రంగా” (Agro Produce Hub) మార్చేందుకు గల ప్రాధాన్యతను మంత్రి వివరించారు. “తెలంగాణ రాష్ట్రం కొత్తగా ఏర్పడినప్పటికీ, వాతావరణం, భూమి అనుకూలంగా ఉండటంతో ప్రధానంగా వరి పంటను అత్యధికంగా పండిస్తోంది. గతేడాది యాసంగిలో దేశంలోనే అత్యధికంగా వరి పండించిన రాష్ట్రంగా తెలంగాణ నిలిచింది, రికార్డు స్థాయిలో 148 లక్షల మెట్రిక్ టన్నుల పంట పండింది.ఎఫ్.సి.ఐ.కి ధాన్యం సరఫరా చేయడంలో నల్గొండ జిల్లా ముఖ్యపాత్ర పోషిస్తోంది ఈ యాసంగి సీజన్‌లో తుఫాను వల్ల పంట దెబ్బతిన్నా, జిల్లా ఏకంగా 8.54 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పండించింది. నిరంతరం అకాల వర్షాలు,ఆధునిక గోదాములు లేకపోవడం వలన, ధాన్యం నాణ్యత తగ్గి, సకాలంలో ఎఫ్.సి.ఐ.కి పంపడం కష్టంగా మారింది. వాతావరణ సమస్యల నుండి రైతులను కాపాడటానికి, నల్గొండ జిల్లాకు ఒక ప్రత్యేకమైన, అత్యాధునిక గోదాం కేంద్రాన్ని మంజూరు చేయాలి. జిల్లాకు 1 లక్ష మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాములు అవసరం. శాస్త్రీయ పద్ధతిలో ఎక్కువ ధాన్యాన్ని నిల్వ చేసే పెద్ద స్టీల్ సైలోస్ , గ్రెయిన్ డ్రైయర్స్ మరియు ఆటోమేటిక్ సిస్టమ్స్‌ను ఏర్పాటు చేయాలి. గోదాముల నిర్మాణానికి జిల్లా కేంద్రానికి 13 కిలోమీటర్ల దూరంలో ఉన్న తిప్పర్తి మండలంలో కావాల్సినంత స్థలం అందుబాటులో ఉంది. నల్గొండలో బాయిల్డ్ రైస్ ఎక్కువగా తయారు చేస్తారు కాబట్టి, ఇక్కడి మిల్లర్లకు రా రైస్ లేదా పార్ బాయిల్డ్ రైస్ ఏదైనా ఎఫ్.సి.ఐ.కి ఇచ్చే అవకాశం కల్పించాలి.” అని మంత్రి పేర్కొన్నారు.


### నల్గొండ బత్తాయి కి జాతీయ గుర్తింపు:

నల్గొండ జిల్లాలో బత్తాయి పంట కూడా అత్యధికంగా పండుతున్నదని,సుమారు 4.50 లక్షల టన్నుల తీపి బత్తాయి (స్వీట్ ఆరెంజెస్) పంట దిగుబడి వస్తుందని, బత్తాయి రైతులకు మద్దతుగా వారు ఎదుర్కొంటున్న సమస్యలు మంత్రి కోమటి రెడ్డి కేంద్రం మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. “నల్గొండ బత్తాయి రకాన్ని తక్షణమే భారత ప్రభుత్వ “ఒక జిల్లా ఒక ఉత్పత్తి” (ODOP) పథకంలో చేర్చాలి. దీనివల్ల అధికారిక బ్రాండింగ్, మార్కెటింగ్, మార్కెట్ అనుసంధానం,మంచి రేటు లాంటి అవకాశాలు లభిస్తాయి. బత్తాయి నిల్వ సమస్యలను అధిగమించడానికి, అత్యవసరంగా 2500 మెట్రిక్ టన్నుల (MT) సామర్థ్యం గల కోల్డ్ స్టోరేజ్‌ను నల్గొండకు మంజూరు చేయాలి.” అని అన్నారు. రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని, ఈ ముఖ్యమైన గోదాములు మరియు కోల్డ్ స్టోరేజ్ ప్రాజెక్టులను త్వరగా మంజూరు చేయాలని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని,మంత్రిని కోరారు. ఈ కొత్త సౌకర్యాలు వస్తే, రైతులు సంతోషంగా ఉంటారని, ఆహార ధాన్యాలు పాడవకుండా ఉంటాయని, దేశానికి ధాన్యం సరఫరా నిరంతరం జరుగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. నల్గొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి,ఎమ్మెల్సీ శంకర్ నాయక్,భారత ఆహార సంస్థ ఈ డి వనిత శర్మ,జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, భారత ఆహార సంస్థ జిల్లా మేనేజర్ రాజు, ఎఫ్సిఐ అధికారులు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## హిందూసమాజాన్ని వేదనకు గురి చేసిన రాజమౌళి

- క్షమాపణలు చెప్పకుంటే సినిమాలు ఆపేస్తాం
- విశ్వహిందూ పరిషత్ క్షేత్ర కార్యదర్శి తనికెళ్ల సత్య రవికుమార్

**హైదరాబాద్,నవంబర్ 20( వెలుతురు):**
హనుమంతుడుపై టాలీవుడ్ సినీ దర్శకుడు ఎస్ఎస్ రాజమౌళి చేసిన వ్యాఖ్యలపై క్షమాపణలు చెప్పకపోతే.. కచ్చితంగా ఆయన సినిమాలు ఆపేస్తాం అంటూ విశ్వహిందూ పరిషత్ హెచ్చరించింది. తండ్రి మనోభావాలను సైతం కించపరుస్తూ మాట్లాడారని విశ్వహిందూ పరిషత్ తెలుగు రాష్ట్రాల క్షేత్ర కార్యదర్శి తనికెళ్ల సత్య రవికుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రాముడు, కృష్ణుడు, హనుమంతుడు దేవుళ్లుగా కనిపించలేదా? అని ప్రశ్నించారు. హిందూ సమాజం చూస్తూ ఊరుకోదని దర్శకుడు రాజమౌళిని రవికుమార్ హెచ్చరించారు. రాజమౌళి వ్యాఖ్యలు హిందూ సమాజాన్ని తీవ్ర వేదనకు గురిచేశాయని పేర్కొన్నారు. 'ప్రముఖ దర్శకుడు రాజమౌళి గారు హిందూ సమాజం ముందు గల్లీ స్థాయి వ్యక్తిగా దిగజారిపోయారు. హనుమంతుడికి, మీ క్లిప్స్ రిలీజ్ అవకపోవడానికి సంబంధం ఏంటి?. కృష్ణుడు నీ దృష్టిలో జగద్గురువు కాదు. రాముడు, కృష్ణుడి, హనుమంతుడిపై మీరు చేసిన విమర్శలను విశ్వహిందూపరిషత్ ఖండిస్తుంది. మీ వ్యాఖ్యలను ధర్మ ద్రోహంగా భావిస్తాం. అంజనేయ స్వామిని నిందించడం మీకు ఫ్యాషన్‌గా మారింది. మదం, గర్వంతో మాట్లాడిన ప్రేలాపనలుగా భావిస్తాం.మీ తండ్రిని కూడా బాధించేలా మాట్లాడావు. మీ ప్రచారాలకు, మీ క్లిప్స్ కి హనుమంతుడికి సంబంధం ఏమిటి. కాసుల గర్వంతో మాట్లాడితే విశ్వహిందూ పరిషత్ క్షమించదు. బేషరతుగా హిందూ సమాజానికి క్షమాపణలు చెప్పు. దైవాన్ని అపహాస్యం చేసేలా మీ సినిమాల్లో ఉంటే.. విశ్వహిందూ పరిషత్ ఆ సినిమాలు ఆపేస్తుంది' అని సత్య రవికుమార్ వార్నింగ్ ఇచ్చారు.



# దేవుళ్ల పేరుతో సినిమాలు తీస్తావ్

- నమ్మకం లేదంటావా రాజమౌళి
- మండిపడ్డ ఎమ్మెల్యే రాజాసింగ్

**హైదరాబాద్,నవంబర్ 20( వెలుతురు):**
రాజమౌళి ప్రతి సినిమాను హిందూ సమాజం బహిష్కరించాలని ఎమ్మెల్యే రాజాసింగ్ పిలుపునిచ్చారు. ఇటీవల ఓ ఈవెంట్‌లో భాగంగా రాజమౌళి చేసిన వ్యాఖ్యలపై తాజాగా రాజాసింగ్ స్పందించారు. ప్రస్తుతం డైరెక్టర్ రాజమౌళికి సంబంధించిన ఓ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారుతోందన్నారు.. తన అమ్మానాన్నలకు హనుమంతుడిపై విశ్వాసం ఉంది కానీ.. తనకు లేదని రాజమౌళి అన్న మాటలను రాజాసింగ్ గుర్తు చేశారు. నీకు విశ్వాసం లేదు కానీ.. అదే ధర్మం, దేవుళ్లపై సినిమాలు చేసి.. రూ. కోట్లల్లో సంపాధించుకున్నావు కదా..? అని ప్రశ్నించారు. అసలు నీ ప్లాన్ ఏంది..? ఇప్పుడు వారణాసి పేరుతో మహేష్‌బాబును పెట్టి మరో సినిమా తీస్తున్నావ్.. ఈ మూవీ ప్రమోషన్‌లో భాగంగా ఈ వ్యాఖ్యలు చేశావా? అని నిలదీశారు. లేదా నువ్వు నిజంగానే నాస్తికుడివా..? ఓ సారి డిక్లెర్ చేయ్యాలని డిమాండ్ చేశారు. అసలు నీ తప్పేం లేదు.. అసలు తప్పు హిందులదే అన్నారు. నీలాంటి నీశ్చపు డైరెక్టర్లను హిందువులు కనుగొనలేక పోతున్నారన్నారు. ధర్మం పట్ల, హిందూ దేవుళ్ల పట్ల నమ్మకం లేని రాజమౌళి సినిమాలు హిందువులు ఎందుకు చూడాలని రాజాసింగ్ నిలదీశారు. 'బాహుబలి సినిమా తీశావు.. ప్రభాస్‌తో శివలింగాన్ని ఎత్తించావు.. కోట్ల రూపాయలు సంపాధించుకున్నావు.. మళ్లీ మా హిందు దేవుళ్లపై నమ్మకం లేదని చెబుతున్నావు. రాజమౌళికి ఇది కొత్తేం కాదు.. భగవాన్ శ్రీకృష్ణుడికి చెందిన 16 వేల మంది దాసులను, లవర్స్ అంటూ హేళన చేశాడు. నాకు రాముడిపైన ఇష్టం లేదు.. రాముడి స్టోరీ బోరింగ్ స్టోరీ అని గతంలో ట్వీట్ చేశాడు. ఇప్పుడు హనుమంతుడిపైన కామెంట్స్ చేశాడు.. హిందువులకు ఓ సూచన.. ఇలాంటి డైరెక్టర్లపై కంప్లేంట్ ఇవ్వండి. ఇలాంటి వ్యక్తులను జైల్లో వేస్తేనే హిందూ దేవుళ్లపై కామెంట్స్ చేస్తే ఏం జరుగుతుందో తెలుస్తుంది. ఇలాంటి పనికిరాని డైరెక్టర్ సినిమాలు చూడొద్దు.. మనం ఇలాంటి వ్యక్తులు తీసిన సినిమాలు చూస్తాం.. వాళ్లు వందలు వేల రూపాయలు సంపాధించుకుంటారు. ఇలా నాస్తికత్వం పేరుతో మన దేవుళ్లపై కామెంట్స్ చేస్తారు.. అందుకే ఈ డైరెక్టర్ సినిమాలు బ్యాన్ చేద్దాం..' అని రాజాసింగ్ వ్యాఖ్యానించారు.



## పుట్టపర్తిలో గడ్కరీ దంపతుల పూజలు


**పుట్టపర్తి,నవంబర్ 20( వెలుతురు):**
సత్యసాయి శతజయంతి ఉత్సవాల్లో భాగంగా పుట్టపర్తిలోని సాయికుల్వంత హాల్లో జరిగిన కార్యక్రమంలో కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ దంపతులు పాల్గొన్నారు. సాయి బోధనలు తనపై చూపిన ప్రభావాన్ని, అనుభూతులను గుర్తు చేసుకున్నారు. అంతకుముందు శ్రీ సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్‌జే రత్నాకర్ ఆయనకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గడ్కరీ మాట్లాడుతూ.. తాను ఎవరికీ బోధించడానికి రాలేదని, ఇక్కడి భక్తి, విలువలు, సేవా భావాన్ని చూసి.. ఎక్కువ పని చేసేందుకు ప్రేరణ పొందడానికే వచ్చానని చెప్పారు. జీవితంలో శాంతి ఎంతో ముఖ్యమని, అది ఉంటే సమస్యలను సులువుగా పరిష్కరించవచ్చని చెప్పారు.

## కేంద్రమంత్రితో ఎంపి భేటీ

**కర్నూలు,నవంబర్ 20( వెలుతురు):**
కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ఫుడ్ అండ్ ప్రజా పంపిణీ శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషిని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు మర్యాద పూర్వకంగా కలిశారు. ఢిల్లీలో నిర్వహించిన పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సమావేశంలో ఎంపీ నాగరాజు పాల్గొన్నారు. అనంతరం మంత్రి కార్యాలయం ల ఆయనతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ నాగరాజు జిల్లాలోని ఆహార శాఖ కు సంబంధించిన పలు అంశాల పై కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి తో చర్చించారు.

## బాలకృష్ణకు మరో అరుదైన గౌరవం

- గోవా ఫిల్మ్ ఫెస్టివల్‌లో ఘనంగా సన్మానం



**అమరావతి,నవంబర్ 20( వెలుతురు):**
నటుడు నందమూరి బాలకృష్ణకు మరో అరుదైన గౌరవం దక్కింది. గోవా వేదికగా గురువారం వైభవంగా ప్రారంభమైన 'ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ ఇండియా'వేడుకలో బాలయ్యను సన్మానించారు. నటుడిగా 50 ఏళ్లు పూర్తయిన సందర్భంగా బాలకృష్ణకు ఈ గౌరవం దక్కింది. గోవా గవర్నర్ అశోక్ గజపతిరాజు, కేంద్ర సమాచార ప్రసారశాఖ సహాయ మంత్రి ఎల్.మురుగన్, గోవా సీఎం ప్రమోద్ సావంత్ బాలకృష్ణను శాలువాతో సత్కరించారు. 50 ఏళ్ల నట ప్రస్థానాన్ని పూర్తి చేసుకున్న రజనీకాంత్‌ను కూడా ముగింపు వేడుకలో సన్మానించనున్నారు. ఈ నెల 28 వరకూ ఈ వేడుక కొనసాగనుంది.

# భార్యాపిల్లల హత్య కేసు

**- నిందితుడికి ఉరిశిక్ష ఖరారు**

**- వికారాబాద్ జిల్లా కోర్టు సంచలన తీర్పు**

**వికారాబాద్,నవంబర్ 20( వెలుతురు):**
భార్య, పిల్లల్ని దారుణంగా హత్య చేసిన కేసులో వికారాబాద్ జిల్లా కోర్టు సంచలన తీర్పు వెలువరించింది. నిందితుడికి ఉరిశిక్ష ఖరారు చేసింది. వికారాబాద్ జిల్లాలో 2019లో ప్రవీణ్ అనే వ్యక్తి తన భార్య, ఇద్దరు పిల్లల్ని చంపేశాడు. అనంతరం ఆత్మహత్యగా చిత్రీకరించాడు. అయితే, ఈ కేసులో నిందితుడిపై నేరం రుజువు కావడంతో జిల్లా కోర్టు అతడికి ఉరిశిక్ష విధించింది. ఈ మేరకు కేసును విచారించిన వికారాబాద్ జిల్లా కోర్టు సంచలన తీర్పు ఇచ్చింది. భార్య, పిల్లలను చంపిన కేసులో నిందితుడికి కోర్టు ఉరి శిక్ష ఖరారు చేసింది. 2019లో భార్య, ఇద్దరు పిల్లలను ప్రవీణ్ అనే వ్యక్తి చంపాడు. భార్య, పిల్లల హత్యను ఆత్మహత్యగా చిత్రీకరించాడు. ప్రవీణెళి భార్య, పిల్లలను చంపాడని రుజువు కావడంతో కోర్టు ఉరిశిక్ష విధించింది. పోలీసుల సమాచారం ప్రకారం.. ప్రవీణ్ కుమార్(32) వృత్తిరీత్యా ప్రయివేటు ఉద్యోగి. వికారాబాద్‌లో భార్యాపిల్లలతో కలిసి నివాసం ఉండేవాడు. భార్య చాందినీకి వివాహేతర సంబంధం ఉందన్న అనుమానంతో ఆమెను ఇనుపరాడ్‌తో కొట్టి చంపాడు. ఐదేండ్ల కుమార్తె ఇన్షిల్‌ను, తొమ్మిదేళ్ల కుమారుడు అయాన్ కూడా హతమార్చాడు. అయితే చాందిని ప్రవీణ్‌కు రెండో భార్య. కాగా కుమారుడు అయాన్ చాందినికి మొదటి భర్త సంతానం. ఇన్షిల్ మాత్రం ప్రవీణ్ కూతురే. ఇక భార్య చాందిని మొబైల్‌లో సందేశాలు చూసి ప్రవీణ్ తీవ్ర ఆగ్రహావేశాలకు లోనయ్యాడు. తరుచూ మద్యం సేవించి భార్యతో గొడవపడేవాడని దర్యాప్తులో బయటపడింది. ఈ క్రమంలోనే భార్యాపిల్లలను హత్య చేసినట్లు పోలీసులు నిర్ధారించారు. అయితే వారిని హత్య చేసిన అనంతరం తాను కూడా ఆత్మహత్య చేసుకోవాలని నిర్ణయించుకున్నప్పటికీ పోలీసుల ఎదుట లొంగిపోయాడు. అనంతరం అతన్ని రిమాండ్‌కు తరలించారు. నేరం తీవ్రత, ఆధారాలను పరిశీలించిన వికారాబాద్ కోర్టు ఉరిశిక్ష విధిస్తూ తీర్పునిచ్చింది

# ఆయుధ వ్యాపారీ సంజయ్ భండారీ కేసు

**- కాంగ్రెస్ రాబర్ట్ వాద్రాపై ఇడి ఛార్జిషీట్**








**న్యూఢిల్లీ,నవంబర్ 20( వెలుతురు):**
కాంగ్రెస్ ఎంపీ ప్రియాంకా గాంధీ భర్త, వ్యాపారవేత్త రాబర్ట్ వాద్రాపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఛార్జిషీట్ దాఖలు చేసింది. బ్రిటన్‌కు చెందిన ఆయుధ వ్యాపారి సంజయ్ భండారీ కేసుతో ముడిపడిన మనీలాండరింగ్ కేసులో ఈ అభియోగ పత్రాన్ని ప్రత్యేక కోర్టులో సమర్పించింది. రాబర్ట్ వాద్రాపై ఇది రెండో మనీలాండరింగ్ ఛార్జిషీట్. ఈ ఏడాది జులైలో షికోపుర్ భూముల వ్యవహారంలో ఈడీ ఆయనపై ఓ అభియోగ పత్రాన్ని దాఖలు చేసిన విషయం తెలిసిందే. దిల్లీలోని ఆయుధ వ్యాపారి సంజయ్ భండారీ ప్రాంగణంపై 2016లో ఆదాయపు పన్ను శాఖ అధికారులు దాడులు నిర్వహించారు. డిజిటల్ డేటా, ఇతర డాక్యుమెంట్లను స్వాధీనం చేసుకున్నారు. ఇందులో రాబర్ట్ వాద్రా పేరు వెలుగుచూసిందని, లండన్‌లోని ఓ స్థిరాస్తితో వాద్రాకు సంబంధం ఉందనే ఆరోపణలు వచ్చాయి. ఈ క్రమంలోనే 2017 ఫిబ్రవరిలో ఈడీ 'నగదు అక్రమ చలామణి చట్టం' కింద భండారీ తదితరులపై కేసు నమోదు చేసింది. లండన్‌లోని స్థిరాస్తికి సంబంధించి భండారీతో వాద్రా సంబంధాలపై ఈడీ దర్యాప్తు చేస్తోంది. ఇందులో భాగంగా గతంలో వాద్రాను విచారించింది. ఆయన ఈ ఆరోపణలను ఖండిస్తూ వస్తున్నారు. ఇదిలా ఉండగా.. 2016లో ఐటీ దాడులు జరిగిన వెంటనే సంజయ్ భండారీ లండన్‌కు పారిపోయాడు. అతడి అప్పగింత అభ్యర్థనను బ్రిటన్ కోర్టు తిరస్కరించింది. దిల్లీ కోర్టు జులైలో అతడిని పరారీలో ఉన్న ఆర్థిక నేరస్థుడిగా ప్రకటించింది.

# అమెరికా అభివృద్ధిలో వలసదారుల పాత్ర ఎనలేనిది

**- టెక్ రంగంలో వారి పాత్ర అద్భుతం: సుందర్ పిచాయ్**



**న్యూఢిల్లీ,నవంబర్ 20( వెలుతురు):**
అమెరికాలో సృజనాత్మకతకు వలసదారులు చోదకశక్తిగా ఉన్నారని ఆల్ఫబెట్ (గూగుల్ మాతృసంస్థ) సీఈఓ సుందర్ పిచాయ్ ప్రశంసించారు. టెక్ రంగంలో వలసదారుల పాత్ర అద్భుతమని వ్యాఖ్యానించారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మద్దతుదారులు హెచ్-1బీ వీసా విధానం రద్దుకు పట్టుబడుతున్న నేపథ్యంలో ఆల్ఫబెట్ సీఈఓ ఈ వ్యాఖ్యలు చేశారు. అమెరికా టెక్ రంగంలో వలసదారుల పాత్రపై ఆల్ఫబెట్ సీఈఓ సుందర్ పిచాయ్ బీబీసీ వార్తాసంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో పలు కీలక వ్యాఖ్యలు చేశారు. 'టెక్ రంగం అభివృద్ధి చెందిన తీరును మీరు ఓసారి గమనించండి..ఇందులో వలసదారుల పాత్ర చాలా గొప్పది' అని ఆయన అన్నారు. హెచ్-1బీ వీసాలో లోపాలను సరిదిద్దేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని అన్నారు. ప్రతిభావంతులను అమెరికాకు తీసుకొచ్చే విధంగా మార్పులు ఉంటాయని తాను భావిస్తున్నట్టు తెలిపారు. పైచదువుల కోసం అమెరికాకు వెళ్లిన సుందర్ పిచాయ్.. హెచ్-1బీ వీసాతోనే తన కెరీర్‌ను ప్రారంభించారు. ఆర్థిక, సాంకేతిక రంగాల్లో అభివృద్ధికి వలసలు అవసరమని కూడా గతంలో ఓసారి స్పష్టం చేశారు. ఇక టెక్ రంగ వ్యాపారవేత్తలకు రాజకీయ ప్రాముఖ్యత పెరుగుతుండటంపై ఎదురైన ప్రశ్నలకు కూడా సీఈఓ సుందర్ పిచాయ్ స్పందించారు. ట్రంప్ ప్రమాణస్వీకారంలో పలువురు టెక్ రంగ నిపుణులు పాల్గొనడంపై మాట్లాడారు. 'ఏఐ సాంకేతికత ఎంతో అద్భుతమైనది. ఇది ఆర్థికాభివృద్ధికి దోహదపడుతుంది. జాతీయ భద్రతా కారణాల దృష్ట్యా కూడా ఏఐకి ఎంతో ప్రాధాన్యం ఉంది. సమాజానికి ఏఐతో ప్రయోజనాలు కలిగేలా ప్రభుత్వంతో కలిసి పనిచేయాలి. సాంకేతికత దుర్వినియోగమయ్యే ముప్పుపై ప్రభుత్వంతో కలిసి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆలోచించాలని ఆయన అన్నారు.

# కల్తీ లడ్డూ వ్యవహారంలో సిట్ విచారణ

**- వైవిని ఏడు గంటలపాటు విచారించిన అధికారులు**

**హైదరాబాద్,నవంబర్ 20( వెలుతురు):**
తిరుమల శ్రీవారు లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి వ్యవహారంలో టీటీడీ మాజీ చైర్మన్, వైసీపీ ఎంపీ వైవీ సుబ్బారెడ్డి సిట్ విచారణ పూర్తయింది. గురువారం నాడు హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని ఆయన నివాసంలో సిట్ అధికారులు దాదాపు ఏడు గంటలపాటు విచారించారు. కల్తీ నెయ్యి విషయంలో భిన్న కోణాల్లో వైవీ సుబ్బారెడ్డిని విచారించారు. సుబ్బారెడ్డి పీఏ అప్పన్న స్టేట్‌మెంట్‌తోపాటు టీటీడీ బోర్డ్ చైర్మన్ హోదాలో టెండర్ల నిబంధనల సడలింపుపైనా ప్రశ్నలు సంధించారు. ఈ విచారణ అనంతరం స్టేట్‌మెంట్‌ను సిట్ అధికారులు రికార్డు చేశారు. మరోసారి అవసరమైతే విచారిస్తామని వైవీ సుబ్బారెడ్డికి సిట్ అధికారులు చెప్పినట్లు తెలుస్తోంది. గురువారం ఉదయం హైదరాబాద్‌లోని వైవీ సుబ్బారెడ్డి నివాసానికి సిట్ అధికారుల బృందం చేరుకుని.. విచారణ చేపట్టింది. మధ్యాహ్నం భోజన విరామానికి ఆయనకు గంట సమయం ఇచ్చింది. అనంతరం మళ్లీ ఈ విచారణను కొనసాగించింది. దాదాపు 7 గంటలకు పైగా సుబ్బారెడ్డిని సిట్ అధికారులు విచారించారు. ఈ సందర్భంగా గతంలో వైవీ సుబ్బారెడ్డి పీఏ చిన్న అప్పన్న, టీటీడీ మాజీ ఈవో ఏవీ ధర్మారెడ్డితోపాటు పలువురు ఉన్నతాధికారులను విచారణలో భాగంగా వెల్లడించిన డాక్యుమెంట్లు, స్టేట్‌మెంట్ల ఆధారంగా ఈ విచారణను సిట్ అధికారులు చేపట్టారు. కాగా, సిట్ ప్రశ్నలతో సుబ్బారెడ్డి ఉక్కిరిబిక్కిరైనట్లు తెలుస్తోంది.

# క్రికెటర్ స్మృతి మందాన పెళ్లి

**- బాలీవుడ్ సింగర్ పలాశ్ ముచ్చల్‌తో ఏడడుగులు**
**- 23న పెళ్లి అంటూ కొత్త జంటకు శుభాకాంక్షలు చెప్పిన ప్రధాని**







**న్యూఢిల్లీ,నవంబర్20( వెలుతురు):**
మహిళలవరల్డ్ కప్ విజేత స్మృతి మంధాన పెళ్లి తేదీ వచ్చేసింది. ప్రపంచకప్ టోర్నీ ముగిసినప్పటి నుంచి మంధాన వివాహంపై వస్తున్న కథనాలకు ఎట్టకేలకు వెడ్డింగ్ కార్డ్‌తో ఎండ్ కార్డ్ పడింది. బాలీవుడ్ సింగర్ పలాశ్ ముచ్చల్‌తో ఈ ముద్దుగుమ్మ ఏడడుగులు నడువనుందనే వార్తలు వినిపించాయి. నవంబర్ 23 ఆదివారం ఈ స్టార్ జంట మూడుముళ్ల బంధంలోకి అడుగుపెట్టనుంది. ఈ విషయాన్ని ఏకంగా ప్రధాని నరేంద్ర మోడీ ధ్రువీకరించడం విశేషం. కాబోయే దంపతులకు శుభాకాంక్షలు తెలిపిన మోడీ.. పెళ్లి తేదీని బహిర్గతం చేశారు. భారత మహిళల జట్టు వైస్ కెప్టెన్ స్మృతి మంధాన ఈమధ్య నెట్టింట తెగ వైరలైంది. వరల్డ్ కప్‌లో తన ఆటతో పాటు ఆమె పెళ్లి పత్రిక కూడా సోషల్ మీడియాలో తెగ తిరిగింది. నవంబర్ 20వ తేదీన స్మృతి-పలాశ్ వివాహం అంగరంగ వైభవంగా జరగనున్నట్లు ప్రచారం జరిగింది. అంతేనా.. వీరి వివాహ ఆహ్వాన పత్రిక సోషల్ మీడియాలో వైరలైంది కూడా. మహారాష్ట్రలోని స్మృతి మంధాన స్వస్థలం సాంగ్లీలో జరగనుందని.. ఇప్పటికే పలువురికి ఆహ్వానాలు కూడా అందాయని కథనాలు వచ్చాయి. అవన్నీ ఇప్పుడు నిజం కాబోతున్నాయి. కాకపోతే పెళ్లి తేదీ 20 నుంచి 23కు మారిందంతే. ప్రధాని నరేంద్ర మోడీ శుభాకాంక్షల సందేశంతో ఈ విషయం బయటకొచ్చింది. 'స్మృతి మంధాన, పలాశ్ ముచ్చల్ నవంబర్ 23న పెళ్లి చేసుకోబోతున్నారని తెలిసి సంతోషిస్తున్నా. ఈ శుభసందర్భంగా ఇరుకుటుంబాలకు నా హృదయపూర్వక ధన్యవాదాలు. ఒక్కరిగా ఉంటూ..ఒకరి సమక్షంలో ఒకరు ఐకమత్యంగా ఉంటూ సాగాలని కోరుకుంటున్నా. వారి లక్ష్యాలు నెరవేరాలని, జంటగా వృద్ధి సాధించాలని, పరస్పర అవగాహనతో వీరిద్దరి జీవితం ఆనందమయం కావాలని ఆశిస్తున్నా. మంధాన, పలాశ్‌లు నమ్మకంతో కొత్త జీవితాన్ని ఆరంభించనున్నారు. ఒకరికొకరు మద్దతుగా ఉంటూ, బాధ్యతగా వ్యవహరిస్తూ.. ప్రేమానురాగాలతో వర్ధిల్లాలి' అని మోదీ తన సందేశంలో పేర్కొన్నారు. ఇటీవలే ఇండోర్‌లోని ప్రెస్ క్లబ్‌లో 'మంధానతో మీ అనుబంధం గురించి చెప్పండి?స అని జర్నలిస్టులు పలాశ్‌ను అడిగారు. అందుకు .. 'మంధాన త్వరలోనే ఇండోర్ కోడలు కాబోతోంది. ఇప్పుడు మీకు ఈ విషయం మాత్రమే చెప్పగలను. ఇంకేం చూస్తున్నారు.. మీకు హెడ్‌లైన్ ఇచ్చేశాను' అని పలాశ్ బదులిచ్చాడు. అతడి మాటలతో ఇరువురి పెళ్లిపై స్పష్టత వచ్చేసింది. అయితే.. వరల్డ్ కప్‌లో ఆడతున్న మంధాన కూడా ఈ విషయంపై స్పందించాల్సి ఉంది. ప్రపంచ కప్ ముందు ఆస్ట్రేలియాపై రెండు శతకాలతో చెలరేగిన మంధాన ఐసీసీ 'ప్లేయర్ ఆఫ్ ది మంత్' అవార్డ్ విజేతగా నిలిచింది. ఏడాది జూలై 19, శనివారం ఈ డాషింగ్ ఓపెనర్ 29వ వసంతంలో అడుగుపెట్టింది. ఈ సందర్భంగా పలాశ్ తన కలల రాణికి తన మనసుపుస్తకాన్ని ఆవిష్కరిస్తూ పుట్టిన రోజున శుభాకాంక్షలు తెలిపాడు. మన ప్రయాణం మొదలైనప్పటి నుంచి నువ్వే నా ప్రశాంతత. నా కన్ఫ్యూజన్ కూడా. నా బిగ్గెస్ట్ చీర్ లీడర్ నువ్వే. నాలో స్ఫూర్తిని నింపేది కూడా నీవే. ఒత్తిడిలోనూ కూల్‌గా ఉండడం నిన్ను చూసే నేర్చుకున్నా. హ్యాపీ బర్త్ డే స్మృతీ' అంటూ తన ప్రేమ సందేశాన్ని రాసుకొచ్చాడు. మనసైనోడి నుంచి విషెస్ అందుకున్న మంధాన.. నువ్వే నా హార్ట్ బీట్ అనే అర్థం వచ్చేలా 'థ్యాంక్యూ మై బాయ్' అనే పోస్ట్‌కు లవ్ ఎమోజీలతో బదులిచ్చింది.

# పెట్టుబడులకు హైదరాబాద్ వేదిక

## తెలంగాణ నార్త్ ఈస్ట్ టెక్నో కల్చరల్ ఫెస్టివల్‌లో రేవంత్




**హైదరాబాద్,నవంబర్ 20( వెలుతురు):**
పెట్టుబడులకు హైదరాబాద్ వేదికగా మారిందని, తాము పక్క రాష్ట్రాలతో కాకుండా దుబాయ్, సింగపూర్ లాంటి దేశాలతో పోటీ పడతామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ వేదికగా 6 రోజుల పాటు రెండు విడతలుగా జరిగే తెలంగాణ నార్త్ ఈస్ట్ టెక్నో కల్చరల్ ఫెస్టివల్‌ను గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ప్రారంభించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జూపల్లి కృష్ణారావ్, సీఎస్ రామకృష్ణారావు, డీజీపీ శివధర్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ వివిధ రంగాల్లో దూసుకుని పోయేలా కార్యాచరణతో ముందుకు సాగుతున్నామని అన్నారు. త్రిపుర గవర్నర్ ఇంద్రసేనా రెడ్డి గౌరవ అతిథిగా హాజరయ్యారు. తెలంగాణతో పాటు పాటు 8 ఈశాన్య రాష్ట్రాలకు చెందిన 600 మంది పాల్గొంటారని నిర్వాహకులు తెలిపారు. ఈ నెల 21, 22 తేదీల్లో మొదటి దశ ఫెస్టివల్‌లో సినిమాలు, సాహిత్యం వంటి అంశాలపై సెమినార్లు, చర్చా గోష్టిలు, ప్రదర్శనలు ఉంటాయని, 25 నుంచి 27 వరకు సాగే 2వ విడతలో ఆరోగ్యం, సాంకేతికత వంటి అంశాలపై చర్చలు ఉంటాయని చెప్పారు. రోజూ 2వేల మంది ఈ కార్యక్రమంలో పాల్గొంటారని, 40 మంది పౌర పురస్కార విజేతలు కూడా దీనికి హాజరవుతారని గవర్నర్ కార్యాలయ కార్యదర్శి దాన కిశోర్ తెలిపారు. రెండు రాష్ట్రాల మధ్య సాంస్కృతిక వారసత్వం ఇచ్చి పుచ్చుకోవడానికే కాదు ఒకరి ఉత్పత్తులు మరొకరు అమ్మడానికి, కొనడానికి దోహదం చేస్తుందని త్రిపుర గవర్నర్ ఇంద్రసేనా రెడ్డి అన్నారు. సంస్కృతి, సహజ వనరుల పరంగా ఈశాన్య రాష్ట్రాలు ఎంతో గొప్పవని.. మన దేశం అతిథి దేవో భవ అంటే వారు అభివృద్ధి దేవో భవ అంటున్నారని తెలిపారు. సంక్షేమ ఫలాలు అందరికీ చేరడమే అసలైన అభివృద్ధి అన్నారు. తొలి రోజు ఉత్తమ ప్రదర్శన కనబరిచిన కళాకారులకు గవర్నర్ బహుమతులు అందజేశారు. మిజోరాం యువజన సర్వీసులు, క్రీడల మంత్రిని సీఎం రేవంత్ రెడ్డి సన్మానించారు.

# స్థానిక ఎన్నికల రిజర్వేషన్లపై ప్రభుత్వానికి నివేదిక

**- డిసెంబర్ 11లోపు నోటిఫికేషన్‌కు ఛాన్స్**
**- పంచాయితీరాజ్ శాఖ మంత్రి సీతక్క వెల్లడి**



**హైదరాబాద్,నవంబర్ 20( వెలుతురు):**
పంచాయతీ ఎన్నికల రిజర్వేషన్లపై డెడికేటెడ్ కమిషన్ రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక సమర్పించింది. పంచాయతీలు, వార్డుల వారీగా ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లు 50 శాతం మించకుండా సిఫారసు చేసింది. డెడికేటెడ్ కమిషన్ ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం రిజర్వేషన్లు ఖరారు చేయనుంది. ఈనెల 24న హైకోర్టు విచారణకు ముందే రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రక్రియను పూర్తి చేయనుంది. ఈనెల 24 లేదా 25న షెడ్యూల్ ప్రకటించేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం సిద్ధమైంది. 12,733 పంచాయతీ, 1,12,288 వార్డుల్లో డిసెంబరు 16 వరకు మూడు విడతల్లో పంచాయతీ ఎన్నికలు పూర్తి చేసేలా కసరత్తు చేస్తోంది. ఇదిలావుంటే వచ్చే నెల డిసెంబర్ 11వ తేదీ లోపు పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడే అవకాశం ఉందని పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క చెప్పారు. గురువారం కామారెడ్డి జిల్లా భిక్కనూరులో జరిగిన సభలో ఆమె మాట్లాడారు. అనంతరం మండలంలోని బస్వాపూర్‌లో మీడియాతో మాట్లాడుతూ.. ముందుగా గ్రామ పంచాయతీలకు, తర్వాత ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు ఉంటాయని అన్నారు. పంచాయతీ ఎన్నికలకు ముందుగా నిర్వహించకపోతే మార్చి నెలలో కేంద్ర ప్రభుత్వం విడుదల చేసే నిధులు ల్యాప్స్ అవుతాయని చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తీసుకున్న రిజర్వేషన్ల ప్రకారమే 27 శాతం బీసీ రిజర్వేషన్లతో ముందుకు పోతామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ పరంగా 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని తెలిపారు. భిక్కనూరు మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం ఆవరణలో రూ.92.80 లక్షలతో చేపట్టిన అభివృద్ధి పనులకు మంత్రి సీతక్క భూమిపూజ చేశారు. అనంతరం మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. మహిళలను కోటీశ్వరులు చేయాలనే సంకల్పంతో సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం వారికి రుణాలు మంజూరు చేస్తుందన్నారు. స్వయం ఉపాధితోపాటు వ్యాపార రంగంలో మహిళలు రాణించాలని.. ఇందుకోసం ప్రభుత్వం అన్ని రకాలుగా సహకారం అందిస్తోందన్నారు.

# కల్తీ నెయ్యి కేసులో వైవి విచారణ

**హైదరాబాద్,నవంబర్ 20( వెలుతురు):**
టీటీడీ కల్తీ నెయ్యి కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో వైఎస్సార్ సిపి పార్టీ నేత వైవి సుబ్బారెడ్డిని సిట్ బృందం గురువారం విచారించింది. జూబ్లీహిల్స్ రోడ్ నంబర్ 10లోని ఆయన నివాసానికి సిట్ అధికారుల బృందం చేరుకుని టీటీడీ కల్తీ నెయ్యి కేసులో ఆయన ఇంట్లోనే విచారిస్తోంది. ఇప్పటికే ఈ కేసులో వైవీ సుబ్బారెడ్డి పీఏ చిన్న అప్పన్నతో పాటు టీటీడీ మాజీ ఈవోతో పాటు పలువురు అధికారులను సిట్ విచారించింది. వారు చెప్పిన సమాచారం మేరకు సిట్ వైవీ సుబ్బారెడ్డిని విచారిస్తోంది. సిట్ అధికారులు పలువురి స్టేట్మెంట్స్ తో పాటు పలు డాక్యుమెంట్స్ తీసుకొచ్చారు. వాటిని ముందుంచి వైవీ సుబ్బారెడ్డిని విచారించారు.



# సిఎం రేవంత్‌తో అనలాగ్ సిఇవో భేటీ

**- పలు అభివృద్ధి పథకాలపై చర్చ**



**హైదరాబాద్,నవంబర్ 20( వెలుతురు):**
తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని అనలాగ్ ఎఐ కంపెనీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ అలెక్స్ కిప్‌మాన్ హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిసి రాష్ట్రాభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించారు. తెలంగాణను భవిష్యత్ నగరాల దిశగా తీసుకెళ్లడానికి చేపడుతున్న ఏఐ సిటీ ప్రాజెక్టు, ఫ్యూచర్ సిటీ అభివృద్ధి, మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ వంటి కార్యక్రమాల్లో తర్వాతి తరం 'ఫిజికల్ ఇంటెలిజెన్స్' సిస్టమ్‌లను ఎలా అనుసంధానించొచ్చన్నది ఈ సమావేశంలో చర్చించారు. సీఎం రేవంత్ రెడ్డి అభ్యర్థన మేరకు తమ ఆధునిక సాంకేతిక ప్లాట్‌ఫారమ్‌లను ఉపయోగించి హైదరాబాద్ నగరం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలైన ట్రాఫిక్ రద్దీ, పట్టణ వరదలు, వాతావరణ మార్పుల అంచనా వంటి అంశాలను పరిష్కరించడంలో సహకరించేందుకు అంగీకారాన్ని తెలిపింది. ఈ పరిష్కారాలు నగర పాలనను స్మార్టుగా మార్చడంలో కీలక పాత్ర పోషించనున్నాయని అధికారులు భావిస్తున్నారు. అదేవిధంగా రాబోయే డిసెంబర్ 8, 9 తేదీల్లో నిర్వహించనున్న 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్'కు హాజరయ్యేలా కిప్‌మాన్‌ను ముఖ్యమంత్రి ఆహ్వానించారు.

# శబరిమల యాత్రలో తెలుగు భక్తుడు మృతి

**హైదరాబాద్,నవంబర్ 20( వెలుతురు):**
శబరిమల దర్శనానికి వెళ్లిన శంకర్‌పల్లికి చెందిన అయ్యప్ప భక్తుడు మల్లికార్జున రెడ్డి గుండెపోటుతో మృతి చెందారు. పంబ నదిలో స్నానం అనంతరం స్వామి సన్నిధానం చేరుకునే మార్గంలో పులిమెడ వద్ద అస్వస్థతకు గురయ్యారు. పరీక్షించిన వైద్య సిబ్బంది మృతి చెందినట్టు నిర్ధరించారు. సమాచారాన్ని కుటుంబ సభ్యులకు చేరవేశారు. మల్లికార్జున్ రెడ్డి మృతితో బుల్కాపూర్ వార్డులో విషాద ఛాయలు అలముకున్నాయి.



కేంద్ర మంత్రి బండి సంజయ్ పై గత ప్రభుత్వం చేసిన కుట్రలు గురువారం రోజున పటాపంచలయ్యాయి
టెన్త్ పేపర్ లీక్ల పేరుతో సంజయ్ పై పెట్టిన కేసు తప్పుడు కేసు అని తేలిపోయింది
గతంలోనూ, ఇప్పుడు కూడా హైకోర్టు గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై వేసిన మెట్టికాయలతో ఇప్పటికైనా తీరు మార్చుకోవాలి
లేని పక్షంలో బీఆర్ఎస్ కు ప్రతిపక్ష హోదా కూడా మిగలదనే సంగతి గుర్తుంచుకోవాలి
ప్రజాస్వామ్యంలో కక్షపూరిత రాజకీయాలు ఎక్కువ కాలం నిలబడవనే విషయాన్ని కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు గుర్తుంచుకోవాలి
బీజేపీ శాసనసభాపక్ష ఉప నాయకుడు పాయల శంకర్

హైదరాబాద్ వెలుతురు నవంబర్ 20:



కేంద్ర మంత్రి బండి సంజయ్ పై ఉన్న టెన్త్ క్లాస్ పేపర్ లీకేజీ కేసు హైకోర్టు కొట్టివేయడాన్ని స్వాగతిస్తున్నాం

ఈ తీర్పు నాటి బీఆర్ఎస్ ప్రభుత్వానికి చెంప పెట్టు

పూర్తి నిరాధారమైన కేసుగా తోసిపుచ్చిన హైకోర్టు బండి సంజయ్ ని నిర్దోషిగా తేల్చింది

బండి సంజయ్ గారిపై ఉన్న ద్వేషంతో నాటి కేసీఆర్ ప్రభుత్వం అకారణంగా కేసులు పెట్టి వేధించింది

ప్రజా సమస్యలపై అలుపెరగని పోరాటం చేసిన బండి సంజయ్ ప్రతిష్టను దెబ్బతీసేందుకు కేటీఆర్ దిగజారి వ్యవహరించారు

ఆనాడు బీజేపీకి వస్తున్న ప్రజాదరణను తట్టుకోలేక సంజయ్ పై కేటీఆర్ వందలాది కేసులు పెట్టి వేధించారు

బండి సంజయ్ కార్యక్రమాలపైనా, బీజేపీ పోరాటాలపైనా అనేక నిర్బంధాలుంచి ఇబ్బంది పెట్టింది

పాలమూరులోనూ బీజేపీ కార్యకర్తలపైన గత ప్రభుత్వం ఎన్నో అరాచకాలు చేసింది

మా కార్యకర్తలపై అకారణ కేసులు పెట్టి జైలుకు పంపిన చరిత్ర బీఆర్ఎస్ దే

అన్నింటినీ భరిస్తూ ప్రజా సమస్యలపై అలుపెరగని పోరాటం చేయడంవల్లే బీఆర్ఎస్ ప్రభుత్వం పతనమైంది

ప్రజా కంటకంగా వ్యవహరించే పాలకులకు హైకోర్టు తీర్పు చెంపపెట్టు

బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు, ఎంపీ డీకే అరుణ

హైదరాబాద్ వెలుతురు నవంబర్ 20:

## ముదిరాజు లను వెంటనే బీసీ డీ నుండి బీసీ ఏ లోకి ఇంప్లిమెంట్ చేయాలి..

### - కోట్ల పుష్పలత ముదిరాజ్



**హైదరాబాద్ వెలుతురు నవంబర్ 20:**
ముదిరాజులను వెంటనే బీసీ డీ నుండి బీసీఏలోకి ఇంప్లిమెంట్ చేయాలనీ శ్రీ చండి ముదిరాజ్ మచ్చుకార సంఘం వ్యవస్థాపకురాలు కోట్ల పుష్పలత డిమాండ్ చేశారు. టూరిజం ప్లాజా లో జరిగిన ముదిరాజ్ అఖిలపక్ష సమావేశంలో ముదిరాజులకు జరుగుతున్న అన్యాయాలపై కోట్ల పుష్పలత స్పందించి మాట్లాడారు. ముదిరాజులను వెంటనే బీసీ డీ నుండి బీసీ ఏ లోకి చేర్చి న్యాయం చేయాలన్నారు. ఉచిత చేప పిల్లల వల్ల మత్స్యకారులు నష్టపోతున్నారని , రైతులకు ఏ విధంగానైతే రైతుబంధు ఇస్తున్నారో మరి అదేవిధంగా మత్స్య బందు ఇవ్వాలని, మత్స్యకారులకు గౌడ్ అన్నలకు ఏ విధంగా పెన్షన్ ఇస్తున్నారో ,మరి అదేవిధంగా మత్స్యకారులకు కూడా పెన్షన్ ఇవ్వాలని కోరారు. దళారుల చేతుల్లో మోసపోకుండా మత్స్యకారులను వెంటనే ఆదుకునే విధంగా మత్స్య బంధు ప్రకటించే విధంగా గవర్నమెంట్ పై ఒత్తిడి తేవాలని , ఆ దిశగా కార్యచరణతో ముందు కొనసాగాలని కోట్ల పుష్పలత అఖిలపక్ష సమావేశంలో కోరారు.

# “అత్యంత వృద్ధిని సాధించే దశాబ్దంలోకి భారత సరకు రవాణా రంగం ప్రవేశిస్తోంది, దాని కోసం ఆధునికమైన, భవిష్యత్తు అవసరాలకు సిద్ధంగా ఉన్న నైపుణ్య శక్తి అవసరం”

- హైదరాబాద్‌లో లాజిస్టిక్స్ నైపుణ్య శిక్షణ కేంద్రం (సీవోఎల్‌టీఈ) ప్రారంభ కార్యక్రమంలో జయంత్ చౌధరి
- లాజిస్టిక్స్ సెక్టార్ స్కిల్ కౌన్సిల్ (ఎల్ఎస్‌సీ) సహకారంతో ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేసిన రెడింగ్టన్ సీఎస్ఆర్ విభాగమైన రెడింగ్టన్ ఫౌండేషన్
- ఎగ్జిమ్ అసోసియేట్, ఫోర్క్‌లిఫ్ట్ ఆపరేటర్, వేర్‌హౌజ్ అసోసియేట్ ఎగ్జిక్యూటివ్, సప్లయ్ చెయిన్ ఎగ్జిక్యూటివ్ లాంటి ఉద్యోగాల రూపంలోనూ, అధునాతన సిమ్యులేషన్ ప్రయోగశాలలు, సాంకేతిక ఆధారిత శిక్షణ రూపంలోనూ- హైదారాబాద్ లోని లాజిస్టిక్స్ నైపుణ్య శిక్షణ కేంద్రం బలోపేతం కానున్న తెలంగాణ సరకు రవాణా రంగం
- పరిశ్రమ 4.0 నియమాలను, నూతన సరఫరా వ్యవస్థ సాంకేతికతలను పాఠ్య ప్రణాళికలో చేర్చనున్న హైదరాబాద్ లాజిస్టిక్స్ నైపుణ్య శిక్షణ కేంద్రం
- ఈ సంస్థ ద్వారా తెలంగాణ యువతకు ఉద్యోగ అవకాశాలు








**హైదరాబాద్ వెలుతురు 2025, నవంబర్ 20:**
“జాతీయ లాజిస్టిక్స్ విధానం, పీఎం గతిశక్తి, బహుళ విధ మౌలికవసతుల్లో అపూర్వమైన పెట్టుబడులతో భారీ వృద్ధిని సాధించే దశాబ్దంలోకి భారతీయ సరకు రవాణా రంగం అడుగుపెడుతోంది. కానీ, ఆధునిక శ్రామిక శక్తిని, భవిష్యత్తు అవసరాలకు తగిన వ్యవస్థలను మనం తయారుచేసినప్పుడు మాత్రమే ఈ మార్పు కొనసాగుతుంది” అని కేంద్ర నైపుణ్యాభివృద్ధి, ఔత్సాహిక పారిశ్రామిక రంగం (ఎంఎస్‌డీఈ) సహాయ మంత్రి (స్వతంత్ర), విద్యా శాఖ సహాయ మంత్రి శ్రీ జయంత్ చౌధరి అన్నారు. ఈ రోజు హైదరాబాద్‌లోని ఎన్ఎస్‌టీఐ క్యాంపస్‌లో లాజిస్టిక్స్ నైపుణ్య శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించిన సందర్భంగా మంత్రి ప్రసంగించారు. భారతీయ సరకు రవాణా రంగంలో సాంకేతిక ఆధారిత నైపుణ్యాభివృద్ధిలో కీలకమైన దశను ఈ కార్యక్రమం సూచిస్తుంది. లాజిస్టిక్స్ సెక్టార్ స్కిల్ కౌన్సిల్ (ఎల్ఎస్‌సీ) సహకారంతో రెడింగ్టన్ లిమిటెడ్ సీఎస్ఆర్ విభాగమైన రెడింగ్టన్ ఫౌండేషన్ ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేసింది. చెన్నైలో 2024 జనవరిలో ప్రారంభమై.. ఆధునికమైన, పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా ఉన్న సరకు రవాణా నైపుణ్యాలకు ప్రామాణికంగా నిలిచిన లాజిస్టిక్స్ నైపుణ్య శిక్షణ కేంద్రం విజయవంతమైన అనంతరం హైదరాబాద్ లో దీనిని ఏర్పాటు చేశారు. అత్యాధునికమైన ఏఆర్/వీర్ విధానాలు, ఇండస్ట్రీ-గ్రేడ్ సిమ్యులేటర్లు, విద్యాసంస్థలు, పరిశ్రమల సహకారంతో నిరుద్యోగ యువతకు, ఉద్యోగులకు గతేడాదిగా చెన్నై కేంద్రం నైపుణ్య శిక్షణ ఇస్తోంది. ఈ శిక్షణ విధానం వల్ల కలిగే అధిక ప్రభావాన్ని, దాని ఉపయోగాన్ని ఈ కేంద్రం సాధించిన ఫలితాలు వివరించాయి. దీంతో దేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతోన్న లాజిస్టిక్స్ కేంద్రాల్లో ఒకటైన హైదరాబాద్‌లో దీని ఏర్పాటుకు మార్గం సుగమం అయింది. “భవిష్యత్తు అవసరాలకు తగినట్లుగా సాంకేతిక ఆధారితమైన, పరిశ్రమలు, వాస్తవ కార్యాచరణ అవసరాలకు అనుగుణంగా సరకు రవాణా నైపుణ్యాలు ఎలా ఉండాలో హైదరాబాద్లో ఏర్పాటు చేసిన లాజిస్టిక్స్ నైపుణ్య శిక్షణా కేంద్రం లాంటి సంస్థలు వివరిస్తాయి. ఆటోమేషన్, డిజిటల్ సరఫరా వ్యవస్థలు, కొత్త రవాణా విధానాలు ఈ రంగాన్ని పునర్నిర్వచిస్తున్న నేపథ్యంలో ఈ పోటీలో భారత్‌కు వెన్నుదన్నుగా నిపుణులు నిలుస్తారు. మా ఉద్దేశం స్పష్టంగా ఉంది. భారతీయ సరకు రవాణా ఆర్థిక వ్యవస్థ సామర్థ్యాన్నీ, స్థిరత్వాన్నీ, ప్రపంచ నాయకత్వాన్నీ ముందుకు నడిపించేలా లక్షలాది మంది భారతీయ యువతకు నైపుణ్యాలను అందించడం” అని ఆయన అన్నారు. ట్రక్ డ్రైవింగ్, గిడ్డంగి కార్యకలాపాలు, ఫోర్క్‌లిఫ్ట్ నిర్వహణకు సిమ్యులేషన్ ల్యాబులతో సహా ఇతర నైపుణ్యాలను హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన కొత్త కేంద్రం గణనీయంగా పెంపొందిస్తుంది. ఎల్ఎస్‌సీ, పారిశ్రామిక నిపుణులతో కలసి అభివృద్ధి చేసిన బోధనాంశాల్లో పరిశ్రమ 4.0 నియమాలను, నూతన సరఫరా వ్యవస్థ సాంకేతికతలను హైదరాబాద్ లాజిస్టిక్స్ నైపుణ్య శిక్షణ కేంద్రం చేరుస్తుంది. తద్వారా సాంకేతిక ఆధారిత రవాణా రంగం అంచనాలను అందుకొనేలా.. ఉద్యోగానికి తగిన, భవిష్యత్తు ఆధారిత నైపుణ్యాలను శిక్షణ పొందేవారికి అందిస్తుంది. తెలంగాణ యువతకు ఉద్యోగావకాశాలను పెంపొందించడానికి, ఈ ప్రాంతంలో విస్తృత నైపుణ్యాలున్న శ్రామిక శక్తిని నిర్మించడానికి ఈ కేంద్రం దోహదపడుతుంది. “భారతీయ సరకు రవాణా రంగంలో ఉద్యోగాలను సాంకేతిక ఆధారిత శిక్షణ ఎలా మార్చగలదో చెన్నైలోని లాజిస్టిక్స్ నైపుణ్య శిక్షణ కేంద్రం చూపించింది. దీనికి లభించిన గొప్ప స్పందన , బలమైన పారిశ్రామిక సహకారాన్నీ, మెరుగైన ఉద్యోగ సన్నద్ధతను చూసిన అనంతరం దేశవ్యాప్తంగా ఈ శిక్షణను విస్తరించగలమనే మా విశ్వాసం మరింత బలపడింది. లాజిస్టిక్స్ నైపుణ్య శిక్షణ కేంద్రం ద్వారా అంతర్జాతీయ స్థాయి సిమ్యులేటర్లు, డిజిటల్ శిక్షణ పరికరాలు, పరిశ్రమ ఆధారిత శిక్షణను హైదరాబాద్‌కు తీసుకొస్తున్నాం. వేగంగా రూపాంతరం చెందుతున్న, సాంకేతిక ఆధారిత సరకు రవాణా రంగం అవసరాలను తీర్చగలిగే, భారత ఆర్థిక పురోగతికి అర్థవంతంగా సహకరించే భవిష్యత్తు అవసరాలకు తగిన నిపుణులను తయారు చేయడమే మా లక్ష్యం” అని రెడింగ్టన్ లిమిటెడ్ సంస్థ అంతర్జాతీయ చీఫ్ సస్టెయినబిలిటీ ఆఫీసర్ ఆర్ వెంకటేష్ అన్నారు. దేశవ్యాప్తంగా సరకు రవాణా, సరఫరా వ్యవస్థ నిర్వహణలో నైపుణ్యాలను బలోపేతం చేయడంపై ఎంఎస్‌డీఈకి ఉన్న నిబద్ధతను హైదరాబాద్ లో ఏర్పాటు చేసిన లాజిస్టిక్స్ నైపుణ్య శిక్షణ కేంద్రం స్పష్టం చేస్తుంది. ప్రతి రంగానికి ప్రత్యేకంగా నైపుణ్య శిక్షణ కేంద్రాలను అభివృద్ధి చేయడంపై మంత్రిత్వ శాఖ దృష్టి సారించినందున పరిశ్రమ సామర్థ్యాలను విస్తరించడం, ఉపాధిని పెంపొందించడం, అన్ని రంగాల్లోనూ అంతర్జాతీయంగా పోటీ పడే శ్రామికశక్తిని నిర్మించడం ద్వారా భారతీయ ప్రగతిని ముందుకు నడిపించాలనే ఈ శాఖ లక్ష్యాన్ని తెలియజేస్తుంది.

కేంద్ర మంత్రి బండి సంజయ్ పై ఉన్న టెన్త్ క్లాస్ పేపర్ లీకేజీ కేసు హైకోర్టు కొట్టివేత

పూర్తి నిరాధారమైన కేసుగా తోసిపుచ్చిన హైకోర్టు

ఉదయం 9 గంటలకు హిందీ పరీక్ష అయితే... అర్ధరాత్రి బండి సంజయ్ పై కేసు పెట్టి అరెస్ట్ చేసిన పోలీసులు

దాదాపు రెండు గంటలపాటు పోలీసులు, కార్యకర్తల మధ్య ఘర్షణ

మరుసటి బండి సంజయ్ అత్తమ్మ కర్మకాండ కార్యక్రమాలున్నాయని చెప్పినా వినని పోలీసులు

ఎంపీ, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడని కూడా చూడకుండా అమానుషంగా వ్యవహరించిన పోలీసులు

అర్ధరాత్రి నుండి తెల్లవారుజాము వరకు కరీంనగర్, సిద్దిపేట, వరంగల్ జిల్లాల్లోని అనేక పోలీస్ స్టేషన్ల చుట్టూ తిప్పిన పోలీసులు

రాష్ట్రవ్యాప్తంగా కార్యకర్తల ఆందోళన

కార్యకర్తలకు భయపడి బొమ్మల రామారాం పోలీస్ స్టేషన్ లో ఉంచిన పోలీసులు

బండి సంజయ్ అక్రమ అరెస్ట్ పై అప్పట్లోనే అమిత్ షా, నడ్డా తీవ్ర ఆగ్రహం

రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపట్టిన బీజేపీ శ్రేణులు

హైకోర్టు తీర్పు నేపథ్యంలో బీజేపీ శ్రేణుల సంబురాలు

ప్రజా సమస్యలపై పోరాడుతున్న బండి సంజయ్ పై ద్వేషంతో అకారణంగా కేసులు పెట్టి వేధించిందన్న బీజేపీ నాయకులు



హైకోర్టు తీర్పు బీఆర్ఎస్ కు చెంప పెట్టు

టెన్త్ పేపర్ లీక్ కేసును రద్దు చేస్తూ హైకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నాం

చేయని తప్పుకు నన్ను జైలుకు పంపారు

మానవత్వం మరిచి నాపట్ల, బీజేపీ కార్యకర్తలపట్ల క్రూరంగా వ్యవహరించారు

అర్ధరాత్రి నుండి తెల్లవారుజాము వరకు నన్ను రోడ్లపై తిప్పుతూ ఏదో చేద్దామనుకున్నారు

కార్యకర్తల ధాటికి తట్టుకోలేక జైలుకు పంపారు

టెన్త్ హిందీ పేపర్ ను ఎవరైనా లీక్ చేస్తారా? అంటూ జనం నవ్వుకున్నారు

ఇన్ని కేసుల విషయంలో కోర్టుల చుట్టూ తిరగలేక ఇబ్బంది పడుతున్నా... అయినా భరిస్తున్నా

కేసీఆర్ ప్రభుత్వ మెడలు వంచిన పార్టీ బీజేపీ అనే తృప్తి నాకు మిగిలింది

ఈ పాపం ఊరికే పోదు...కక్ష సాధింపు చర్యలకు ఫలితం ఉంటుంది

నాపై మోపిన కేసులన్నీ అక్రమమైనవని ఈ కోర్టు తీర్పు ద్వారా నిరూపితమైంది

ప్రజాకంటకంగా వ్యవహరిస్తూ అక్రమ కేసులు

ఆరోజు నాకు అమిత్ షా, జేపీ నడ్డా అండగా నిలిచారు

ఆరోజు నాకు అండగా ఉన్న బీజేపీ జాతీయ నాయకత్వానికి, కార్యకర్తలకు ధన్యవాదాలు

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్

హైదరాబాద్ వెలుతురు నవంబర్ 20:

https://epaper.velthuru.com

వెలుతురు

cinema

# దమ్ముంటే నా సినిమా టచ్ చేయండి....

## డైరెక్టర్ సాయిలు కంపటి...

**హైదరాబాద్ వెలుతురు బ్యూరో (ఉదయ్ కిరణ్) నవంబర్ 20 :**
సినీ పరిశ్రమలో సినిమాను జనంలోకి తీసుకెళ్లడానికి దర్శకనిర్మాతులు పడే పాటలు అన్నీ కావు ఒకప్పుడు మైక్ పట్టుకొని సినిమా బాగుంది అని బతిమిలాడేవారు కానీ ఇప్పుడు ట్రెండ్ మారింది సినిమా బాలేకపోతే ఇండస్ట్రీ వదిలేస్తా మరో సినిమా తీయను అంటూ ఛాలెంజ్ లు విసిరే స్టేజ్ కి వచ్చారు. ఒక యువ దర్శకుడు చేసిన సవాల్ మాత్రం ఇండస్ట్రీలో షేక్ చేసేలా ఉన్నాయి. ఆ మాటలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. నవంబర్ 21 విడుదల కానున్న చిన్న సినిమా " రాజు వెడ్స్ రంబాయి". ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ లో దర్శకుడు సాయిలు కంపటి ఆవేశం తో ఊగిపోయారు దర్శకుడు మాట్లాడుతూ తన సినిమా కంటెంట్ మీద ఎంత నమ్మకం ఉందంటే ఒకవేళ సినిమాకు నెగిటివ్ టాక్ వస్తే తను బట్టలు విప్పుకొని తిరుగుతున్నానని మాట ఇచ్చారు. అది కూడా జనాలు కిక్కిరిసే ఉండే హైదరాబాద్ అమీర్పేట్ సెంటర్ లో 'కట్ డ్రాయర్ "మీద ఉరుకుతానని శపథం చేశారు. కానీ ఎంత గొప్ప సినిమా తీసిన ఒక్కసారి ఆడియన్స్ మోడ్ ని బట్టి ఫలితం మారొచ్చు. ఇదొక రకమైన సెల్ఫ్ ట్రాప్ అని చెప్పాలి "రాజు వెడ్స్ రాంబాయి " కంటెంట్ ఎలా ఉన్నా దర్శకుడు సవాల్ వల్ల సినిమా కావాల్సిన పబ్లిసిటీ అయితే వచ్చింది.ఇక నవంబర్ 21న థియేటర్లో సినిమా కంటెంట్ కి ఎలాంటి రెస్పాన్స్ వస్తుందో చూడాలి.




# 99లకే రాజు వెడ్స్ రాంబాయి టిక్కెట్

టాలీవుడ్ నుంచి రాబోతున్న తాజా చిత్రం 'రాజు వెడ్స్ రాంబాయి'. ఈ సినిమా శుక్రవారం 21నప్రేక్షకుల ముందుకు రాబోతుండగా.. ఈ మూవీపై బంపరాఫర్ని ప్రకటించింది చిత్రయూనిట్. ఈ సినిమా టికెట్ ధరను తగ్గించినట్లు చిత్రబృందం ప్రకటించింది. దీంతో సింగిల్ థియేటర్లలో ఈ చిత్రం రూ.99లకే అందుబాటులో ఉండబోతుండగా.. మల్టీప్లెక్స్లలో రూ.105గా నిర్ణయించినట్లు చిత్రబృందం తెలిపింది. తెలంగాణ రూరల్ బ్యాక్డ్రాప్లో రాబోతున్న ఈ చిత్రంలో అఖిల్, తేజస్విని జంటగా నటిస్తుండగా.. సాయిలు కంపాటి దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ సినిమాను వేణు వుడుగుల నిర్మిస్తుండగా.. బన్నీ వాసు, వంశీ నందిపాటి ఈ చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నారు.





## జయకృష్ణ మూవీకి జివి ప్రకాశ్ సంగీతం



సూపర్ స్టార్ కృష్ణ మనవడు, రమేశ్ బాబు తనయుడు జయకృష్ణ ఘట్టమనేని హీరోగా టాలీవుడ్ ఎంట్రీ ఇవ్వబోతున్న విషయం తెలిసిందే. జయకృష్ణను హీరోగా పరిచయం చేస్తూ ప్రముఖ నిర్మాత అశ్వినీదత్ సమర్పణలో 'జెమినీ' కిరణ్ మూవీని ప్రొడ్యూస్ చేస్తున్నారు. దీనికి 'ఆర్.ఎక్స్. 100' ఫేమ్ అజయ్ భూపతి దర్శకుడు. అజయ్ భూపతి 'ఆర్.ఎక్స్. 100' తర్వాత 'మహాసముద్రం', 'మంగళవారం' చిత్రాలను రూపొందించారు. దర్శకుడిగా ఇది ఆయనకు నాలుగో సినిమా. జయకృష్ణ హీరోగా నటిస్తున్న ఈ సినిమాలో అతని సరసన ప్రముఖ నటి రవీనా టాండన్ కుమార్తె రాషా తడానీ హీరోయిన్ గా నటిస్తోంది. గతంలో రవీనా టాండన్ పలు తెలుగు చిత్రాలలో హీరోయిన్ గా చేసింది. రాషాకు మాత్రం ఇదో తొలి తెలుగు సినిమా. ఇక తాజాగా ఈ సినిమాకు జీవీ ప్రకాశ్ కుమార్ ను సంగీత దర్శకుడిగా ఎంపిక చేసినట్టు మేకర్స్ తెలిపారు.అజయ్ భూపతి గతంలో దర్శకత్వం వహించిన సినిమాలకు చైతన్ భరద్వాజ్, అజనీశ్ లోకనాథ్ సంగీతం అందించారు. జీవీ ప్రకాశ్ కుమార్తో అజయ్ భూపతి వర్క్ చేయడం ఇదే మొదటిసారి. గడిచిన 19 సంవత్సరాలలో జీవీ ప్రకాశ్ కుమార్ వందకు పైగా సినిమాలకు సంగీతాన్ని అందించాడు. తెలుగులోనూ పలు చిత్రాలకు స్వరాలు సమకూర్చాడు. అయితే జయకృష్ణ హీరోగా పరిచయం కాబోతున్న సినిమాకు అతను సంగీతాన్ని అందించడం ప్రత్యేకతను సంతరించుకుంది. మరి ఈ సినిమా ఏ స్థాయిలో మ్యూజికల్ హిట్ గా నిలుస్తుందో చూడాలి.

# నేడు థియేటర్లలోకి అల్లరి నరేశ్ 12ఎ రైల్వే కాలనీ

టాలీవుడ్ యాక్టర్ అల్లరి నరేశ్ కాంపౌండ్ నుంచి వస్తోన్న థ్రిల్లర్ ప్రాజెక్ట్ '12ఎ రైల్వే కాలనీ'. నాని కాసరగడ్డ దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీలో డాక్టర్ కామాక్షి భాస్కర్ల హీరోయిన్గా నటిస్తుంది. ఈ చిత్రం 21న శుక్రవారం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో ఇప్పటికే అల్లరి నరేశ్ టీం ప్రమోషన్స్లో బిజీగా ఉంది.కాగా ఈ సస్పెన్స్ థ్రిల్లర్ ఇంకా థియేటర్లలోకి రాకముందే ఓటీటీ పార్ట్నర్ను ఫిక్స్ చేసుకుంది. ఈ మూవీ ఓటీటీ రైట్స్ను పాపులర్ ఓటీటీ ప్లాట్ఫాం అమెజాన్ ప్రైం వీడియో భారీ మొత్తానికి దక్కించు కున్నట్టు టాలీవుడ్ సర్కిల్ సమాచారం. థియాట్రికల్ రన్ తర్వాత మేకర్స్ ఓటీటీ రిలీజ్ డేట్పై క్లారిటీ ఇవ్వనున్నారు. 12ఎ రైల్వే కాలనీలో సాయికుమార్, వైవా హర్ష, గెటప్ శ్రీను, సద్దాం, గగన్ విహారి, అనిష్ కురువిల్లా, మధుమణి కీలక పాత్రలు పోషిస్తున్నారు. భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్నాడు. శ్రీనివాస సిల్వర్ స్క్రీన్ బ్యానర్పై శ్రీనివాస్ చిట్టూరి నిర్మిస్తున్న ఈ మూవీకి 'పొలిమేర', 'పొలిమేర 2' ఫేం డాక్టర్ అనిల్విశ్వనాథ్ కథ, స్క్రీన్ప్లే, సంభాషణలు సమకూరుస్తున్నారు. క్కువగా కామెడీ సినిమాలెందుకు చేయడం లేదని ప్రమోషన్స్లో అల్లరి నరేశ్ను ప్రశ్నించగా .. దీనికి అల్లరి నరేశ్ స్పందిస్తూ.. కామెడీ సినిమాలు తీయాలంటే ఇప్పుడు చాలా కష్టతరమైన పరిస్థితులు ఉన్నాయి. మేం ఒకవేళ ఇప్పుడు కితకితలు చేస్తే.. బాడీ షేమింగ్తో సినిమాను పక్కన పెట్టేస్తారు. ఇప్పుడు కొన్ని విషయాలు చాలా సున్నితంగా మారాయి. కొంతమంది మనోభావాలు దెబ్బతినే అవకాశముంది. ఈ రోజుల్లో మనం కలర్, బరువుతోపాటు ఇతర సున్నిత అంశాలపై మాట్లాడకూడదన్నాడు. ప్రేక్షకుల అభిరుచి ప్రతీ పది సంవత్సరాల కోసారి మారుతూ వస్తుంది. నేను గతంలో రైమింగ్ డైలాగ్స్, కౌంటర్స్తో సాగేకామెడీ సినిమాలు చేసేవాడిని. సుడిగాడు స్పూఫ్ సినిమా.ప్రేక్షకులు కూడా ప్రతీ కంటెంట్పై స్పూఫ్స్ చేస్తూ వాటిని సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తున్నారు. జోకులు ఖచ్చితంగా ఆర్గానిక్గా ఉండాలి. వాటిని సోషల్ మీడియా మీమ్స్ను నుంచి అస్సలు కాపీ చేయొద్దు. జనాలు ఇప్పుడు ఆర్గానిక్గా ఉండే సెన్సిబుల్ కామెడీని ఆశిస్తున్నారని చెప్పుకొచ్చాడు అల్లరి నరేశ్.




# ఎఐ మార్ఫింగ్ ఫోటోలతో నష్టం

## ఆందోళన వ్యక్తం చేసిన నటి కీర్తి సురేశ్

తన పేరుతో ఆన్లైన్లో సర్కులేట్ అవుతున్న ఎఐ మార్ఫింగ్ చిత్రాలపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేసింది అగ్ర కథానాయిక కీర్తి సురేష్. డీప్ఫేక్ టెక్నాలజీ ద్వారా రూపొందించబడిన ఈ నకిలీ ఫోటోలు తనను మానసికంగా బాధిస్తున్నాయని కీర్తి తెలిపింది. ఈ సందర్భంగా సోషల్ మీడియా వేదికగా పోస్ట్ పెట్టింది. మార్ఫింగ్ చిత్రాలు నా మనసుకి చాలా బాధ కలిగించడమే కాకుండా.. చాలా విసుగు పుట్టిస్తున్నాయి. ఈ కృత్రిమ మేధస్సుతో క్రియేట్ నకిలీ చిత్రాలు ఎంత నమ్మేలా ఉన్నాయంటే వాటిని చూసినప్పుడు నిజంగానే నేను అలా ఫోజు ఇచ్చానా? అని తనకు తాను ప్రశ్నించుకునే పరిస్థితి వచ్చిందని కీర్తి పేర్కొన్నారు. ఇది ఎఐ సాంకేతికత ఎంత ప్రమాదకరంగా మారిందో తెలియజేస్తుందని కీర్తి తెలిపారు. ఎఐ సాంకేతికత సామర్థ్యాలు నానాటికీ పెరుగుతున్నాయని వీటిని నియంత్రించడం కష్టంగా మారుతోందని కీర్తి సురేష్ ఆందోళన వ్యక్తం చేశారు. తమ అనుమతి లేకుండా తమ ఇమేజ్లను దుర్వినియోగం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైన ఉందని. ఈ సమస్య కేవలం సినీ పరిశ్రమకు మాత్రమే పరిమితం కాలేదని సోషల్ మీడియా, డిజిటల్ ప్లాట్ఫామ్లలో ఉండే ఎవరికైనా ఇది ముప్పుగా పరిణమించే అవకాశం ఉందని కీర్తి హెచ్చరించారు. ఇక కీర్తి సురేష్ ఆవేదనకు మద్దతుగా నటి ఆండ్రియా జెరెమియా కూడా ఎఐ వల్ల కలిగే నష్టాల గురించి మాట్లాడారు. నటులకే కాదు, సామాన్య ప్రజలకు కూడా ఎఐ సమస్యగా మారుతోంది. రష్మిక మందన్న, సమంత వంటి పలువురు నటీమణులు కూడా ఇలాంటి డీప్ఫేక్ లేదా మార్ఫింగ్ చిత్రాల బారిన పడ్డారు. ఇప్పుడు కీర్తి సురేష్ కూడా దీనిపై గళం విప్పడం, ఎఐ దుర్వినియోగం పై మరింత కఠినమైన చట్టాలు తీసుకురావాల్సిన అవసరాన్ని సూచిస్తోంది.



# చిరాకు పుట్టిస్తున్న ప్రీరిలీజ్ ఈవెంట్లు


- అవసరానికి మించి పొగడ్తలు అవసరమా
- నటుడు, దర్శకుడు రవిబాబు



తనకు సినిమాలు మార్కెటింగ్ చేసుకోవడం రాదని నటుడు, దర్శకుడు రవిబాబు తెలిపారు. ప్రీరిలీజ్ ఈవెంట్లు చిరాకు తెప్పిస్తాయన్నారు. అలాంటి ఈవెంట్లు పెట్టి నటీనటులను అవసరానికి మించి పొగుడుతూనే ఉంటారని అలా ఎందుకు చేస్తారో ఇప్పటికీ తనకు అర్థం కాదన్నారు. అందుకే తాను ఈవెంట్లకు రానని చెప్పారు.కొన్ని సినిమాల్లో నన్ను విలన్గా చూసినవారు ఇప్పటికీ నేను ఎదురుగా కనిపిస్తే భయంతో వెళ్లిపోతున్నారు. సినిమాలు ప్రేక్షకులపై అంతగా ప్రభావం చూపుతాయి. అందుకే సున్నితమైన అంశాలను తెరకెక్కించేటప్పుడు మరింత జాగ్రత్త వహించాలని రవిబాబు చెప్పారు. తనకు మార్కెటింగ్ చేసుకోవడం తెలియదని దర్శకుడు రవిబాబు అన్నారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ కొన్ని ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. హాస్యం కూడా ప్రాంతాన్ని బట్టి మారుతుందన్నారు. అందుకే తాను ఎక్కువగా విజువల్స్కు ప్రాధాన్యం ఉండేలా చూస్తానన్నారు. 'అవును సినిమాలో ఆ హీరోయిన్ పెద్ద ఇబ్బందుల్లో పడుతుంది. దాన్ని విజువల్గా ఎలా చూపించాలి అని ఆలోచించి.. ఏనుగు పెద్ద జంతువు కాబట్టి ఏనుగంత ప్రాబ్లమ్లో హీరోయిన్ ఉంది అని చెప్పడం కోసం పోస్టర్ చేయించా. ఆ పోస్టర్ చూసి ఒక వ్యక్తి నాకు ఫోన్ చేసి తిట్టాడు. ఏనుగు ఉందని పిల్లల్ని తీసుకొని సినిమాకు వెళ్తే సినిమాలో ఏనుగు లేదన్నాడు. ఆయనకు సారీ చెప్పి పెట్టేశాను. ఈ సినిమా చూసి మరో మహిళ ఫోన్ చేశారు. శరీరం లేని వ్యక్తి, కళ్లకు కనిపించని వ్యక్తి హీరోయిన్ను ఎలా కలవాలని అనుకుంటాడు అని నాతో వాదించారు. ఆమెకు నేను ఆ సినిమా కథే అది అని వివరించలేకపోయాను'. 'ప్రేక్షకులు మనం తీసే సినిమాలను క్షుణ్ణంగా పరిశీలిస్తారు. ప్రతి విషయంలోనూ జాగ్రత్తలు పాటించాలి.

# రజనీకి హెచ్టి అత్యున్నత గౌరవం

**50 ఏళ్ల సినీ ప్రస్థానంపై ఫ్రంట్ పేజీలో ఫోటో**




అగ్ర కథానాయకుడు రజనీకాంత్కు అరుదైన గౌరవం దక్కింది. ప్రముఖ ఆంగ్ల పత్రిక హిందుస్థాన్ టైమ్స్ ఫ్రంట్ పేజీలో ఆయన ఫొటోను ముద్రించారు. ఈ పత్రిక స్థాపించిన వందేళ్లలో ఇలా ఒక పేజీ మొత్తం హీరో ఫొటోను ముద్రించడం తొలిసారి కావడం విశేషం. రజనీకాంత్ ఇండస్ట్రీకి వచ్చి 50 ఏళ్లు పూర్తయిన సందర్భంగా హిందుస్థాన్ టైమ్స్ తలైవాను ఇలా గౌరవించింది. సినీ ఇండస్ట్రీని ఎంతో ప్రభావితం చేసిన వ్యక్తికి ఇలాంటి గౌరవాన్ని కల్పించడం ఆనందంగా ఉందని పత్రిక పేర్కొంది. నవంబర్ 19న పేపర్లో రజనీ ఫొటో చూసి పాఠకులు ఆశ్చర్యపోయారు. ఇది ఆయనకు ఇచ్చిన గొప్ప గౌరవం అంటూ ఆనందం వ్యక్తంచేశారు. దీనిపై రజనీకాంత్ కూడా స్పందించారు. అద్భుతమైన సర్ప్రైజ్కు కృతజ్ఞతలు తెలిపారు. తన హృదయం ఆనందంతో నిండిపోయిందన్నారు. తనపై చూపుతోన్న ప్రేమాభిమానులకు ధన్యవాదాలు తెలిపారు. 1975లో 'అపూర్వ రాగంగళ్'తో సినీ రంగప్రవేశం చేసిన రజనీకాంత్ ఎన్నో హిట్ సినిమాల్లో నటించి తన స్టైల్తో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. కోట్ల మంది అభిమానులను సొంతం చేసుకున్నారు. ఈ నెలలో గోవా వేదికగా జరగనున్న 56వ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ ఇండియా (ఇఫి - 2025) ముగింపు వేడుకల్లో రజనీకాంత్ను సన్మానించనున్నారు.

# కళ్యాణి ప్రియదర్శి కొత్త చిత్రం ప్రారంభం



కళ్యాణీ ప్రియదర్శన్ ఇవాళ మలయాళ చిత్ర సీమలో స్టార్ హీరోయిన్. అగ్ర కథానాయకుల సినిమాలను మించి పోయి... ఆమె నటించిన 'లోకా' పార్ట్ వన్ మూడు వందల కోట్లకు పైగా గ్రాస్ ను వసూలు చేసింది. దీంతో ఒక్కసారిగా సెట్స్ మీద ఉన్న ఆమె సినిమాలకు క్రేజ్ పెరిగిపోయింది. ప్రస్తుతం కార్తీ సరసన 'మార్షల్' సినిమాలోనూ, 'జయం' రవి 'జీనీ'లోనూ ఆమె నటిస్తోంది. అలానే 'లోకా' మూవీ సక్సెస్ తర్వాత కళ్యాణీ ప్రియదర్శన్ తో సినిమా తీయడానికి చాలామంది మేకర్స్ తహతహలాడుతున్నారు.ఇదిలా ఉంటే... పొటెన్షియల్ స్టూడియోస్ సంస్థ తన ఏడో సినిమాను కళ్యాణ్ ప్రియదర్శన్ తో మొదలు పెట్టింది. గతంలో 'మాయ, మానగరం, మాన్ స్టర్, తానక్కరన్, ఇరుగపాత్రు, బ్లాక్' వంటి విజయవంతమైన సినిమాలను ఈ నిర్మాణ సంస్థ రూపొందించింది. ఈ సినిమాలో 'నాన్ మహానల్లా' ఫేమ్ దేవదర్శిని, వినోద్ కిషన్ కీలక పాత్రలు పోషించబోతున్నారు. ఈ మూవీతో ధీరవియం ఎస్.ఎన్. దర్శకుడిగా పరిచయం అవుతున్నాడు. ప్రవీణ్ భాస్కర్, శ్రీకుమార్ దీనికి దర్శకుడితో కలిసి స్క్రీన్ ప్లే, సంభాషణలు అందిస్తున్నారు. జస్టిన్ ప్రభాకరన్ సంగీతం అందిస్తుండగా, గోకుల్ బెనోయ్ సినిమాటోగ్రాఫర్ గా వ్యవహరిస్తున్నారు.ఎస్.ఆర్. ప్రకాష్ బాబు, ఎస్.ఆర్. ప్రభు, పి. గోపీనాథ్, తంగప్రభహరన్ ఆర్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రం షూటింగ్ చెన్నైలో పూజా కార్యక్రమాలతో బుధవారం ప్రారంభమైంది. ఈ చిత్రానికి సంబంధించిన మరిన్ని అప్డేట్స్ త్వరలోనే ప్రకటించనున్నారు.

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్

# కేటీఆర్‌కు బిగ్ షాక్

**- ఫార్ములా -కారు రేసు కేసు విచారణకు గవర్నర్ అనుమతి**



**హైదరాబాద్, నవంబర్20(వెలుతురు):** మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు బిగ్ షాక్ తగిలింది. ఈ ఫార్ములా -కారు రేసు కేసుకు సంబంధించి ఆయనపై విచారణ చేపట్టేందుకు గవర్నర్ అధికారికంగా అనుమతి మంజూరు చేశారు. ఈ కేసులోనిధుల దుర్వినియోగంపై విచారణ కొనసాగించేం దుకు గవర్నర్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. గవర్నర్ అనుమతితో ఏసీబీ త్వరలోనే కేటీఆర్‌పై చార్జ్‌షీట్ దాఖలు చేయనుందని సమాచారం. ప్రభుత్వం ఈ విషయంలో లేఖ రాయడంతో ఫార్ములా ఈ-కార్ రేసింగ్ కేసులో మాజీ మంత్రి కేటీఆర్‌ను ఏసీబీ విచారించేందుకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అనుమతించారు. ఈ కేసులో ఇప్పటికే పలుమార్లు కేటీఆర్ ఏసీబీ విచారణకు హాజరయ్యారు. ఫార్ములా ఈ-కార్ రేసింగ్‌లో రూ.54.88 కోట్ల నిధుల దుర్వినియోగం జరిగినట్లు ఆరోపణలున్నాయి. ఈక్రమంలో కేటీఆర్ ప్రాసిక్యూషన్‌కు గవర్నర్ అనుమతి కోరుతూ గతంలో ఏసీబీ లేఖ రాసింది. ఆయన పాత్రపై సాక్ష్యాలు ఉన్నాయంటూ అందులో పేర్కొంది. ఈక్రమంలో తాజాగా ఏసీబీ అధికారులకు అనుమతి ఇస్తూ గవర్నర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఫార్ములా ఈ-కార్ రేసింగ్ కేసులో త్వరలోనే ఏసీబీ ఛార్జ్‌షీట్ దాఖలు చేయనుంది. ఈ కేసులో కేటీఆర్‌ను ఏ-1 గా, సీనియర్ ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్ ను ఏ-2గా ఏసీబీ పేర్కొంది. ఇప్పటికే కేటీఆర్ ఈ కేసు విషయంలో ఏసీబీ విచారణకు నాలుగు సార్లు హాజరయ్యారు. ఈ కేసులో ఏ-2గా ఉన్న ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్ విషయంలో తదుపరి చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులు ఇప్పటికే కేంద్రంలోని డీఓపీటీకు లేఖ రాశారు. గవర్నర్ అనుమతి నేపథ్యంలో, చార్జ్‌షీట్ దాఖలుకు ముందు ఏసీబీ అధికారులు మరోసారి కేటీఆర్‌ను లేదా ఇతర కీలక వ్యక్తులను విచారించే అవకాశం ఉంది. ఈ కేసుపై గవర్నర్ అనుమతి లభించడంతో, రాజకీయ వర్గాలలో, పరిపాలనా వర్గాలలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఏసీబీ త్వరలో దాఖలు చేయబోయే చార్జ్‌షీట్‌తో ఈ కేసు విచారణ కీలక మలుపు తిరగనుంది. ఫార్ములా ఈ-కారు రేసులో క్విడ్ ప్రోకో జరిగినట్టు ఏసీబీ నివేదిక ఇచ్చిన విషయం తెలిసిందే. రూ.54.88 కోట్ల నిధులు దారి మళ్లింపుపై ఆరోపణలు చేసింది. ఇక, 2024లో ఫార్ములా ఈ-కారు కేసులో ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. కార్ రేస్ వ్యవహారంలో 2024 డిసెంబర్ నెలలో ఏసీబీ కేసు నమోదు చేసిన సంగతి తెలిసిందే. మాజీ మంత్రి కేటీఆర్‌ను ఏ1గా ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు. కేసు విచారణలో భాగంగా ఇప్పటికే కేటీఆర్‌ను రెండు సార్లు, ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్‌ను 3 సార్లు ఏసీబీ అధికారులు విచారించారు. తాజాగా ప్రభుత్వానికి నివేదికను సమర్పించారు. కేసుకు సంబంధించిన నివేదికను అవినీతి నిరోధక శాఖ( ఏసీబీ) అధికారులు మంగళవారం తెలంగాణ ప్రభుత్వానికి అందించారు. ప్రాసిక్యూషన్ అనుమతి కోరుతూ ఏసీబీ అధికారులు ఈ నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి పంపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో కేటీఆర్ మున్సిపల్ శాఖ మంత్రిగా పనిచేశారు. ఈ నేపథ్యంలో కేటీఆర్‌ను ఈ కేసులో ఏ1గా పేర్కొంటూ ఏసీబీ కేసు నమోదు చేసింది. ఫార్ములా- ఈ కార్ రేసు నిర్వహణ కోసం యూకేకు చెందిన ఫార్ములా-ఈ ఆపరేషన్స్, ఏస్ నెక్స్ట్‌జెన్ ప్రైవేట్ లిమిటెడ్, తెలంగాణ పురపాలకశాఖ 2022 అక్టోబరు 25న ఒప్పందం చేసుకున్నాయి. ఈ ఒప్పందం ప్రకారం కార్ రేస్ నిర్వహణకు అయ్యే ఖర్చును స్పాన్సర్‌గా ఉన్న ఏస్ నెక్స్ట్ జెన్ ప్రైవేట్ లిమిటెడ్ భరించాలి. అలాగే కార్ రేసు నిర్వహణకు వీలుగా తెలంగాణ పురపాలక శాఖ ట్రాక్‌ను ఏర్పాటు చేయాలి. అందులో భాగంగా 2023 ఫిబ్రవరి 11 జరిగిన రేస్ కోసం తెలంగాణ పురపాలక శాఖ తరుపున హెచ్ఎండీఏ రూ.12 కోట్లు ఖర్చు చేసింది. రేసు నిర్వహణ ఖర్చును స్పాన్సర్‌గా ఉన్న ఏస్ నెక్స్ట్ జెన్ భరించింది.

# కుప్పం ప్రజలకు అండగా ఉంటా

**- స్థానిక సమస్యల పరిష్కారానికి హామీ**

**- రెండ్రోజుల పర్యటనలో నారా భువనేశ్వరి**



**కుప్పం, నవంబర్ 20( వెలుతురు):** కుప్పం నియోజకవర్గ ప్రజలకు తాము ఎల్లవేళలా అండగా ఉంటామని సీఎం చంద్రబాబు సతీమణి, ఎన్టీఆర్ భవన్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి భరోసా ఇచ్చారు. కుప్పంలో రెండు రోజుల పర్యటనలో భాగంగా గురువారం శాంతిపురంలోని తన నివాసంలో నారా భువనేశ్వరి గ్రీవెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజల నుంచి అర్జీలను ఆమె స్వీకరించారు. సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని వారికి హామీ ఇచ్చారు. నియోజకవర్గంలోని పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో నారా భువనేశ్వరిని కలిశారు. స్వచ్ఛ భారత్ అవార్డులు గెలుచుకున్న ఢిల్లీ పబ్లిక్ స్కూల్ విద్యార్థులను ఆమె అభినందించారు. దయాళ్ శ్రవణ్ ఫౌండేషన్ స్పాన్సర్ చేసిన వినికిడి పరికరాలను పంపిణీ చేశారు.అనంతరం డీకే పల్లి వద్ద కృష్ణా జలాలకు ఆమె జలహారతి ఇచ్చారు. అంతకు ముందు గంగమ్మ ఆలయంలో నారా భువనేశ్వరి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కృష్ణమ్మకు చీర సారె అందించడం తన పూర్వజన్మ సుకృతమని ఆమె పేర్కొన్నారు. కుప్పంలో ఇలా శ్రీశైలం నుంచి వచ్చిన కృష్ణా జలాలను చూడడం తన జన్మలో మర్చిపోలేని అనుభూతిని ఇచ్చిందన్నారు. ఈ కార్యక్రమానికి భారీ సంఖ్యలో మహిళలు తరలి వచ్చారు. కుప్పంలో నారా భువనేశ్వరి నాలుగు రోజుల పాటు పర్యటించనున్నారు. అందుకోసం బుధవారం ఆమె కుప్పం చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆమెకు టీడీపీ శ్రేణులు ఘన స్వాగతం పలికాయి. కుప్పం, శాంతిపురం, గుడిపల్లి, రామకుప్పం మండలాల్లో నారా భువనేశ్వరి పర్యటించనున్నారు.

# కూకట్ పల్లిలో కళ్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ రసాభస

**హైదరాబాద్ నవంబర్ 20( వెలుతురు):** కూకట్ పల్లి మండల కార్యాలయంలో కళ్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ రసాభసగా మారింది. ప్రోటోకాల్ ప్రకారం కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు హజరయ్యారు. ఎమ్మెల్యే ఎమ్మార్వో కార్యక్రమంలో ఓ ఐదుగురికి చెక్కులు ఇచ్చారు. అదే సమయంలో మండల కార్యాలయానికి చేరుకున్న కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ చీకటి గదిలో చెక్కులు ఇవ్వడం ఏంటని ప్రశ్నించారు. ఎమెర్వో డౌన్ డౌన్ అంటూ కాంగ్రెస్ కార్యకర్తలు నినాదాలు చేసారు. చివరకు కేపీహెచ్బీ సీఐ జోక్యంతో గొడవ సద్దు మణిగింది.

# సోషల్ మీడియా చర్చలో ఎగ్‌ఫ్రీజింగ్

**- ముందే దాచుకున్న అండాలతో ఎప్పడైన గర్భం**

**- ఉపాసనా కామినేని పోస్ట్‌తో ఇప్పుడు సర్వత్రా ఆసక్తి**



**హైదరాబాద్,నవంబర్20( వెలుతురు):** టాలీవుడ్ నటుడు రామ్ చరణ్ భార్య ఉపాసన కామినేని కొణిదల. ఇటీవల ఐఐటీ హైదరాబాద్ ఈవెంట్‌లో ఎగ్ ఫ్రీజింగ్‌పై చేసిన వ్యాఖ్యలు వివాదం సృష్టించాయి. అలాగే ఇప్పుడు ఎగ్ ఫ్రీజ్‌పై చర్చలు మొదలయ్యాయి. దీనిపై సర్వత్రా ఆసక్తి కూడా కనిపిస్తోంది. ఇదో రకంగా మంచిదే. కొత్త అంశాలను నవదంపతులు తెలుసుకునే అవకాశం రావడంతో సోషల్ మీడియాలో చర్చకు దారితీసింది. ఇక వివరాల్లోకి వెళితే…ఈ వివాదం నేపథ్యంలో ఉపాసన మళ్లీ స్పందించారు. ఎక్స్ అకౌంట్‌లో తన వ్యాఖ్యలను సమర్థిస్తూ ఓ పోస్టు చేశారు. కెరీర్‌పై దృష్టి పెట్టే మహిళలు.. తమ ఎగ్స్‌ను ఫ్రీజ్ చేసుకోవాలని, ఆ తర్వాత తమకు నచ్చిన సమయంలో గర్భాన్ని దాల్చాలని ఉపాసన సలహా ఇచ్చారు. ఆ సలహాపై దేశవ్యాప్తంగా చర్చ మొదలైంది. డాక్టర్లు, ఇన్‌ఫ్లూయన్సెర్లు, సోషల్ మీడియా యూజర్లు ఉపాసన వ్యాఖ్యలను తొలుత తప్పుపట్టారు. ఆ వ్యాఖ్యల పట్ల స్పష్టత కావాలని కొందరు ఆన్‌లైన్‌లో ఆమెను అడిగారు. ఈ నేపథ్యంలో ఉపాసన మళ్లీ ఎగ్ ఫ్రీజింగ్ గురించి స్పందించారు. అండాల సంరక్షణపై ఆరోగ్యకరమైన చర్చ జరుగుతున్నట్లు ఆమె చెప్పారు. తన వ్యాఖ్యలు ప్రజల్లో చర్చకు దారితీయడం సంతోషకరమని అన్నారు. ప్రజల స్పందన గౌరవిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఎగ్ ఫ్రీజింగ్ వల్ల కలిగే లాభనష్టాల గురించి ఆమె వెల్లడించారు. తన వ్యక్తిగత అనుభవాలను ఆమె తన పోస్టులో పేర్కొన్నారు. పెళ్లి, ఫలదీకరణ గురించి ఆమె తన పోస్టులో రాశారు. తనకు 27 ఏళ్ల వయసులో పెళ్లి జరిగిందని, తన ఇష్టపూర్వకంగా జరిగిందని, 29 ఏళ్ల వయసులో వ్యక్తిగత, ఆరోగ్య కారణాల దృష్ట్యా తన అండాలను ఫ్రీజ్ చేయాలని నిర్ణయించుకున్నానని, 36 ఏళ్ల వయసులో తనకు తొలి సంతానం కలిగిందని, 39 ఏళ్ల వయసులో కవల పిల్లలకు జన్మనివ్వనున్నట్లు ఉపాసన తన పోస్టులో తెలిపారు. పెళ్లి, కెరీర్ మధ్య పోటీ సహజమే అని, కానీ నిండు జీవితంలో అవి రెండు ముఖ్యమే అని, అయితే నేను ఆ రెండింటికి టైం ఫిక్స్ చేసుకున్నానని, తన హక్కును తాను వినియోగించుకున్నట్లు ఉపాసన పేర్కొన్నారు. మర్యాద పూర్వకంగా స్పందిస్తున్న తన ఫాలోవర్లకు ఉపాసన థ్యాంక్స్ చెప్పింది. ఉద్యోగ సంస్థలు మహిళలకు ఎక్కువ అవకాశాలు ఇవ్వాలన్న అభిప్రాయాన్ని ఆమె వ్యక్తం చేసింది. ఐఐటీ హైదరాబాద్‌లో జరిగిన కెరీర్ కౌన్సిలింగ్‌లో మాట్లాడుతూ.. మహిళలకు అతిపెద్ద బీమా తమ అండాలను ఫ్రీజ్ చేసుకోవడమే అని ఆమె అన్నారు. ఎందుకంటే ఎప్పుడు పెళ్లి చేసుకోవాలి, ఎప్పుడు పిల్లలను కనాలన్న అంశాలపై నిర్ణయం తీసుకోవడం సులువు అవుతుందన్నారు. ఆర్థికంగా బలోపేతం అయిన తర్వాత ఆ నిర్ణయాలను అమలు చేయవచ్చు అని ఆమె అన్నారు. ఎంత మంది పెళ్లి చేసుకోవాలని విద్యార్థులను ఉపాసన ప్రశ్న అడిగిన సమయంలో.. అమ్మాయిల కన్నా అబ్బాయిలే ఎక్కువ మంది చేతులు లేపారు. దీనిపై ఉపాసన స్పందిస్తూ.. ఇది ప్రగతిశీల భారత్‌కు నిదర్శనమన్నారు. ఉపాసన చేసిన ఆ సూచన వల్ల ఆన్‌లైన్‌లో విమర్శలు వెల్లువెత్తాయి. తన సలహా జీవసంబంధమైన పరిమితులకు భిన్నంగా ఉన్నట్లు కొందరు విమర్శకులు పేర్కొన్నారు. ఫెర్టిలిటీ చికిత్స సులువైన అంశం కాదన్నారు. ఐవీఎఫ్, ఎగ్ ఫ్రీజింగ్ వల్ల ఆర్థిక ఇబ్బందులు తలెత్తుతాయన్నారు. ఓ ప్రముఖ గైనకాలజిస్ట్ స్పందిస్తూ .. బ్యాంకుల్లో కోట్లు ఉన్నవాళ్లు ఎగ్ ఫ్రీజింగ్ గురించి సలహా ఇవ్వడం సులువే అన్నారు. ఐవీఎఫ్ చికిత్సకు లక్షలు ఖర్చు అవుతోందన్నారు. ఎగ్ ఫ్రీజింగ్ కోసం ప్రతి ఏడాది లక్షల్లో ఖర్చు అవుతుందన్నారు. ఒక్క సిట్టింగ్ కూడా ఖర్చు చేయలేని మహిళలు ఉన్నట్లు తెలిపారు. ఒకవేళ అండాలను ఫ్రీజ్ చేసినా.. అవి చివరకు విజయవంతంగా గర్భం దాల్చేం అవకాశం ఉంటుందో లేదో చెప్పలేమని మరో గైనిక్ డాక్టర్ అన్నారు.

# ఆపరేషన్ సంభవ్ సక్సెస్

**- ఇది ఇకముందూ కొనసాగుతుంది**

**- రంపచోడవరంలో ఎన్‌కౌంటర్ ప్రాంతంలో పర్యటన**

**- స్వాధీనం చేసుకున్న ఆయుధాలను పరిశీలించిన డిజిపి**



**రంపచోడవరం,నవంబర్ 20( వెలుతురు):** ఏపీలో ఆపరేషన్ సంభవ్ సక్సెస్ అయ్యిందని డీజీపీ హరీష్ కుమార్ గుప్తా అన్నారు. గురువారం ప్రత్యేక హెలికాప్టర్‌లో రంపచోడవరం చేరుకున్న డీజీపీ.. ఏవోబీ ప్రాంతంలో ఏరియల్ సర్వే చేశారు. ఆపై జిల్లాలోని మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో జరిగిన రెండు వరుస ఎన్ కౌంటర్లలో మావోయిస్టుల నుంచి స్వాధీనం చేసుకున్న ఆయుధాలను పరిశీలించారు. ఎకే 47 గన్స్, రైఫిల్, పేలుడుకు ఉపయోగించిన వస్తువులను పరిశీలించారు. అనంతరం డీజీపీ మీడియాతో మాట్లాడుతూ.. మారేడుమిల్లిలో జరిగిన రెండు ఎన్ కౌంటర్లలో 13 మంది మావోయిస్టులు మృతి చెందారని తెలిపారు. 50 మంది మావోయిస్టులను అరెస్ట్ చేశామన్నారు. ఈ ఏడాది జూన్‌లో రంపచోడవరంలో జరిగిన ఎన్ కౌంటర్‌లో లొంగిపోవాలని మావోయిస్టులను హెచ్చరించామని తెలిపారు. మావోయిస్టులు లేని ఏపీగా చేయాలనుకున్నామని వెల్లడించారు. ఆపరేషన్ సంభవ్ కొనసాగుతుందని డీజీపీ హరీష్ గుప్తా స్పష్టం చేశారు. ఈూగా.. రెండు రోజుల క్రితం అల్లూరు సీతారామరాజు జిల్లా మారేడుమిల్లిలో జరిగిన రెండు ఎన్‌కౌంటర్లలో అగ్రనేతలు నేలరాలిన విషయం తెలిసిందే. మొదటి ఎన్‌కౌంటర్‌లో మావో అగ్రనేత హిడ్మా, ఆయన సతీమణితో పాటు.. నలుగురు మావోయిస్టులు మరణించారు. రెండో రోజు జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఏడు మంది మావోలు హతమయ్యారు. వీరిలో కీలక నేతలు కూడా ఉన్నారు. ఎన్‌కౌంటర్ జరిగిన ప్రాంతంలో లభించిన డైరీ ఆధారంగా ఏపీలోని పలు జిల్లాల్లో పోలీసులు, గ్రేహౌండ్స్, ఆక్టోపస్ బలగాలు సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. దాదాపు 50 మంది మావోయిస్టులను అదుపులోకి తీసుకున్నారు. వారికి వైద్య పరీక్షల అనంతరం ఆయా జిల్లాల కోర్టులో హాజరుపర్చగా.. కోర్టు వారికి రిమాండ్ విధించిన విషయం తెలిసిందే.




Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com